శ్రీరస్తు

2014 - 2015

విజయోస్తు

శ్రీ వికనస ఆర్షధర్మపీఠం వారి

జయనామ సంవత్సర దృక్ సిద్ధాంత పంచాంగము

విక్టరీ పబ్లిషర్స్ డోర్.నెం.30-17-18,వారణాశి వారి వీధి, సీతారామపురం, విజయవాడ - 2. ఫోన్ :(0866) 2444156.

శ్రీ విఖనస ఆర్షధర్మపీఠం వారి జయనామ సంవత్సర

దృక్ సిద్ధాంత పంచాంగము

2014 - 2015

పంచాంగ కర్తలు

ముత్తేవి శ్రీనివాస శశికాంత్, స్థానాచార్య
శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం బచ్చుపేట,
మచిలీపట్నం. సెల్ : **9440440312**

నారాయణం తాండవకృష్ణ చక్రవర్తి,
ఎం.కాం., ఎమ్.ఎ. జ్యోతిష్యం, ఎమ్.ఎ. ఇంగ్లీషు
ఖాజీపేట, వరంగల్. సెల్ : **9393818185**

సాయి వెంకటేశ్వర బుక్ డిపో

26-27-77, బాటా షోరూమ్ ఎదురు, గాంధీనగర్, విజయవాడ -3. ఫోన్ : (0866) 2444156

గమనిక : ఈ పంచాంగ గణిత విషయమై సలహాలను, సంప్రదింపులను పంచాంగకర్తను మాత్రమే సంప్రదించగలరు. పబ్లిషర్స్‌కు ఫోన్‌చేయవలదు.

విషయ సూచిక

విషయము		నెం.	విషయము		నెం.
నవగ్రహ స్తోత్రము	-	03	నవగ్రహ దశాంతర్దశ వివరం, భార్గవ సిద్ధాంత ఫలితములు	-	63-64
సుబ్రహ్మణ్యాష్టకం	-	04	వివాహాది శుభకార్యములకు తెలుసుకోదగిన విషయాలు	-	65-66
సర్వదేవతాష్టకం	-	05-07	తారాబలం చూచు క్రమం, శుద్ధివిశేషం	-	67-68
శ్రీ వికనస స్తోత్ర రత్నావళి	-	08-09	వివాహాది శుభముహూర్త తిథివార నక్షత్రములు	-	69-76
పండుగలు నిర్ణయం	-	10-13	వ్యవసాయ, మత్స్య, పశు, వ్యాపార సంబంధ విషయాలు	-	77-85
కందాయ తారల ఫలములు	-	14-15	బల్లి పడుట వలన ఫలం	-	86
దినాధిపతులు, తారాబలములు	-	16	ప్రయాణ విషయములు, ఆనంద, అమృతాదియోగములు	-	87-89
గణ-యోని -పొంతన చక్రము	-	17	కుజదోష పరిశీలన, జన్మనక్షత్ర, త్రిజ్యేష్ఠ విషయము	-	90-93
గౌరీ పంచాంగం, కాలహోర చక్రము, చేయుపనులు	-	18-21	వధూవర గుణమేళన చక్రం	-	94-95
నక్షత్ర, గ్రహ, ఉచ్ఛ, నీచ, శాంతి పూజాపట్టిక	-	22	శుభముహూర్త పట్టిక	-	96-97
జయనామ సం॥ పంచాంగ ఫలము	-	23-30	శాంతి నక్షత్రములు, రజస్వల విషయములు, స్వప్నఫలం	-	98-100
మకర సంక్రాంతి పురుష ఫలం	-	31	ప్రశ్నప్రకరణం	-	101
జయనామ సం॥ కార్తెలు ప్రవేశం గ్రహచారలు	-	32-37	పితృతిథి నిర్ణయం	-	102
మేషాది ద్వాదశ రాశిఫలములు	-	38-49	తప్పనిసరిగా తెలుసుకోవలసిన విషయములు	-	104
శుభకార్యములకు సరిఅగు నక్షత్రములు	-	50	ఆశౌచం, ధర్మశాస్త్ర నిర్ణయం	-	105-113
గృహవాస్తు, ముఖ్య విషయములు	-	51-56	ప్రతిష్ఠా, ముహూర్త విషయం	-	114
సింహద్వార నిర్ణయం, నవరత్నధారణ ఫలములు	-	57-58	శాస్త్ర నిర్ణయం	-	115
సందేహ నామనక్షత్రం విషయం	-	59	జయనామ సం॥ శుభముహూర్తములు	-	116-135
ఏలినాటి శని ప్రభావం	-	60-61	నిత్య తిథి, వార, చక్ర, లగ్నారంభ పట్టిక	-	136-215
శిశుజనన నక్షత్ర పాదదోషములు	-	62	దేశాంతర సంస్కార నిర్ణయం	-	216

శ్రీరస్తు **ఓంనమో వేంకటేశాయ**

శ్లో ॥ యస్యద్విరదవక్త్రాద్యా: పారిషద్యా పరశ్శతం
విఘ్ననింఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే

శ్లో ॥ శుక్లాంబరధరం విష్ణం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోప శాంతయే ॥

శ్లో ॥ వాగీశాద్యా స్సుమనస: సర్వార్థానా ముపక్రమే ।
యం నత్వా కృత కృత్యాస్యు: తం నమామి గజాననమ్ ॥

శ్రీ నవగ్రహ స్తోత్ర రత్నములు

రవి శ్లో ॥ జపాకుసుమ సంకాశం । కాశ్యపేయం మహాద్యుతిం
తమోరిం సర్వపాపఘ్నం । ప్రణతోస్మి దివాకరం
రుద్రాభిషేకం, ఆదిత్య హృదయం పారాయణ
జపసంఖ్య 6 వేలు దానం – గోధుమలు

చంద్ర శ్లో ॥ దధి శంఖతుషారాభం । క్షీరోదార్ణవ సంభవం
నమామి శశినం సోమం । శంభోర్మకుట భూషణం
దుర్గాపూజ జప సంఖ్య 10 వేలు దానం – బియ్యం

కుజ శ్లో ॥ ధరణీగర్భ సంభూతం । విద్యుత్కాంతి సమప్రభం ।
కుమారం శక్తిహస్తంచ । మంగళం ప్రణమామ్యమమ్ ॥
సుబ్రహ్మణ్య పూజ జప సంఖ్య 7 వేలు దానం – కందులు

శ్రీమద్వికనస మహాగురవేనమ: **శుభమస్తు**

బుధ శ్లో ॥ ప్రియంగు కలికాశ్యామం। రూపేణా ప్రతిమం బుధం ।
సౌమ్యం సత్వగుణోపేతం। తం బుధం ప్రణమామ్యహం॥
మహావిష్ణుపూజ జపసంఖ్య 17వేలు దానం–పెసలు

గురు శ్లో ॥ దేవానాంచ ఋషీణాం చ । గురుం కాంచన సన్నిభం ।
బుద్ధిమంతం త్రిలోకేశం । తం నమామి బృహస్పతిం ॥
నమక పారయణ – జపసంఖ్య 16 వేలు దానం – శనగలు

శుక్ర శ్లో ॥ హిమకుంద మృణాలాభం । దైత్యానాం పరమం గురుం ।
సర్వశాస్త్ర ప్రవక్తారం । భార్గవం ప్రణమామ్యహం
మహాలక్ష్మి పూజ – జపసంఖ్య 20 వేలు దానం – బొబ్బర్లు

శని శ్లో ॥ నీలాంజన సమాభాసం । రవిపుత్రం యమాగ్రజం
ఛాయా మార్తాండ సంభూతం । తం నమామి శనైశ్చరం
ఈశ్వరాభిషేకం–జపసంఖ్య 19వేలు దానం–నువ్వులు–తైలం

రాహు శ్లో ॥ అర్ధకాయం మహావీరం । చంద్రాదిత్య విమర్దనం
సింహికాగర్భ సంభూతం । తం రాహుం ప్రణమామ్యహం
దుర్గాపూజ – జపసంఖ్య 18వేలు దానం – మినుములు.

కేతు శ్లో ॥ ఫలాశ పుష్ప సంకాశం । తారకాగ్రహ మస్తకం
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం । తం కేతుం ప్రణమామ్యహం
సూర్యనమస్కారం – జపసంఖ్య 7 వేలు దానం – ఉలవలు

సుబ్రహ్మణ్యాష్టకమ్

హే స్వామినాథ కరుణాకర దీనబంధో
శ్రీపార్వతీశముఖపఙ్కజపద్మబంధో
శ్రీశాది దేవగణపూజిత పాదపద్మ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ 1
దేవాదిదేవనుతదేవ దేవగణాధినాథ
దేవేంద్రవంద్యమృదుపంకమంజుపాద
దేవర్షి నారదమునీంద్రసుగీతకీర్తే, వల్లీసనాథ... 2
నిత్యాన్న దాననిరతాఖిలరోగహారిన్
తస్మా త్ప్రదానపరిపూరిత భక్తకామ
శ్రుత్యాగమ ప్రణవవాచ్యనిజస్వరూప, వల్లీసనాథ... 3
క్రౌంచామరేంద్రమదఖండన శక్తిశూల
పాశాదిశస్త్రపరిమండిత దివ్యపాణే
శ్రీ కుండలీశధృతతుండ శిఖీంద్రవాహ, వల్లీసనాథ... 4
దేవాదిదేవ రధమండల మధ్యవేద్య
దేవేంద్రపీఠనగరం దృఢచాపహస్తమ్

శూరం నిహత్య సురకోటిభి రీడ్యమాన, వల్లీసనాథ... 5
హారాదిరత్నమణియుక్తకిరీటహార
కేయూరకుండలలసత్కవచాభిరామ
హే వీర తారకజయామర బృందవంద్య, వల్లీసనాథ... 6
పంచాక్షరాదిమను మన్త్రితగాఙ్గతోయైః
పంచామృతై: ప్రముదితేంద్రముఖై ర్మునీంద్రైః
పట్టాభిషిక్త హరియుక్త పరాసనాథ, వల్లీసనాథ... 7
శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా
కామాదిరోగ కలుషీకృత దుష్టచిత్తమ్
సిక్త్వాతు మా మవ కళాధరకాంతికాంత్య, వల్లీసనాథ... 8
సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యేపఠన్తి ద్విజోత్తమాః
తే సర్వే ముక్తి మాయాన్తి సుబ్రహ్మణ్యప్రసాదతః
సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాత రుత్థాయ యః పఠేత్
కోటి జన్మకృతం పాపం తత్క్షణా దేవ నశ్యతి
ఇతి సుబ్రహ్మణ్యాష్టకమ్

విష్ణువు

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమల నయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్

శ్రీరామచంద్రుడు

శ్రీరాఘవం దశరధాత్మజమప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజానుబాహు అరవింద దళాయతాక్షం
రామంనిశాచర వినాశకరం నమామి.

శారదా స్తుతి

శారద నీరదేందుఘనసార పటీర మరాళ మల్లికా
హార తుషార ఫేనరజతాచలకాశ ఫణీశ కుంద మం
దార సుధాపయోధి సితతామర సామర వాహినీ శుభా
కారత నొప్పు నిన్ను మది గానగ నెన్నండు గల్గు భారతీ !

మృత్యుంజయ మంత్రః

ఓ త్ర్యంబకం యజామహే సుగంధింపుష్టి వర్ధనం
ఉర్వారుక మివ బంధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్

గాయత్రీ

ముక్తా విద్రుమ హేమ నీలధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః
ర్యుక్తా మిందునిబద్ధ రత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికాం
గాయత్రీం వరదాభయాంకుశ కశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమధారవింద యుగళం హస్తైర్వహంతీంభజే

దుస్వప్నహరము

రామస్కంధం హనూమంతం వైనతేయం వృకోదరం
శయనే యఃపఠేన్నిత్యందుస్స్వప్నం తస్య నశ్యతి

ఔషధం సేవించునపుడు

ధన్వంతిణం గరుత్మంతం ఫణిరాజంచ కౌస్తుభం
అచ్యుతం చామృతం చంద్రం స్మరే దౌషధకర్మణి
శరీరే జర్జరీ భూతే వ్యాధిగ్రస్తే కళేబరే
ఔషధం జాహ్నవీతోయం వైద్యో నారాయణోహరి:

తీర్థము పుచ్చుకొనునప్పుడు

అకల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం
సమస్త పాపక్షయకరం శ్రీవిష్ణు పాదోదకం పావనం శుభమ్

ఆంజనేయస్వామి ధ్యానం

బుద్ధిర్బలం యశోధైర్యం నిర్భయత్వ మరోగతా
అజాడ్యం వాక్పటుత్వంచ హనుమత్స్మరణాద్భవేత్.

కరదర్శనము

నిదురలేవగానే అరచేతిని చూస్తూ చదువవలసినది

కరాగ్రేవసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ
కరమూలే స్థితాగౌరీ ప్రభాతే కరదర్శనం

పాదము భూమిపై పడకముందే భూమాతను తాకి నమస్కరించి

సముద్రవసనేదేవీ ! పర్వతస్థనమండితే
విష్ణుపత్నీ నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే.

స్నానముచేయునపుడు

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధింకురు
అస్యాం మహానద్యాం సమస్త పాపక్షయార్థం
జ్ఞానాఽ జ్ఞాన కృత దోష పరిహారార్థమ్.

ఊర్ధ్వపుండ్ర ధారణము

లలాటే సతంతం దేవ్యా శ్రియా సహ విరాజితమ్
చతుశ్చక్రం నమస్యామి కేవలం కనక ప్రభమ్

భస్మధారణము

శ్రీకరంచ పవిత్రంచ శోకరోగనివారణం
లోకే వశీకరం పుంసాం భస్మం త్రైలోక్యపావనమ్

గృహమునుండి బయటకు వెళ్ళునప్పుడు

వనమాలీ గదీ శార్ఙీ శంఖీ చక్రీచ నందకీ
శ్రీమన్నారాయణో విష్ణుర్వాసుదేవోభి రక్షతు.

భోజన సమయమున

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహిచ పార్వతి.

భోజనానంతరము

అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం
ఆహార పరిణామార్థం స్మరామిచ వృకోదరమ్

పరుండబోవునపుడు

అగస్త్యోమాధవశ్చైవ ముచుకుందోమహాబలః
కపిలో ముని రాస్తిక: పంచైతే సుఖశాయినః
రామంస్కంధం హనూమంతం వైనతేయం వృకోదరం
శయనే య:పఠేన్నిత్యం దుస్స్వప్నం తస్యనశ్యతి.

దీపం పెట్టునపుడు

దీపం జ్యోతి: పరబ్రహ్మ దీపం సర్వతమోపహం
దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోఽస్తుతే

తులసీ

యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః
యదగ్రే సర్వవేదాశ్చ తులసీత్వాం నమామ్యహమ్

యజ్ఞోపవీత ధారణవిధి

శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్ ।
ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥

యజ్ఞోపవీత విసర్జనవిధి

శ్లో॥ ఉపవీతం ఛిన్నతంతుం, జీర్ణ కశ్మల దూషితమ్ ।
విసృజామి యశో బ్రహ్మ వర్చో దీర్ఘాయురస్తుమే ॥

నరసింహస్వామి ధ్యానం

ఉగ్రంవీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం
నృసింహం భీషణంభద్రం మృత్యోర్మృత్యుం నమామ్యహం

హయగ్రీవస్తుతి

జ్ఞానానంద మయందేవం నిర్మల స్ఫటికాకృతిం
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే

వేంకటేశ్వర ధ్యానము

నిరుపమగుణ సింధుర్నిత్య లక్ష్మీ సమేతో
నిఖిలనిగమ వేద్యో నిస్థులో వేంకటేశ: ।
నిజచరణసమర్చా ఽసక్తభక్తౌఘ రక్షీ
నివసతు హృదయేమే స్వాంగ్రీ భక్తిం వితన్వన్ ॥

లక్ష్మీ (పద్మావతీ) ధ్యానము

ఈశానాం జగతోస్య వేంకటపతేర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షస్థల నిత్యవాసరసికాం తత్క్షాంతి సంవర్ధినీమ్ ।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ ॥

గురు ధ్యానము



గుహ్యతే యస్యనికటే మంత్రశాస్త్రార్థ పాఠనం ।
తమహం శిరసావందే పద్మనాభ గురుం సదా ॥

శాంతి పాఠము

ఓం సహనావవతు – సహనౌభునక్తు
సహవీర్యం కరవావహై – తేజస్వినావధీతమస్తు
మావిద్విషావహై – ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రీ విఖనస స్తోత్ర రత్నావళిః

శ్రీమద్విఖనస మహాగురవే నమః

జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిమ్
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే ॥ 1

అతః పర ప్రవక్ష్యామి హ్యాచార్యస్య మహాత్మనః ।
వైఖానసస్య దేవర్షే స్తోత్రపాఠ మిదం పరమ్ । 2

యః పఠేచ్ఛృణుయాన్నిత్యం భక్తి శ్రద్ధా సమన్వితమ్ ।
ఇహలోకే సుఖం భుక్త్వా సయాతి పరమాం గతిమ్ ॥ 3

ఓం దేవరాజ దయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్ ।
భృగ్వాది మునిభిర్మాన్యం వన్దే శ్రీవిఖనోమునిమ్ ॥ 4

శ్రీలక్ష్మీవల్లభారమ్భాం విఖనోముని మధ్యమామ్ ।
అస్మదాచార్య పర్యన్తాం వన్దే గురుపరంపరామ్ ॥ 5

వన్దే విఖనసం సాక్షాద్ధాతృమూర్తి మృషిం పరమ్ ।
భృగ్వాది మునిస్రష్టారం సూత్రరత్న ప్రవర్తకమ్ ॥ 6

నారాయణః పితా యస్య యస్యమాతా హరిప్రియా
భృగ్వాది మునయః పుత్రా (శిష్యా) స్తస్మైవిఖనసే నమః ॥ 7

అఖణ్డమణ్డలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ విఖనసే నమః ॥ 8

శ్రుతిస్మృతి నదీపూర్ణం శాస్త్రకల్లోల సఙ్కులమ్ ।
విష్ణుభక్త్యుదకం శుద్ధం వన్దే శ్రీవిఖనోర్ణవమ్ ॥ 9

శ్రవణే శ్రావణే శుక్ల పూర్ణిమా సోమవాసరే ।
సింహలగ్నే చసంయుక్తే భజే నైమిశ మాగతమ్ ॥ 10

నారాయణస్య యశ్చాత్మా విఖనా ఇతివర్తతే ।
వేదవేదాఙ్గతత్వజ్ఞం తం వన్దే విఖనోమునిమ్ ॥ 11

పద్మనాభ మనోజాతం విష్ణుపూజా విశారదమ్ ।
కుశాసనే సమాసీనమూర్ధ్వపుణ్ర విరాజితమ్ ॥ 12

కిరీటహారాభరణ కుణ్డలాఙ్గద భూషితమ్ ।
శిఖాయజ్ఞోపవీతాభ్యాం త్రిదణ్డేన విరాజితమ్ ॥ 13

వరదాభయహస్తాభ్యాం శఙ్ఖచక్రధరం ప్రభుమ్ ।
పద్మంతు దక్షిణేహస్తే ధారిణం పీతవాససమ్ ॥ 14

కమణ్డలుఘుటైర్యుక్తం బ్రహ్మర్షిగణ సేవితమ్ ।
తులసీ పద్మమాలాభి స్తపసాచ సుశోభితమ్ ॥ 15

విష్వక్సేన ప్రియసఖం విమలం శాన్తమాససమ్ ।
పారమాత్మిక మన్త్రజ్ఞం విఖనో మునిమాశ్రయే ॥ 16

శ్రావణే శ్రవణేర్షేయం విష్ణుపూజా పరాయణమ్ ।
కూర్మాసనే సమాసీనం కుణ్ణలాద్యైర్విభూషితం ॥ 17

కమణ్డల్వక్షమలాభిర్దణ్డేన సువిరాజితమ్ ।
దేవస్య దక్షిణేభాగే విఖనోముని మాశ్రయే ॥ 18

భృగ్వత్రికశ్యప మరీచి మహర్షి మధ్యే
స్థిత్వాసనే కుశమయే సముదీరయన్తమ్ ।
శ్రీ శాస్త్రసారమఖిలం విఖనోమునీన్ద్రం
భూయోనమామి భువనైకగురుం ప్రసన్నమ్ ॥ 19

హేమాచ్ఛాదం స్ఫటిక సదృశం విద్యుదూత్పత్తిభాజం
దివ్యానాదం కుశ పరిలసత్కేతనం దణ్డపాణిం ।
వేదారావం రురు మయమహావాహనం దోశ్చతుష్కం
విం బీజంతం విఖనసమహం ప్రాప్తవన్తం భజామి ॥ 20

ఏషామాసీ దాది వైఖానసానాం
జన్మక్షేత్రే నైమి శారణ్యభూమి: ।
దేవోయేషాం దేవకీ పుణ్యరాశి: ॥
తేషాం పాదద్వన్ద్వ పద్మం ప్రపద్యే ॥ 21

నారాయణం సకమలం సకలామరేంద్రం ।
వైఖానసం మమగురుం నిగమాగమేంద్రం ।
భృగ్వత్రికాశ్యప మరీచి ముఖాన్మునీంద్రాన్ ।
సర్వానహం కులగురూన్ ప్రణమామి మూర్ధ్నా ॥ 22

అభవాయ మనోభవాయతే జలజాతోదర సంభవాయచ ।
జగతాం ప్రభవాయ సాక్షిణేగురువర్యాయ నమోనమః ॥ 23

భవ్యాయ మౌని వర్యాయ పరి పూతాయ వాగ్మినే ।
యోగప్రభా సమేతాయ శ్రీమద్విఖనసే నమః ॥ 24

లక్ష్మీవల్లభ సంకల్ప వల్లభాయ మహాత్మనే ।
శ్రీమద్విఖనసే భూయాత్ నిత్యశ్రీ: నిత్యమంగళం ॥ 25

శ్రియ: కాన్తాయ కళ్యాణనిధయే నిధయేర్థినాం ।
శ్రీవేఙ్కట నివాసాయ శ్రీనివాసాయ మంగళం ॥ 26

పండుగలు - శాస్త్ర ప్రమాణము

లోకంలో ధర్మములు బహు విధములుగా ఉన్నవి

శ్లో॥ ధర్మా బహువిధాలోకే శ్రుతిభేదముఖోద్భవ:। దేశధర్మాశ్చ దృశ్యంతే కులధర్మాస్త థైవచ।
జాతిధర్మావయోధర్మా గుణ ధర్మాశ్చశోభనే। శరీరకాల ధర్మాశ్చ ఆపద్ధర్మాస్తథైవచ।
ఏతధర్మస్య నానాత్వం క్రియతే లోకవాసిభిఃll

లోకులు ఇన్ని ధర్మాలను స్థాపించుకుని వాటిని అనుసరిస్తూ వున్నారు అంతే కాకుండా

శ్లో॥ శ్రుతిర్విభిన్నా స్మృతయశ్చభిన్నా: నైకో మునిర్యస్య వచ: ప్రమాణం ధర్మోస్యతత్త్వం నిహితం గుహాయాం మహాజనో యేనగత: సపంథా ॥

శ్రుతిచోదిత మార్గములు వేర్వేరు, స్మృతి విధానములు కూడా వేర్వేరుగా ఉన్నవి. ఏ ఋషి వాక్యములు అప్రమాణములు కావు. దేనినీ త్రోసివేయడానికి వీలులేదు. ధర్మ నిర్ణయం అంత జటిలమైనది. ఏది ధర్మం, ఏది అధర్మం, ఏది ప్రమాణం అనే సంకటము యెదుర్కొన్నప్పుడు, శ్రుతి, స్మృతి, శాస్త్రముల వల్ల చిక్కు వీడనప్పుడు మహాత్ములు నడిచిన మార్గమును అనుసరించవలయును.

శ్లో॥ సర్వాగమానా మాచార: ప్రథమం పరికల్పతే ఆచార ప్రభవోధర్మో ధర్మస్య ప్రభురచ్యుతఃl

సకల వేదములకు ఆగమాలకు ముందుగా ఆచారం చెప్పబడింది. ఆచారం నుండి ధర్మం పుడుతుంది. ఆధర్మానికి అచ్యుతుడే ప్రభువు.

శ్లో॥ భిన్న భిన్నా: స్యురాచారా: భిన్నభిన్నా: ప్రవృత్తయ: దేశేదేశే నరినరి తన్నిన్దాస్యా ద్విమూఢతా ॥

దేశ దేశానికి అక్కడ ఉండే ప్రవృత్తులూ, స్వభావాలు వేరుగా ఉంటాయి. ఒక ఆచారాన్ని బట్టి మరొక ఆచారాన్ని నిందించడం మూఢత్వం అవుతుంది.

శ్లో॥ దేశే దేశే యధాకాలే కాలే భాసా విభిద్యతే: ఆచారా అపి భిద్యన్తే దేశ కాలానుసారతఃl

దేశ దేశాలలో కాలకాలాలలో మార్పులు ఎలా ఉంటాయో, భాషలు ఏవిధంగా మారుతూ ఉంటాయో, దేశ కాలానుసారంగా ఆచారాలు కూడా మారుతూ ఉంటాయి.

శ్లో॥ సాధీయాంస్తు మమాచార స్తవా సాధురితి బ్రువన్ అజానన్ దేశకాలాది భేదం మూర్ఖతమోజనఃl

దేశ కాలాది భేదం గుర్తించక నా ఆచారం మంచిది, నీ ఆచారం చెడ్డది, నా ధర్మం మంచిది, నీ ధర్మం చెడ్డది అనువాడు గొప్ప మూర్ఖుడు అని స్మృతులు చెబుతూ ఉన్నాయి.

వైష్ణవ శ్రీకృష్ణాష్టమి నిర్ణయం

అష్టమి రోహిణీయుక్తా రహితా వావిచక్షణైః । అవిద్ధైవ సదాగ్రాహ్యా సప్తమ్యా సర్వదా తిథిః
ఆదిత్యోదయ వేళాయాం కలామాత్రాఽష్టమీయది । సాతిథి స్సకలాజ్ఞేయా నిశీద వ్యాపినీ భవేత్ (ప్రకీర్ణాధికారః)
శ్రావణే మాసే కృష్ణాష్టమి రోహిణీ యుక్తా వియుక్తావా జయన్తీతి । కీర్యతే తస్యాం కృష్ణార్చసంకుర్యాత్ (విమానార్చనే)
అష్టమీ కృష్ణపక్షేతు శ్రావణే రోహిణీయుతా । వియుక్తావా జయంతీతి కీర్యతే (యజ్ఞాధికారే)
శ్రావణే కృష్ణపక్షస్య ఉదయే కించదష్టమీ । అవిద్ధాయాం సబుక్షాయాం జాతోఽష్టమ్యాం హరి స్స్వయం
ఉదయేచాష్టమీ కించిన్నవమీ సకలాయది । ముహూర్తేనాపి సంయుక్తా సాసంపూర్ణాష్టమీ భవేత్ (ఆనంద సంహిత)

శ్రావణే కృష్ణపక్షేతు రోహిణ్యా మష్టమీతిథౌ. శ్రీ కృష్ణ భగవజ్జన్మదినే శౌరిం సమర్చయేత్ । పురుషోత్తమ సంహిత

వర్జనీయా ప్రయత్నేన సప్తమీ సంయుతాష్టమీ – సబుక్షాఽపి నకర్తవ్యా సంయుతాఽష్టమీ అపి, బ్రహ్మ వైవర్తే

పూర్వవిద్ధాష్టమీ యాతు ఉదయే నవమీదినే । ముహూర్తమపి సంయుక్తా సమ్పూర్ణా సాష్టమీ భవేత్ ॥ ఇతి ।
ఉదయే చాష్టమీ కిఞ్చిన్నవమీ సకలా యది । ప్రాజాపత్యర్క్షసంయుక్తా సైవోపోష్యా మహాఫలా ॥ ఇతి । పద్మపురాణే

శ్రావణమాస కృష్ణపక్ష అష్టమి యుక్త రోహిణీ నక్షత్రము యందు శ్రీ కృష్ణ పరమాత్మ జన్మించెను. ఈ రోజుననే శ్రీకృష్ణ జన్మాష్టమీ వేడుకలు జరుపుకొనవలయును. ఈ శ్రీ కృష్ణ జన్మాష్టమిని అష్టమి ప్రాధాన్యంగానూ, రోహిణీ నక్షత్ర ప్రాధాన్యంగానూ, రెండు విధములుగా వేడుకలు జరుపుకొనుచూ ఉన్నారు. కానీ వైఖానసులు, వైష్ణవులు మాత్రము పై ప్రమాణములను అనుసరించి సప్తమి విద్ధకలిగిన అష్టమినాడు రోహిణీ నక్షత్రము ఉన్ననూ దానిని పదిలి వేయవలయును. రోహిణీ నక్షత్రము ఉన్ననూ లేకున్ననూ శ్రావణ బహుళ అష్టమి రోజున శ్రీకృష్ణాష్టమి ఆచరించవలయును. అష్టమి సూర్యోదయ వేళకు ఒక ముహూర్త కాలము కాని, ఒక ఘడియకాని లేక కలామాత్ర ప్రమాణము ఉన్నను మిగిలిన రోజు అంతయూ నవమితో కూడియున్నను ఆ అష్టమిని సంపూర్ణాష్టమిగా గ్రహించి ఆ రోజుననే కృష్ణాష్టమి ఆచరించవలయును.

(స్మార్తులు మాత్రము సప్తమితో కూడియున్నను రాత్రి అష్టమి కలిగిన రోజుననే శ్రీకృష్ణాష్టమి ఆచరించవలయును.)

ఈ సంవత్సరం దృక్ సిద్ధాంత గణిత రీత్యా శ్రావణ బహుళ సప్తమి ఆదివారం ది. 17-08-2014 ఉ॥ 5.56 ని॥ల వరకు, భరణీ నక్షత్రం ఉ॥ 10.52 ని॥ల వరకు ఉన్నది. శ్రావణ బహుళ అష్టమి సోమవారం ది. 18-08-2014 ఉ॥ 6.07 ని॥లకు కృత్తికా నక్షత్రం ఉ॥ 11.52 ని॥ల వరకూ ఉన్నది. 17వ తేది, 18వ తేదీ సూర్యోదయం ఉ॥ 5.54 ని॥లకు 17-08-2014 సూర్యోదయానంతరం 2 ని॥లు సప్తమి విద్ధ కలిగినది. ది. 18-08-2014 సూర్యోదయ అనంతరం 13 ని॥లు అష్టమి ఉన్నది.

ఈ సంవత్సరం పూర్వ సిద్ధాంత రీత్య శ్రావణ బహుళ సప్తమి ఆదివారం ది. 17-08-2014 ఉ॥ 10.53 ని॥ల వరకు, భరణీ నక్షత్రం సా॥ 4.33 ని॥ల వరకు ఉన్నది. శ్రావణ బహుళ అష్టమి సోమవారం ది. 18-08-2014 ఉ॥ 10.11 ని॥ల వరకు, కృత్తికా నక్షత్రం సా॥ 4.45 ని॥ల వరకు ఉన్నది. సూర్యోదయం ఉ॥ 5.51 ని॥లకు ది. 18-08-2014 సూర్యోదయ అనంతరం సుమారు 4.20 ని॥ల అష్టమి ఉన్నది. **కనుక వైష్ణవులు 18-08-2014 వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు జరుపుకొనవలయును. స్మార్తులు 17-08-2014న కృష్ణాష్టమి వేడుకలు జరుపుకొనవలయును.**

విజయదశమి విషయం

అస్యామ పరాజితాదేవి పూజాకార్యా సాశ్రవణర్క్షయుతా సాయంకాల వ్యాపినీ పూర్వ విద్ధా చగ్రాహా తధా చోక్తం (స్మార్తే)
అశ్వినస్య సితే పక్షేదశమీ శ్రవణాన్వితా విజయ దశమీ ప్రోక్తాసా వైవాత్యన్తదుర్లభా (స్మార్తే)
అశ్వినస్య సితే పక్షేదశమ్యాంతారకోదయః
సకలో విజయోజ్ఞేయ సర్వకార్యార్ధ సిద్ధయే (స్మృత్యన్తరే)
నవమీ శేష సంయుక్తాం దశమ్యామపరాజితా
దదాతి విజయందేవి పూజితా జయవర్ధినీ (దేవీ పురాణే)

విజయదశమియందు అపరాజితాదేవి పూజ చేయవలెను. దీనికి దశమి సాయంకాల వ్యాపిని కావలెను. శ్రవణా నక్షత్రంతో కూడియుండవలెను. ఇట్టి దశమిని విజయదశమి అందురు. పూర్వ విద్ధను కూడా గ్రహింపవచ్చును. ఇన్ని లక్షణములు కలిగిన విజయదశమి దుర్లభము అని స్కాందవచనం. దశమినాడు నక్షత్రోదయ కాలమునకు విజయమని పేరు ఇది సమస్త కార్యములను సిద్ధింపజేయును. నవమితో కూడిన దశమియందు అపరాజితాదేవి విజయమును ప్రసాదించునని దేవి పురాణవచనం.

ఏషా పూజా శ్రవణర్క్షా భావే కేవల దశమ్యామేవ కార్యా । పూర్వోక్త దేవీపురాణ వాక్యాత్ దినద్వయే ఽపరాహ్ణవ్యాపిత్వే శ్రవణర్క్షయోగే పూర్వా గ్రాహ్యా । ప్రదోష వ్యాప్తే రాధిక్యాత్ । యదా పూర్వస్మిన్ దినే అపరాహ్ణ వ్యాప్తి విశిష్ట దశమ్యాం శ్రవణ ర్క్షాభావః పరేద్యు రుదయకాల మాత్రవ్యాపినీ దశమీ శ్రవణర్క్షయుతా చేత్ తదా పరాగ్రాహ్యా.

శ్రవణా నక్షత్రం లేకున్ననూ కేవలం దశమినాడే చేయవలయును. రెండు దినములయందు దశమి అపరాహ్ణమునకు వ్యాపించి యున్నచో శ్రవణా నక్షత్రము పూర్వదినమునందు ఉన్నచో పూర్వదినమునే గ్రహించ వలయును. ఎందుకనగా పూర్వదినము ప్రదోష కాలమునకు తిథి నక్షత్రము రెండూ వ్యాపించినవి, పూర్వదినమున దశమి అపరాహ్ణమునకు వ్యాపించియున్ననూ శ్రవణానక్షత్రము లేకపోయినచో ఆమరునాడు ఉదయకాల వ్యాపినియగు దశమి యందు శ్రవణానక్షత్ర ఉన్నచో పరదినముననే గ్రహించవలయును. అని దేవీపురాణ వచనం.

ఉదయే దశమీ కిఞ్చిత్ సమ్పూర్ణైకాదశీయది । శ్రశణర్క్షం యదాకాలే సాతిథిర్విజయా భిధా
కిఞ్చ పూర్వాహ్ణేవా ఽపరాహ్ణేవా శ్రవణేన సమన్వితా । అశ్వయుగ్దశమీ శుక్లా విజయేతి ప్రకీర్తితా (ఇతి)
సూర్యోదయే యదారాజన్ దృశ్యతీ దశమీ తిథిః । అశ్వినస్యసితే పక్షే విజయాం తాం విదుర్బుధాః

సూర్యోదయమునకు కొద్ది మాత్రము దశమియుండి పిదప ఏకాదశి పూర్తిగా ఉన్నను శ్రవణా నక్షత్ర యోగమున్నచో ఆ తిథే విజయమను పేరు కలది అగును. కనుక దానిని గ్రహించవలెను అని వ్యాస వచనం. పూర్వ దినమునందు గాని పరదినమునందు గాని శుద్ధ దశమి శ్రవణముతో కూడియున్నచో దానిని 'విజయ'ము అని అందురు. ఆశ్వీయుజ శుద్ధదశమి సూర్యోదయ కాలమునకు ఉన్నచో ఆదినము విజయమును కల్గించునని వ్యాసవచనం.

పై ప్రమాణములను పరిశీలించిన దృక్ సిద్ధాంతరీత్యా ది. 03-10-2014 నవమి ఉ॥ 9.58 ని॥ల వరకు ది. 04-10-2014 దశమి ఉ॥ 7.25 ని॥ల వరకు ఏకాదశి తెల్లవారు ఝామున 4.33 ని॥ల వరకు ఉన్నది. కనుక దశమి స్వల్పంగా ఉండి అపరాహ్ణమునకు శ్రవణానక్షత్ర యోగము ఉన్ననూ సంపూర్ణ ఏకాదశి లేని కారణముచే 3వ తేదీనే విజయదశమిగా ఆచరించవలయును.

సాధీయాంస్తు మమాచారస్తవా సాధురితి బ్రువన్ అజాననే దేశకాలాది భేధం మూర్ఖ తమోజనః

గమనిక : ఎవరి ఎవరి ఆచార సాంప్రదాయములను అనుసరించి వారు పండుగలను ఆచరించగలరు. శాస్త్రమును, గణితమును, ఋషి వాక్యములను నిందించిన వాడు మూర్ఖుడు.

నక్షత్రములకు కందాయ ఫలములు

అశ్వ	భర	కృత్తి	రోహి	మృగ	ఆరు	పున	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త	హస్త	చిత్త
4	7	2	5	0	3	6	1	4	7	2	5	0	3
2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
1	3	0	2	4	1	3	0	2	4	1	3	0	2
స్వాతి	విశా	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా		శ్ర	ధని	శత	పూభా	ఉభా	రేవ
6	1	4	7	2	5	0		3	6	1	4	7	2
1	2	0	1	2	0	1		2	0	2	2	0	1
4	1	3	0	2	4	1		3	0	2	4	1	3

శ్లో॥ ఆదిశూన్యే మహావ్యాధి – ర్మధ్యశూన్యే ఋణాధికం ।
అంత్యశూన్యే ఫలంస్వల్పం – త్రిశూన్యే నిష్ఫలం భవేత్ ॥

శ్లో॥ విషమేచార్ధలాభం – స్యాస్సమేతు సమతాభవేత్ ।
శూన్యే శూన్యఫలం జ్ఞేయ । కందాయ ఫలమీరితమ్ ॥

తా॥ కందాయం ఒక్కింటికి 4 నెలల చొప్పున ఫలములు చూచుకొనేది ఈ మూడు కందాయములలో మొదటి సున్నవలన భయాందోళనలు, మధ్యసున్నవలన ఋణబాధలు, అవమానములు చివర సున్నవలన ధననష్టము, శతృభయం. బేసి సంఖ్యవలన ధనలాభము, సమసంఖ్య వలన సమఫలము, సున్నవలన శూన్యఫలము కలుగును.

గ్రహములకు మూర్తి నిర్ణయము

రవ్యాది గ్రహములు ఒక రాశి నుండి మరియొక రాశికి మారునపుడు జన్మరాశి నుండి రాశి ప్రవేశకాలమున గల నిత్య నక్షత్రరాశి వరకు లెక్కింపగా 1-6-11 సువర్ణమూర్తి యగును. 2-5-9 రజితమూర్తి అగును. 3-7-10 తామ్రమూర్తి యగును. 4-8-12 లోహమూర్తి యగును. గోచారరీత్యా గ్రహములు దుష్టస్థానమందున్నను సువర్ణమూర్తి, రజితమూర్తి యగునెడల శుభఫలితమునే ఇచ్చును. తామ్ర, లోహ,మూర్తులగు నెడల శుభస్థానములందు ఉన్నప్పటికిన్ని దుష్ట ఫలితమునే యిచ్చెదరు.

లగ్నములయందు వదలతగిన కాలము

మేష, వృషభ, ధను, కన్యాలగ్నముల ఆదియందు భుజంగమను పేరుతోను మీన, మకర, కర్కట, వృశ్చికముల కడపట రాహువను పేరుతోను మిథున, కుంభ, తులా, సింహముల మధ్య భాగమందు గృధ్రమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరఘడియ దానిని విడువ వలయును మరియు కాలవిధానమందు.

శ్లో॥ లగ్నస్యాదౌ విషం త్వక్త్వా పశ్చాత్కర్మాణి కారయేత్ ।
తల్లగ్నం వర్జయేద్ధీమాన్ లగ్నస్యాన్తే విషంయది ॥

తా॥ లగ్నమునకు ప్రారంభమునందు విషఘడియలు వచ్చిన యెడల ఆ ఘడియలను వదిలి శుభకర్మలు చేయవచ్చును. లగ్నాంతమునందు విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలయును.

తారల ఫలములు

1. జన్మతార : అధిపతి సూర్యుడు, నెమలి వాహనము, దోషకాలము సుమారు 3 గం॥లు, ఉష్ణము, పనులు పూర్తికాకుండుట, ఆలస్యము, ధనవ్యయం, రాజకీయ వ్యవహారములు, శ్రమ, గృహారంభ ప్రవేశములు, తలనొప్పి, నేత్రరోగములు, అకారణకోపం, అధికారులతో విరోధం, కుటుంబ కలహం, బంధు విరోధములు కలిగించును. **(శాకదానము)**

2. సంపత్తార : అధిపతి గురుడు, గుర్రము వాహనము, కార్యానుకూలం, ధనలాభం, శుభవార్తలు వినుట, స్త్రీ సుఖములు, సంఘంలో గౌరవము, సంతోషము, నిర్మల మనస్సు, ప్రయాణం, భోగభాగ్యాలు, వినోద ప్రదర్శనలు తిలకించుట, వ్యాపార వ్యవహార ప్రయత్నములు కలసి వచ్చును. అన్నింటా జయం

3. విపత్తార : అధిపతి రాహువు, మేక వాహనము, దోషకాలము సుమారు 1గం॥, శరీర బాధలు, ఉష్ణజ్వరములు, చెడ్డవార్తలు వినుట, డాక్టరు పరిచయములు, తొందరపాటు, బంధుమిత్రులతో కలహం, దొంగల భయం కలుగును. ఔషధ సేవకు, శస్త్ర చికిత్సకు మంచిది. **(బెల్లం దానము)**

4. క్షేమతార : అధిపతి గురుడు, ఏనుగు వాహనము, వస్త్రధారణ, తలచినపనులు సిద్ధించుట, బంధుమిత్రుల దర్శనం, జ్యోతిషశాస్త్రవేత్తలతో గోష్టియు, ఉత్సాహం, వ్యాపారలాభం, గృహ లాభం, సుఖం, సంతోషం, దూర ప్రయాణం, వ్యవహార జయం కలుగును.

5. ప్రత్యక్తార : అధిపతి కేతువు, కాకి వాహనము, దోషకాలము సుమారు 3 గం॥లు, ఏపనియు పూర్తికాక ప్రయాణంలోనూ, కార్యాదులలోనూ ఇబ్బందులు కలుగును. సంతాన అరిష్టములు, ప్రతిబంధకములు, అనుకోని సంఘటనలు, కలహం, భయం, కలవరం కలుగును. **(లవణదానము)**

6. సాధనతార : అధిపతి చంద్రుడు, నక్క వాహనము, పనులు వెంటనే పూర్తి అగును. ధనలాభము, సౌఖ్యము, నూతన స్త్రీ పరిచయము, నూతన వస్త్రములు ధరించుట, సుగంధపరిమళ ద్రవ్యాలు ఉపయోగించుట, సుఖములు కలుగును.

7. నైధనతార : అధిపతి శని, సింహ వాహనము, దోషకాలము సుమారు 3గం॥లు, మందబుద్ధి, అపవాదులు, కలహము, చికాకు, స్థాన చలనములు, నీచపు పనులు చేయుట, హీనజాతి స్త్రీ కలయిక, తొందరపాటు మాటలు, కలవరము కలుగును **(తిలసహిత హిరణ్యదానము)**

8. మిత్రతార : అధిపతి శుక్రుడు, గరుత్మంతుడు వాహనము, సుఖముగా నుండి ధనలాభము కలుగును. వ్యాపార గోష్టి, అధిక ధనవ్యయము, బంధుమిత్రాదులతో విరోధములు, ప్రయాణ భీతి, భయం, అధికారులతో విరోధాలు, వస్తు నష్టములు, అవమానములు, అన్నింటా అవరోధాలు కలుగును.

9. పరమైత్రతార : అధిపతి కుజుడు, హంస వాహనము, అధికారదర్శనం, ఆలస్యముగానైన పనులుపూర్తి, ధనలాభములు, ప్రయాణం, వేదాంత సంబంధ విషయాలు చర్చించుట, చికాకులు, అవమానములు, ప్రభుత్వ అధికారులతో ఇబ్బందులు, అన్నింటా ఆటంకములు కలుగును.

దినాధిపతులు - తారా బలము చూచుకొను విధము

జన్మ లేక నామ నక్షత్రములు రీత్యా ప్రతీ రోజు వచ్చు నిత్య నక్షత్రములను బట్టి ముహూర్తము కావలసిన రోజు నక్షత్రమునకు తారాబలము చూచుకొనవలెను.

జన్మ నక్షత్రము లేదా నామ నక్షత్రము			అశ్వని మఖ మూల	భరణి పుబ్బ పూషాధ	కృత్తిక ఉత్తర ఉషాధ	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్త ధనిష్ట	ఆరుద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూభాద్ర	పుష్యమి అనూరాధ ఉభాద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
అశ్వని	మఖ	మూల	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9
భరణి	పుబ్బ	పూషాధ	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8
కృత్తిక	ఉత్తర	ఉషాధ	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7
రోహిణి	హస్త	శ్రవణం	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6
మృగశిర	చిత్త	ధనిష్ట	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5
ఆరుద్ర	స్వాతి	శతభిషం	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పునర్వసు	విశాఖ	పూభాద్ర	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్యమి	అనూరాధ	ఉభాద్ర	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	గురు 2	కుజ 3	రవి 4	రాహు 5	శుక్ర 6	బుధ 7	చంద్ర 8	కేతు 9	శని 1

తారాబలము చూచుకొను విధము : 1. జన్మతార, 2.సంపత్తార, 3. విపత్తార, 4. క్షేమతార, 5.ప్రత్యక్తార, 6.సాధనతార, 7. నైధనతార, 8.మిత్రతార, 9.పరమైత్రతార. యిందు 2,4,6,8,9 తారలు మంచివి, 1,3,5,7 తారలు దోషములు ధన విషయంలో సంపత్తార, ప్రయాణములకు క్షేమతార, కార్యజయమునకు సాధనతార, వివాహములందు మిత్రతార, ఆపరేషన్ వైద్య విషయములందు పరమైత్రతార చూడవలెను.

వివాహ - గణ - యోని - పొంతన చక్రము

నామాద్యక్షరము	నక్షత్రము-రాశి	గణము	యోని	నాడి
చూ చే చో ల	అశ్వని 4 మేషం	దేవ	గుఱ్ఱము	ఆది
లీ లూ లే లో	భరణి 4 మేషం	మనుష్య	ఏనుగు	మధ్య
ఆ ఇ ఉ ఏ	కృత్తిక 1 మేషం 3 వృష	రాక్షస	మేక	అంత్య
ఓ వా వీ వు	రోహిణి 4 వృష	మనుష్య	పాము	అంత్య
వె వొ కా కి	మృగశిర 2 వృష 2మిథు	దేవ	పాము	మధ్య
కూ ఖం జ చ్ఛా	ఆర్ద్ర 4 మిథునం	మను	కుక్క	అది
కే కో హా హి	పునర్వ 3 మిథు 1 కట	దేవ	పిల్లి	ఆది
హు హే హెూ డ	పుష్యమి 4 కటకం	దేవ	మేక	మధ్య
డీ డు డే డొ	ఆశ్లేష 4 కర్కాటకం	రాక్షస	పిల్లి	అంత్య
మా మి ము మే	మఖ 4 సింహము	రాక్షస	ఎలుక	మధ్య
మో టా టి టు	పుబ్బ 4 సింహము	మనుష్య	ఎలుక	మధ్య
టే టో పా పి	ఉత్తర 1సింహ 3 కన్య	మనుష్య	గోవు	ఆది
పూ షా ణా ఠ	హస్త 4 కన్య	దేవ	దున్న	ఆది
పే పో రా రి	చిత్త 2 కన్య 2 తుల	రాక్షస	పులి	మధ్య
రూ రే రో త	స్వాతి 4 తుల	దేవ	దున్న	అంత్య
తీ తూ తే తో	విశాఖ 3 తుల 1 వృశ్చి	రాక్షస	పులి	అంత్య
నా నీ నూ నె	అనూరాధ 4 వృశ్చి	దేవ	లేడి	మధ్య
నో యా యి యూ	జ్యేష్ఠ 4 వృశ్చికము	రాక్షస	లేడి	ఆది
యే యో బా బి	మూల 4 ధనస్సు	రాక్షస	కుక్క	ఆది

నామాద్యక్షరము	నక్షత్రము-రాశి	గణము	యోని	నాడి
బు ధా భా ధ	పూ.షా4 ధనస్సు	మనుష్య	కోతి	మధ్య
బే బో జా జి	ఉ.షా 1ధన 3 మకరం	మనుష్య	ముంగిస	అంత్య
జూ జే జో ఖా	శ్రవణము 4 మకరం	దేవ	కోతి	అంత్య
గా గీ గూ గే	ధనిష్ఠ 2 మక 2 కుంభం	రాక్షస	సింహము	మధ్య
గో సా సీ సు	శతభిషం 4 కుంభం	రాక్షస	గుఱ్ఱము	ఆది
సే సో దా ది	పూ.భా3కుంభం1మీనం	మనుష్య	సింహము	ఆది
దు శ్ఞ ఝా థా	ఉభా 4 మీనం	మనుష్య	గోవు	మధ్య
దే దో చా చి	రేవతి 4 మీనం	దేవ	ఏనుగు	అంత్య

విరోధ జంతువులు

లేడి - కుక్క, ఆవు - పులి, సింహము-ఏనుగు, కోతి-మేక, పాము-ముంగిస, గుర్రము-దున్నపోతు, ఎలుక-పిల్లి.

అనూరాధ, జ్యేష్టలవారికి ఆరుద్ర, మూల పనిచేయవు. లేడి, కుక్క అగును. రోహిణి, మృగశిరల వారికి ఉత్తరాషాఢ కుదరదు. పాము, ముంగిస అగును.

ధనిష్ట, పూర్వాభాద్రలవారికి భరణి, రేవతి కుదరదు. ఏనుగు, సింహం అగును.

ఉత్తర, ఉత్తరాభాద్రల వారికి చిత్త, విశాఖ కుదరదు. ఆవు, పులి అగును.

పూర్వాషాఢ, శ్రవణంల వారికి కృత్తిక, పుష్యమి కుదరదు. కోతి, మేక అగును.

మఖ, పుబ్బలవారికి పునర్వసు, ఆశ్లేషలు కుదరవు. ఎలుక, పిల్లి అగును.

అశ్వని, శతభిషం వారికి హస్త, స్వాతి కుదరదు. గుర్రం, దున్నపోతు అగును.

గౌరీపంచాంగము

పగటి ముహూర్తములు

వారము	1	2	3	4	5	6	7	8
ఆది	ఉద్యో	లాభం	విషం	అమృ	శుభం	ధనం	అమృ	విషం
సోమ	అమృ	విషం	ఉద్యో	లాభం	జ్వరం	అమృ	లాభం	ధనం
మంగళ	రోగ	ఉద్యో	జ్వరం	లాభం	అమృ	ఉద్యో	విషం	లాభం
బుధ	విషం	అమృ	లాభం	ఉద్యో	రోగం	శుభం	ధనం	అమృ
గురు	ఉద్యో	విషం	జ్వరం	లాభం	అమృ	విషం	కలహ	జ్వరం
శుక్ర	రోగం	జ్వరం	అమృ	కలహ	లాభం	శుభం	ధనం	అమృ
శని	విషం	అమృ	జ్వరం	ఉద్యో	శుభం	లాభం	ధనం	లాభం

రాత్రి ముహూర్తములు

వారము	1	2	3	4	5	6	7	8
ఆది	శుభం	అమృ	జ్వరం	రోగం	కలహం	లాభం	ఉద్యో	రోగం
సోమ	రోగం	లాభం	ఉద్యో	ధనం	రోగం	అమృ	విషం	జ్వరం
మంగళ	జ్వరం	ఉద్యో	కలహం	లాభం	రోగం	లాభం	ఉద్యో	ధనం
బుధ	లాభం	రోగం	విషం	ఉద్యో	శుభం	లాభం	ధనం	లాభం
గురు	శుభం	రోగం	కలహం	లాభం	ఉద్యో	జ్వరం	లాభం	ఉద్యో
శుక్ర	అమృ	జ్వరం	కలహం	లాభం	శుభం	ధనం	అమృ	విషం
శని	విషం	ఉద్యో	శుభం	అమృ	కలహం	రోగం	అమృ	లాభం

వారములు	రాహుకాలము	యమగండకాలము	గుళిక కాలము
ఆదివారము	మ. 4.30 నుండి 6.00 వరకు	మ. 12.00 నుండి 1.30 వరకు	మ. 3.00 నుండి 4.30 వరకు
సోమవారము	ఉ. 7.30 నుండి 9.00 వరకు	ఉ. 10.30 నుండి 12.00 వరకు	మ. 1.30 నుండి 3.00 వరకు
మంగళవారము	మ. 3.00 నుండి 4.30 వరకు	ఉ. 9.00 నుండి 10.30 వరకు	మ. 12.00 నుండి 1.30 వరకు
బుధవారము	మ. 12.00 నుండి 1.30 వరకు	ఉ. 7.30 నుండి 9.00 వరకు	ఉ. 10.30 నుండి 12.00 వరకు
గురువారము	మ. 1.30 నుండి 3.00 వరకు	ఉ. 6.00 నుండి 7.30 వరకు	ఉ. 9.00 నుండి 10.30 వరకు
శుక్రవారము	ఉ. 10.30 నుండి 12.00 వరకు	మ. 3.00 నుండి 4.30 వరకు	ఉ. 7.30 నుండి 9.00 వరకు
శనివారము	ఉ. 9.30 నుండి 10.30 వరకు	మ. 1.30 నుండి 3.00 వరకు	ఉ. 6.00 నుండి 7.30 వరకు

ఒక్కొక్క ముహూర్తము ఒక గంట 30 నిముషములు ఉండును. రాహుకాలములో శుభకార్యములు, గుళికకాలములో అశుభకార్యములు ప్రారంభించరాదు. రాహుకాలమనేది దక్షిణాది (తమిళనాడు) వారికే గాని చాంద్రమానస్తులైన ఆంధ్రులు పాటించనవసరంలేదు. ఈ రాహుకాలము పగటియందే ఉండును. చాంద్రమానులకుత్యాజ్యం (వర్జ్యం) ప్రధానం. ఏకవింశతి మహాదోషాలలో రాహుకాలప్రసక్తి లేదు. ధర్మశాస్త్ర గ్రంథాలలో కూడా రాహుకాల విషయము లేదు.

చంద్రబలము

జన్మరాశికి 1,3,6,7,10,11 రాశులు ఉభయపక్షములందును, శుక్లపక్షమున 2,5,9, కృష్ణపక్షమున 4,8,12 రాశులలో చంద్రుడున్న చంద్రబలమునకు మంచిది. వివాహాది శుభకార్యములకు చంద్ర బలము తప్పనిసరిగా చూడవలెను.

గృహదోష నివారణములకు వాస్తు యంత్రములు, నరదృష్టి శాంతి యంత్రములు, మత్స్య యంత్రములు, వ్యాపార అభివృద్ధికి కుబేర లక్ష్మీ యంత్రములకు, జాతక ముహూర్త శుభకార్యములకు, దేవాలయ వాస్తు, గృహవాస్తు విషయములకు, నవగ్రహ దోష పరిహారములకు సంప్రదించగలరు.

ముత్తేవి శ్రీనివాస శశికాంత్, స్థానాచార్య
శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం బచ్చుపేట,
మచిలీపట్నం. సెల్ : **9440440312**

నారాయణం తాండవకృష్ణ చక్రవర్తి,
ఎం.కాం., ఎమ్.ఎ. జ్యోతిష్యం, ఎమ్.ఎ. ఇంగ్లీషు
ఖాజీపేట, వరంగల్. సెల్ : **9393818185**

కాలహోర చక్రములు

సూరోదయము లగాయతు సూర్యాస్తమయము వరకు గల కాలమును 12 చే భాగించిన పగటియందలి కాలహోరయగును.

	1	2	3	4	5	6	7	8	9	10	11	12
ఆదివారము	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమవారము	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
మంగళవారము	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
బుధవారము	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురువారము	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
శుక్రవారము	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శనివారము	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర

సూర్యాస్తమయము లగాయతు సూర్యోదయము వరకు గల కాలమును 12చే భాగించిన రాత్రి యందలి కాలహోరయగును

	1	2	3	4	5	6	7	8	9	10	11	12
ఆదివారము	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
సోమవారము	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగళవారము	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర
బుధవారము	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
గురువారము	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
శుక్రవారము	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
శనివారము	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

సూచన : శుభగ్రహ హోరలు శుభప్రదములు, పాపగ్రహ హోరలు అశుభములు. గురు – శుక్ర – బుధ, పూర్ణచంద్రులు శుభులు. రవి – కుజ। శనులు పాపులు. క్షీణ చంద్రుడు – పాపులతో గూడిన బుధుడు పాపులు. ఇవి ప్రయాణముల యందు ముఖ్యముగా చూడవలెను.

హోరాకాలములో చేయు పనులు

1. రవి : రాజకీయ వ్యవహారములను సలుపుటకు, ఔషధసేవకు, కోర్టు వ్యవహారములను ప్రారంభించుటకు, క్రయవిక్రయములకు, ఉద్యోగ ప్రయత్నములకు, సాహస కార్యములకు,కీర్తిదాయకమైన పనులు ప్రారంభించుటకు, యుద్ద విద్యలు నేర్చుకొనుటకు మంచిది.

2. చంద్ర : తెల్లని వస్తువుల క్రయ విక్రయములకు, మాతృసేవ ప్రారంభమునకు, సుఖభోజనమునకు, క్రొత్తగా ఉద్యోగంలో చేరుటకు, కుల పెద్దలను కలుసుకొనుటకు, స్త్రీలను కలియుటకు, జల సంబంధ ప్రయాణములు చేయుటకు, స్థలమార్పులకు మంచిది.

3. కుజ : కరెంటుతో చేయు పనులను ప్రారంభించుటకు, వ్యవసాయ పనులు చేయుటకు, ఇటుక బట్టీలపై నిప్పు పెట్టుటకు, సోదర సంబంధ విషయములకు, వాహనములు ఖరీదు చేయుటకు మంచిది. కొన్నింటికి చిక్కులు కలుగును.

4. బుధ : వైశ్యులతో స్నేహము చేయుటకు, వ్యాకరణ శాస్త్రమును అభ్యసించుటకు, కోర్టు వ్యవహారములు ప్రారంభించుటకు, సమస్త వ్రాత పనులకు, రాయబారములు చేయుటకు, బెల్లము వ్యాపారము ప్రారంభమునకు, శుభకార్యములకు మంచిది.

5. గురు : బంగారమును ధరించుటకు, వివాహ ప్రసంగములకు, పెద్దవారిని దర్శించుటకు, యాత్రలు వెళ్ళుటకు, పిల్లలను ఊయలలో వేయుటకు, ధనం నిల్వచేయుటకు, ఉద్యోగంలో చేరుటకు, కవిత్వ ప్రారంభమునకు, వాహనములు కొనుటకు శుభప్రదమయిన కాలము.

6. శుక్ర : తెల్లని వస్త్రములు ధరించుటకు, పుష్పముల క్రయవిక్రయములకు, నిశ్చయ తాంబూలాలు ఇచ్చిపుచ్చుకొనుటకు, పెండ్లి చూపులకు, వివాహ విషయములు మాట్లాడుటకు, పరిమళ ద్రవ్య సేకరణకు, గాంధర్వ విద్యాభ్యాసమునకు శుభప్రదమయినది.

7. శని : ఇనుము – తిలల వ్యాపారము, నూనె వ్యాపారములకు, యంత్ర విభాగముల వ్యాపారమునకు, మరణ సమయములో పరామర్శించుటకు, సేవకా వృత్తియందు ప్రవేశించుటకు మంచిది. మిగిలిన ఏకార్యములు చేయుటకు మంచిది కాదు. యిబ్బందులు కలుగును.

నక్షత్ర, గ్రహ, ఉచ్చ, నీచ, స్వక్షేత్ర, మూలత్రికోణ, మిత్ర, శత్ర, సమ, శాంతిపూజా పట్టిక

నక్షత్రములు	గ్రహము	ఉచ్చ	నీచ	స్వక్షేత్రం	మూలత్రికోణం	మిత్రులు	శత్రువులు	సములు	పూజ
కృత్తిక,ఉత్తర,ఉ.షాఢ	రవి	మేషం	తుల	సింహం	సింహం	రవి,చంద్ర,గురు	శని,శుక్ర	బుధుడు	రుద్రాభిషేకం
రోహిణి,హస్త,శ్రవణం	చంద్రుడు	వృషభం	వృశ్చికం	కర్కాటకం	వృషభం	రవి,బుధ	లేరు	కుజ,గురు,శుక్ర,శని	దుర్గాపూజా
మృగశిర,చిత్తదనిష్ట	కుజుడు	మకరం	కర్కాటకం	మేషం,వృశ్చికం	మేషం	రవి,చంద్ర,గురు	బుధుడు	శుక్ర,శని	సుబ్రహ్మణ్య
ఆరుద్ర,స్వాతి,శత	రాహువు	వృషభం	వృశ్చికం	కన్య	కన్య,మిథునం	శుక్ర,శని	రవి,చంద్ర,కుజ	గురుడు	దుర్గాపూజా
పునర్వసు,విశాఖ,పూ.భాద్ర	గురుడు	కర్కాటకం	మకరం	ధనస్సు,మీనం	ధనస్సు	రవి,చంద్ర,కుజ	బుధ,శుక్ర	శని	నమకం
పుష్యమి,అనూరాధ,ఉ.భాద్ర	శని	తుల	మేషం	కుంభం	కుంభం	బుధ,శుక్ర	కుజ,రవి,చంద్ర	గురుడు	శివపూజ
ఆశ్రేష,జ్యేష్ఠ,రేవతి	బుధుడు	కన్య	మీనం	మిథునం,కన్య	కన్య	రవి,శుక్ర	చంద్రుడు	కుజ,గురు,శని	విష్ణుపూజ
అశ్వని,మఖ,మూల	కేతువు	వృశ్చికం	వృషభం	మీనం	ధనస్సు,మకరం	రవి,చంద్ర,కుజ	శుక్ర	బుధ,గురు	సూర్యారాధన
భరణి,పుబ్బ,పూ.షాఢ	శుక్రుడు	మీనం	కన్య	వృషభం,తుల	తుల	బుధ,శని	రవి,చంద్ర	గురు,కుజ	లక్ష్మీపూజ

గ్రహము	దశా సం॥లు	జనసంఖ్య	దానములు	రత్నములు	అధి దేవత	గ్రహశాంతి మంత్రములు	ఫలితము
సూర్యుడు	రవిదశ 6సం॥లు	6వేలు	గోధుమలు	కెంపు	అగ్ని	ఓం హ్రాం హ్రీం హ్రౌం, సః సూర్యాయనమః	ఆరోగ్యప్రాప్తి
చంద్రుడు	చంద్రదశ 10సం॥లు	10వేలు	బియ్యము	ముత్యము	వరుణ	ఓం శ్రాం శ్రీం శ్రౌం సః చంద్రమసే నమః	మనఃశ్శాంతి
కుజుడు	కుజదశ 7సం॥లు	7వేలు	కందులు	పగడము	సుబ్రహ్మణ్య	ఓం క్రాం క్రీం క్రౌం సః భౌమాయనమః	శతృజునవిముక్తి
బుధుడు	బుధదశ 17సం॥లు	17వేలు	పెసలు	పచ్చ	విష్ణువు	ఒం బ్రాం బ్రీం బ్రౌం సః బుధాయనమః	బుద్ధికుశలత
గురుడు	గురుదశ 16సం॥లు	16వేలు	శెనగలు	పుష్యరాగం	ఇంద్ర	ఓం హ్రాం హ్రీం హ్రౌం సః బృహస్పతయేనమః	కుటుంబవృద్ధి
శుక్రుడు	శుక్రదశ 20సం॥లు	20వేలు	బొబ్బర్లు	వజ్రము	శచీ	ఓం ద్రాం ద్రీం ద్రౌం సః శుక్రాయనమః	కళత్రసౌఖ్యం
శని	శనిదశ 19సం॥లు	19వేలు	నువ్వులు	నీలం	బ్రహ్మ	ఓం శ్రాం శ్రీం శ్రౌం సః శనియేనమః	మృత్యుంజయం
రాహువు	రాహుదశ 18సం॥లు	18వేలు	మినుములు	గోమేధికము	శేష	ఓం భ్రాం భ్రీం భ్రౌం సః రాహవేనమః	ధనప్రాప్తి
కేతువు	కేతుదశ 7సం॥లు	7వేలు	ఉలవలు	వైడూర్యము	యమ	ఓం ప్రాం ప్రీం ప్రౌం సః కేతవే నమః	గ్రహపీడావిముక్తి

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ జయనామ సంవత్సర పంచాంగము

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే

అబ్దాది కృత్య ఫలం

శ్లో॥ అబ్దాదౌ బంధు సంయుక్తో మంగళ స్నాన మాచరేత్
వస్త్రైరాభరణైర్దేహ మలంకృత్య తతశ్శుచి: ।
విఘ్నేశం భారతీం ఖేటాన్ దైవజ్ఞ మభిపూజ్యచ
సంవత్సరఫలం సమ్యక్శ్రుత్వా విప్రాన్ సమర్చయేత్ ॥

నింబకుసుమ భక్షణం ఫలం

శ్లో॥ యద్వర్షాదౌ నింబకుసుమం శర్కరామ్ల ఘృతైర్యుతం ।
భక్షితం పూర్వయామేచ తద్వర్షం సౌఖ్యదాయకమ్ ॥

పంచాంగ శ్రవణ ఫలం

శ్లో॥ శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం
గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యంనృణామ్ ॥
ఆయుర్వృద్ధి దముత్తమం శుభకరం సంతానం సంప్రత్పదం
నానా కర్మ సుసాధనం సముచితం పంచాంగమాకర్ణ్యతామ్

శ్లో॥ తిథేశ్చ శ్రీయమాప్నోతి వారాదాయుష్య వర్ధనమ్
నక్షత్రాద్ధరతేపాపం యోగాద్రోగ నివారణం
కరణాత్కార్య సిద్ధిస్యా త్పంచాంగ ఫలముత్తమమ్
కాలవిత్కర్మ కృద్ధీమాన్ దేవతాను గ్రహంలభేత్

యుగ ప్రమాణము

కలియుగ ప్రమాణము 4 లక్షల 32 వేల సంవత్సరములు

కలియుగ శతాబ్ధాః	5115	శ్రీఆదిశంకరాచార్యాబ్ధాః	2085
శాలివహన శకాబ్దాః	1936	శ్రీరామానుజాచార్యాబ్ధాః	997
విక్రమార్కశతాబ్దాః	2070	శ్రీమద్వాచార్యాబ్దాః	900
హూన శకాబ్దాః	2014-15	ప్రభవాది గతాబ్ధాః	27

జ్యోతిశాస్త్ర ప్రశంసా

జ్యోతిశాస్త్రం మహాపుణ్యం ప్రత్యక్షమపిగోపితమ్ ।
చంద్రార్కౌసాక్షిణౌతత్రశ్రౌతస్మార్తాది సాధనం ॥
స్కంధ త్రయాత్మకం శాస్త్ర మాద్యస్సిద్ధాంత సంజ్ఞికః ।
ద్వితీయోజాతక స్కంధస్తృతీయస్సంహితా హ్వయః ॥
అదికృత్య గ్రహరాదిజగతోయేన నిశ్చయః ।
తదంగముత్తమం విద్యాదుపాంగం శేషముచ్యతే ॥
వేదాస్తావద్యజ్ఞకర్మ పప్రుత్తాః యజ్ఞాః ప్రోక్తాస్తేతుకాలాత్రయేణ ।
శాస్త్రాదస్మాత్కాలబోధోయతస్స్వాద్వేదాఙ్గ త్వంజ్యోతిష్మోక్తమస్మాత్ ॥
శబ్దశాస్త్రం ముఖం జ్యోతిషం చక్షుషీశ్రోత్రయుగ్మం నిరుక్తం చ కల్పాః కరౌ
యాతుశిక్షాస్య వేదస్యసానాసికా పాదపద్మ ద్వయం ఛంద అద్వైర్బుధైః ॥
వేదచక్షుః కిలేదంజ్యోతిషం ముఖ్యతా చాంగమధ్యేస్య తేనోచ్యతే ।
సంయుతోపీతరైః కర్ణనాసాదిభిః ఛక్షుషాంగేనహీనో నకించిత్కరః ॥

దైవజ్ఞ లక్షణమ్

శ్లో॥ అద్వేషీ నిత్యసంతోషీ గణితాగమపారగః ।
ముహూర్త గుణదోషజ్ఞో వాగ్మీకుశలబుద్ధిమాన్ ॥
శ్లో॥ శాంతశ్చామృత వాక్సౌమ్యస్త్రికాలజ్ఞో జితేంద్రియః ।
నిత్యకర్మరతో యోవైసదైవజ్ఞః ప్రకీర్తితః ।
శ్లో॥ యస్తు సమ్యగ్విజానాతి హోరాగణితసంహితాః ।
అభ్యర్చ్యస్సనరేంద్రేణ స్వీకర్తవ్యో జయైషిణా ॥
శ్లో॥ నాసాంవత్సరికే దేశేవస్తవ్యం భూతిమిచ్ఛతా ।
చక్షుర్భూతోహియత్రైషుః పాపంతత్రనవిద్యతే ॥
శ్లో॥ తస్మాద్రాజ్ఞా ధిగంతవ్యో విద్వాన్ సావత్సారాగ్రణీ జయ ।
మాయుశ్శ్రియంభోగాన్యశశ్చసమభీప్సితా ॥
శ్లో॥ దశదినకృతదోషం హన్తి సిద్ధాంతవేత్తా త్రిదన జనితమం
హ్స్రంత్ర వేత్తాసరాణాం
శ్లో॥ కరణ భగణవేత్తా చైకరాత్రోత్థపాపం జనయతి బహుపాపం
వైవనక్షత్రసూచీ ॥

అథ వ్యవహారమాన నిరూపణమ్

అథాస్మిన్ దేశే లోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యాః వింధ్య స్యోత్తర దేశేషు బార్హస్పత్యమానాబ్దో గ్రాహ్యాః। చాంద్రమానవశాత్ అయం జయనామ సంవత్సరః బార్హస్పత్య మానవశాత్ అయం ప్లవంగః। గురూదయవశాత్ అయం పౌష్యాబ్దః। ఇత్యుచ్యతే – "యుగం భవేద్వత్సర పంచకేనయుగానిత దాదశ వర్ష షష్ట్యాం" ఇతి శ్రీ పాత్యద్యుక్తేః ప్రభవాది క్షయాంతేషు షష్టి సంవత్సరేషు పంచవత్సరాత్మకాని ద్వాదశయుగానిభవంతి అహిర్బుద్ధ్యదేవతాకంషష్ఠయుగం వర్తమానం అస్మిన్ యుగే 1.సంవత్సర 2.పరివత్సర 3.ఇదావత్సర 4.అనువత్సర 5.ఇద్వత్సరాణాంమధ్యే చంద్ర దేవతాకం ఇదావత్సరనామకః తృతీయః శ్రీ జయనామ సంవత్సరః అస్మిన్ సంవత్సరే వస్త్రదానంమహాఫలం "ఇదా పూర్వేచ వస్త్రాణాం దానం పూణ్ఁం మహాఫలం.

వర్ష లగ్నము



జగల్లగ్నము



సంవత్సర ఫలం

ఈ సంవత్సరం నాయకుల వలన ప్రజలు చిక్కులను ఎదుర్కొందురు. దేశమంతా అశాంతి వాతావరణము ఏర్పడును. పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడుతుంది. పోలీస్ రక్షణ రంగం అప్రమత్తతో వ్యవహరించవలసిన అవసరం ఉంది. రాజకీయ అనిశ్చితి ఏర్పడు అవకాశము కలదు. భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటాయి. హిందువులపై దాడులు జరగుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు సమన్వయముగా పనిచేయుటకు అనే సమస్యలు ఎదుర్కొంటాయి.

మీడియా రంగములలో భారీ స్కాములు జరుగుతాయి. తీవ్రవాదులదాడుల వలన దేశ ప్రధాన నగరములలో భారీ నష్టములు జరుగును. ప్రభుత్వం తగు జాగ్రత్త వహించవలెను. రెవిన్యూ, ఎక్సైజ్ శాఖలు సమర్ధవంతంగా పనిచేయుట కొంత మేలు కలిగించును. నిరుద్యోగ సమస్య పట్టిపీడుస్తుంది. విద్యుత్ కష్టాలు తప్పవు. పుణ్యక్షేత్రములలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయి. దొంగల వలన అధిక ఇబ్బందులు ఎదుర్కొనవలయును.

వైద్యరంగమున అభివృద్ధిని సాధిస్తారు. శాస్త్రజ్ఞులు ప్రయోగములు ద్వారా కొత్తవిషయములను కనుగొనెదరు. సాఫ్ట్‌వేర్ రంగమున ఆశించినంత అభివృద్ధి కనబడదు. సాంకేతికరంగంలో విప్లవాత్మకమైన మార్పులూ అభివృద్ధి చోటు చేసుకుంటాయి. భూకంపములు, ప్రకృతి వైపరీత్యములవలన ఆస్థి నష్టం, జన నష్టం కలుగుతుంది. బస్సు, రైలు, విమాన ప్రమాదములు తరుచుగా జరుగుచుండును. కానీ జన నష్టము తక్కువగా ఉండును.

మద్యం, మత్తుపదార్థముల వలన ప్రజలు అనేక కష్టములను ఎదుర్కొనెదరు. విద్యారంగంలో నూతన ఒరవడి, కొత్త విధానాలను ప్రవేశపెట్టుట జరుగును. స్త్రీలు విద్యలో ముందంజలో ఉండి, అభివృద్ధి పథంవైపు నడుస్తారు. చిన్న కంపెనీలు దివాళాతీస్తాయి. కొన్ని కంపెనీలు బోర్డు తిప్పివేయటం జరుగుతుంది. పశ్చిమ దేశాలలో ప్రకృతి వైపరీత్యాలు, ముష్కరుల దండయాత్రలు జరుగును. వ్యవసాయ దారులకు మంచి అవకాశం. పంటలకు ధరలు హెచ్చుగా ఉండును. అనుకూల వర్షము కలుగును. గృహ నిర్మాణరంగం ముందుకు సాగును. సినీపరిశ్రమ అనుకున్న అభివృద్ధిని సాధించలేదు. ఫ్యాన్సీ, వ్యాపార రంగములు, మిల్లర్స్ వ్యాపారులకు మంచి లాభములు కలుగును. న్యాయస్థానములలో కేసులు పెండింగ్‌లోనే ఉండును. ప్రజలకు న్యాయం జరుగుట తక్కువ. భూముల ధరలు పెరుగును. రిజిస్ట్రేషన్‌లు ధరలు పెరుగును. సముద్ర, నదీజలాల విషయములలో వివాదములు పెరుగును. వెండి, బంగారు ధరలు అందుబాటులోనే ఉంటాయి.

జయనామ సం॥ర ఫలం

శ్లో॥ యస్మిన్ జయాబ్దే విరలార్ఘ సస్యా బలాధికాగోఽజవృషాశ్చ నాగాః।
తధా ధరాధీశ మహారణైశ్చ సీదంతిగౌడాఃఖలు గుర్జరాశ్చ ॥

శ్లో॥ శైలోద్యానవనారామ ఫలైరతులితోమహీ ।
గీయతేవేణు వీణాద్యైర్జయాబ్దే కర్ణహార్యలమ్

జయనామ సం॥రము నందు ధాన్యాదులకు, పశువులు, గుఱ్ఱములు, గజములకు ధరలు పెరుగును. రాజులు పరస్పర జయకాంక్షచే యుద్ధము చేయుదురు. గౌడ దేశము, గుర్జర దేశములయందు ప్రజాక్షోభము కలుగును. యుద్ధ భయమేర్పడును.

పర్వతములయందు, పూలతోటలయందు విస్తారముగా పండ్లు పువ్వులు, మంచిగా ఫలించును. భూమి ప్రకాశించును. సంగీతనిపుణలచేత సన్నాయి, ఫిడేలు, వీణ, ఫ్లూట్, విశేషవాద్యముల వలన ఆనందము జయము కలిగియుండును.

రాజాధినవ నాయకులు

శుభులు - 5 పాపులు - 4

రాజు చంద్రుడు

శ్లో ॥ గోధూమ శాలీ క్షుమతీ ధరిత్రీయూపైర్విచిత్రా ధ్వరజేదనాదై:
విభాంతిగావ: పయసా విశిష్టా: దుగ్ధాబ్ధిజేవర్ష పతౌశశాంకె
గోధూమ శాలీ క్షుమతీ ధరిత్రీ। సస్యాంబుపూర్ణాధ్వర వేదనాదితా
విభంతిగావ: సుదుఘా: ప్రభూతా । స్సంవత్సర స్వాధిపతౌ శశాంకే
చంద్రుడు రాజైనందువలన భూమియందు గోధుమలు, వరి, చెరకు సమృద్ధిగా పండును. యజ్ఞ యాగములు అధికముగా జరుగును. యాగముల వలన వేద పారాయణ అధికముగా జరుగును. గోవులు ఎక్కువగా పాలు ఇచ్చును.

మంత్రి చంద్రుడు

సోమేప్రధానే2భ్యుదయం ప్రజంతి
ప్రజామహీశా బహుధా చ వృష్టి:
శాలీక్షు గోధూమ గవాం వివృద్ధి
ర్యజ్ఞ క్రియాయం నిరత్యాద్విజా:స్యు:

మంత్రి చంద్రుడగుటచే ప్రజాభ్యుదయము రాజకీయాభ్యుదయము రాజులకు అభివృద్ధి సువృష్టి కలుగును. పంటలు బాగుగా ఫలించి ఆహార ధాన్యముల కొరత తీరును. పశువులకు ధరలు పెరుగును. పాడి సమృద్ధిగా ఉండును. కిర్సనాయిల్, పెట్రోలు ధరలు తగ్గును. నూనె గింజలు, వెన్న, నెయ్యి, పంచదార, వెండి బంగారం ధరలు హెచ్చుగా ఉండును. ద్విజులు యజ్ఞ కార్యములు ధర్మకార్యములు చేయుదురు.

సేనాధిపతి - రవి

అన్యోన్యయుద్ధం ధరణీశ్వరాణా
మల్పాంబుదా వారి ధరాస్సవాతా:
రక్తాని సస్యాని ఫలంతి భూమౌ
సైన్యాధినాధే దివసేశ్వరస్య !

రవి సేనాధిపతి అగుటవలన ప్రభువులకు పరస్పర యుద్ధములు కలుగును.

మేఘములు గాలితో కూడినవై స్వల్పవృష్టిని కలిగించును. ఎర్రని ధాన్యములు, ఎర్రని భూములు బాగుగా పండును.

సస్యాధిపతి - బుధుడు

శ్లో॥ శశితనయే సస్యపతౌత్పరం
ధాన్యం ప్రభూతఫలదం
అనిలహతం సస్యచయం
త్వీతిమధ్యమ వృష్టి సంపన్నం

శ్లో॥ మధ్యవృష్టి: సస్యమల్పం
మేఘవాతేన పీడతా:
త్రాసస్సర్వ నరాణాం స్యా
ద్బుధే సస్యాధిపే సతి

బుధుడు సస్యాధిపతి యగుటచే పంటలకు గాలి వలన ఇబ్బందులు ఈతి బాధలు తెగుళ్ళు ఏర్పడును. అల్పవృష్టి కలుగును. అపరధాన్యములు బాగుగా ఫలించును. నెయ్యి, నూనె గింజలు, నూనెలు, రసాయనికపుటెరువులు, ప్రత్తి, కలప, దూది, నూలు వస్త్రములు నార, పసుపు కాగితము, పెసలు, వెన్న, వెండి, బంగారముధరలు హెచ్చుగా ఉండును. ప్రజలకు భీతి అధికముగా కల్గును. తెల్లని భూములు, తెల్లధాన్యములు కూడా బాగుగా ఫలించును.

ధాన్యాధిపతి - కుజుడు

శ్లో॥ ఫలంతి శూకధాన్యాని శింబి ధాన్యానియానిచ
రక్తభూమిస్సు ఫలితా భౌమే ధాన్యాధిపే సతి !

కుజుడు ధాన్యాధిపతి అయినందువలన ముళ్ళగల ధాన్యములు కందులు ఎర్రని ధాన్యములు, ఎర్రని భూములు ఫలించును. బొబ్బర్లు, మిర్చి, వేరుశనగ పంటలు లాభదాయకముగా ఉండును.

అర్ఘాధిపతి - రవి

శ్లో॥ అల్పవృష్టి రనర్ఘశ్చ క్షుద్భయం సమరాద్భయం
రక్తధాన్య వివృద్ధిశ్చ సూర్యేర్ఘాధిపతౌయది!

రవి అర్ఘాధిపతి అగుటవలన వర్షము తక్కువ, ధరలు హెచ్చు. ప్రజలకు ఆకలిబాధ, యుద్ధభయములు కలుగును. రాజకీయ ఒడిదుడుకులు, ఎర్రధాన్యములకు వృద్ధికలుగును. వెండి, బంగారము, ధరలు హెచ్చుగానే యుండును. వేరుశనగ కాయలు, నూనెలు, కొబ్బరి కాయలు, మిర్చి, మిరియాలు, వక్కలు, ఎర్రని రంగులు, నూలు వస్త్రములు, ఎర్రని ధాన్యములకు ధరలు హెచ్చు, రాజకీయ పరివర్తన జరిగే పరిస్థితులు కలవు.

మేఘాధిపతి - రవి

శ్లో॥ మహోద్భయం ఫలం స్వల్పం వర్షం స్యాత్ఖండశ:క్షితే
రక్తసస్యం సుఫలితం సూర్యేమేఘాధిపేసతి !

రవి మేఘాధిపతి అగుట వలన పంటలు తక్కువ, ఖండవృష్టి, అధిక

భయములు కలుగును. ఎర్రని, భూములు, ఎర్రని ధాన్యములు, బాగా పండును.

రసాధిపతి - శుక్ర

శ్లో।। సుగంధ వస్తూ నిసితే రసేశే
నిర్గంధ వస్తూ నిరసాదికాని
క్షౌరాణి సర్వాణిచ కందమూల
ఫలాని పుష్పాణి బహూనిచస్యుః

శుక్రుడు రసాధిపతి అయినందువలన, కుంకుమ పువ్వు, కర్పూరము, అగరువస్తువులు, చందనము, అత్తరు, సెంటు, పన్నీరు, మొ।। సుగంధ ద్రవ్యములు, పాదరసము వంటి నిర్గంధ వస్తువులు క్షారములు ఉప్పు, రసాయన పదార్థములు. పసుపు, బంగాళదుంపలు, కందమూలాదులు, పండ్లు, పుష్పములు, ఎక్కువగా ఫలించును. వీటి ధరలు తగ్గియుండును. ఉత్పత్తి పెరుగును.

నీరసాధిపతి - బుధుడు

శ్లో।। చిత్ర వస్త్రాదికం చైవ శంఖ చందన పూర్వకం
అర్ఘవృద్ధిః ప్రజాయేత నీరసేశో బుధోయది

బుధుడు నీరసాధిపతి అగుటవలన, అద్దకం వస్త్రములు, చిత్ర వస్త్రములు, శంఖములు, చందనము, సుగంధ ద్రవ్యములు ధరలు తగ్గి నిలకడగాయుండును.

రవి అర్ద్ర నక్షత్ర ప్రవేశఫలం

సుభిక్షము, పశునాశనం, అధికపంటలు పండును. యుద్ధములు ఏర్పడును. సస్యనాశనము, వ్యాధి భయములు కలుగును. కాని సౌఖ్యము, క్షేమములను కలిగియుందురు.

మేఘ నిర్ణయం ఈ సం।।రం వాయు నామకమేఘము

మేరోః వాయువ్యదిగ్భాగే మేఘోత్పత్తిః

శ్లో।। నైవాంబువృష్టిం కురుతే సురేశః
సమస్తధాన్యాంబరకణ్యనాశః
ధారాధరః స్యాద్యదివాయునామా
జనప్రజస్తర్హి విహీనధామా

శ్లో।। మహావాయు ప్రవర్తంతే మహాఘోరం మహాజలం
ఫలంతి సర్వధాన్యని వాయుమేఘ స్యలక్షణం

వాయు నామక మేఘము కనుక దేవేంద్రుడైనను సకాలములో వర్షమును కురిపింపజాలడు. వర్షాభావము ఏర్పడును. అతి వర్షములు కలుగుచుండును. సమస్తధాన్యములకు హాని ఏర్పడును. సస్యములు నశించును. ఆహార ధాన్యములు ప్రత్తి, దూది వస్త్రముల ధరలు పెరును, ప్రజలు ఎక్కువగాలులచే ఎక్కువ జలము వలనను ప్రమాదములు ఎదుర్కొనెదరు.

పశుపాలకాది నిర్ణయము పశుపాలకుడు - శ్రీకృష్ణుడు

శ్లో।। పశువృద్ధిః సుభిక్షంచ బహుసస్యార్ఘ సంపదః

సంపూర్ణం తృణవృష్టిశ్చ శ్రీకృష్ణే పశునాయకే

కృష్ణుడు పశుపాలకుడు అయినందువలన పశువులకు వృద్ధి, సుభిక్షము, పంటలు బాగుగా ఫలించుటచే ధాన్యాదుల ధరలు తగ్గును. పశువులకు గడ్డి, నీరు సమృద్ధిగా లభించును. ప్రజలకు, పాడి పంటల సమృద్ధి ధనధాన్యసంపత్తులు కలుగును.

గోష్టాప్రాపకుడు - గోష్టాబహిష్కర్తయ-యముడు

శ్లో॥ పశుపీడాల్పవృష్టిశ్చ స్వల్ప క్షీరం తథాగవాం
యమే గోష్ఠ ప్రాపకేతు బహిష్కారక ఏవచ

గోష్ఠ ప్రాపకుడు, బహిష్కర్త యముడైనందువలన పశువులకు రోగములు కలుగును. అల్పవృష్టి, పాలు తక్కువగా ఇచ్చును. పాడిపంటలు ధరలు తగ్గ అవకాశము కలదు.

వర్ష ప్రమాణం ఆఢకాది నిర్ణయం

శ్లో॥ శతయోజన విస్తీర్ణ మున్న తంతు శతద్వయం
ఆఢకస్య ప్రమాణంతు దేవ మానేన గణ్యతే
అష్టభాగా స్సముద్రేషు పర్వతేషు తథా నవ
త్రయోభాగా భువిప్రోక్తా స్త్వేవం వర్షతి చత్రిథా!

రాజు చంద్రుడగుటచే మూడు తూముల వర్షము సుభిక్ష క్షేమ ఆరోగ్యములు కలుగును. సముద్రమునందు ఎనిమిది భాగములు పర్వతమునందు తొమ్మిది భాగములు, భూమి యందు మూడు భాగముల వర్షము కలుగును.

గురూదయాబ్ద ఫలం

శ్లో॥ నివృత్త వైరాః క్షితిపాలకాస్స్యుః ప్రజానురక్తాధ్వరకర్మసక్తాః
పౌషే చ వర్షే ఖిలరోగపీడా తథాచ సర్వే సుఖమాప్నువంతి
శ్లో॥ జ్వరరోగక్షుధార్తాశ్చ నానాజన పదాః సదా
మహోర్వంతు త్రయోమాసా పౌషే స్వాస్థ్యం తథాపరమ్
శ్లో॥ శుభకృజ్జగతః పౌషో నివృత్తవైరాః పరస్పరం క్షితిపాః
ద్విత్రిగుణో ధాన్యార్ఘః పౌష్టిక కర్మ ప్రసిద్ధిశ్చ

పుష్యాబ్దమున రాజులు శత్రువులు లేనివారగుదురు. ప్రజానురంజక పరిపాలన సాగును. యాగములు అధికముగా ఆచరించెదరు. రోగబాధలు అధికము. ఆకలి బాధలు, ఆహార ధాన్యముల కొరత, ధరలు పెరుగుట యుండును. మూడు మాసముల తరువాత సుభిక్షము, క్షేమము కలిగి ఆరోగ్యవంతులై ఉందురు. రాజులు కలహమును మానెదరు. అభివృద్ధి దాయకమైన పనులు చేయుదురు. ధాన్యములకు రేట్లు అధికముగా ఉండును.

బార్హస్పత్యమానాబ్ధఫలము ప్లవంగ (బార్హస్పత్యమానపశాత్)

శ్లో॥ తుషధాన్యాని పీడ్యంతే గ్రీష్మే వర్షతి మాధవే
ప్లవంగే పీడితాః సర్వే సర్వద్వీపం సుమండలమ్
అబ్దే ప్లవంగే ప్రమదాజనాస్తు కుర్వంతి వైరం పురుషే ఘనిత్వం
ధరాధిపక్షోభవిఘుట్టితా భూస్తదాన సంపూర్ణ ఫల(ప్రదాయినీ

పొట్టు ధాన్యములు నశించును. వైశాఖమాసమునందు వడగాల్పులు అధికమగును. సమస్త ప్రపంచము పీడించ బడును. స్త్రీలు పురుషులతో నిత్యము కలహించుచుండెదరు. యుద్ధభయము కలుగును. రోగచోరాగ్ని భయములుండును. పంటలు మధ్యమ ఫలమును ఇచ్చును. చైత్రవైశాఖమాసములందు అతి వర్షములు. ఆషాడమున అల్పవృష్టి. భూకంపములు కలుగును. శ్రావణమునందు అధిక వర్షములు. భాద్రపదం సామాన్య వర్షము. ఆశ్వయుజమున రోగములు పెరుగును. రసవస్తువుల ధరలు అధికము. కార్తీకమాసమునందు సువృష్టి కలుగును. ఫాల్గుణమున భయోత్పాతములు కలుగును.

ప్రత్యబ్ద యోగ పంచక ఫలము

జ్యేష్ఠశుక్ల ప్రతిపద్యుక్త గురు వారఫలము :- జనులు సుభిక్షముగా ఆరోగ్యవంతులై ఉండెదరు. అనుకూల వర్షములు కలిగి సస్యములు వృద్ధి పొందును. సుఖవంతమైన జీవనము కలుగును.

ఆషాఢ శుక్ల పంచమీయుక్త బుధవారఫలం :- అనుకూల పరిణామములతో వృద్ధిని పొంది మంచి ఆరోగ్యవంతులై ఉండెదరు.

ఆషాఢ శుక్ల నవమీయుక్త చిత్తానక్షత్ర ఫలం :- పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆనందముగా ఉండెదరు.

ఆషాఢ బహుళ ద్వాదశీయుక్త రోహిణీనక్షత్ర ఫలం:- పంటలకు నాశనము కలుగును.

పుష్యబహుళ అమావాస్య మంగళవార ఫలం:- భయ భ్రాంతులు కలుగును.

దృగ్గణిత పంచాంగమే ప్రాచీనమైన పంచాంగం

పూర్వమునుండి వశిష్ఠాది మహామునులు వరాహమిహురుడు మొదలగు సమస్త ఋషి పుంగవులు దృగ్గణిత రీత్యా సాధించబడిన తిధి నక్షత్ర యోగకరణ, గ్రహణ గ్రహప్రవేశముల రీత్యాయజ్ఞయాగాది క్రతువులు, శుభముహూర్తాలు, ఆబ్దికాది శ్రాద్ధకర్మలు, నిత్య అనుష్టాన కర్మలు, చేసేవారని మన ధర్మశాస్త్రములు చెప్పబడుచున్నవి. ఈ జ్యోతిష్యశాస్త్రమునకు కంటికి కనబడుచున్న సూర్యచంద్రులు సాక్షీ భూతులగుచున్నారు. ఈ సూర్యగ్రహ స్ఫుటమును అనుసరించి దానికి బీజ సంస్కరణ చేయునదియే దృక్సిద్ధాంతమని పేరు. ఈ పంచాంగ భాగము ప్రత్యక్షమునకు, ఆగమమునకు, గోళమునకు, యుక్తికి అనుగుణముగా ఉన్నదియే ధర్మకర్మలను ఆచరించుటకు యోగ్యమైయుండును. ఆ కాలములో సూర్యసిద్ధాంత ప్రకారంగా చేసిన పంచాంగమే ఈ కాలములో దృక్సిద్ధాంత పంచాంగమేనని చెప్పుటలో సందేహం లేదు. 1957 నుంచి భారత ప్రభుత్వంవారు దృగ్గణితమును విశ్వసించి ప్రతి సంవత్సరం 14 భాషలలో (భారతీయ కాలమాన ప్రకారము I.S.T.) పంచాంగమును విడుదల చేయుచున్నారు. ఇందలి గ్రహస్థితులు తిధినక్షత్ర యోగకరణ సమయములన్నియు శాస్త్రప్రమాణమునకు ప్రత్యక్ష దర్శనమునకు ఖచ్చితంగా సరిపోవును. కనుక దృక్సిద్ధాంత పంచాంగమే ఆచరణీయము.

మకర సంక్రాంతి పురుష ఫలమ్

స్వస్తిశ్రీ జయనామ సంవత్సర పుష్య బహుళ నవమి బుధవారం స్వాతీ నక్షత్రయుక్త కర్కాటక లగ్నమునందు ది. 14-1-2015 రాత్రి గం. 7.28 నిలకు గ్రహరాజగు సూర్యభగవానుడు గరజికరణంలో మకరరాశిలోనికి ప్రవేశించును.

ఈ సంవత్సరం సంక్రాంతి పురుషునకు 'మందాకినీ'' అనుపేరు. పరిపాలకులకు అరిష్టము. కుంకుమ స్నానము చేయుటచే శుభము కలుగును. నీల వస్త్రమును ధరించుటచే ప్రజలకు మహా భయము కలుగును. లాక్షాగంధలేపనముచే దుష్ట స్త్రీలకు అశుభములు కలుగును. జపా పుష్పమును ధరించుటచే యుద్ధములు కలుగును. కలహములు పెరుగును. గోమేధిక ఆభరణము ధరించుటచే ఆందోళనలు పెరుగును. సీసపాత్రయందు అన్నము ఆహారముగా భుజించుటచే ఘర్షణలు పెరుగును. పాలు త్రాగుటచే కీర్తి నశించును. రేగిపండ్లు భుజించుటచే దొంగలకు భయము. జంతువులు సుఖప్రదముగా ఉండును. ఏనుగు వాహనము ఎక్కుట వలన పాలకులు పరస్పరము కలహములకు పాల్పడెదరు. కోదండమును ఆయుధముగా ధరించుటచే పాలకులకు నష్టము కలుగును. కాంచన ఛత్రధారణము వలన ఆరోగ్యము వృద్ధియగును. విస్మయ ముఖముగా ఉన్నందువలన అశుభములు కలుగును. ఆగ్నేయ దిక్కునకు ప్రయాణము చేయుటవలన ఆ దేశములకు కీడు కలుగును. సామాన్య వర్షపాతము కలుగును. జనులకు సుఖం, పశువులకు నష్టం. ధరలు పెరుగును. స్త్రీలకు అభివృద్ధి కలుగును.

సంక్రాంతి పుణ్య కాల నిర్ణయం

స్థిరరాశులగు, వృషభ, సింహ, వృశ్చిక, కుంభరాశులందలి రవి సంక్రమణములను, విష్ణు (హరి) పదపుణ్యకాలములు అందురు. ద్వి స్వభావ రాశులగు, మిథున, కన్య, ధనస్సు, మీన, సంక్రమణములను షడశీతి పుణ్యకాలము అందురు.

కర్కాటక సంక్రమణమును దక్షిణాయన పుణ్యకాలము అని, మకర సంక్రమణమును ఉత్తరాయణ పుణ్య కాలము అని అందురు. తుల, మేష, సంక్రమణములను విషువత్పుణ్యకాలము అందురు.

మకర, కర్కాటక సంక్రమణములు తప్ప మిగిలిన పది సంక్రమణములు, అర్ధరాత్రి కంటే ముందుగానే సంక్రమణమయిన, ఆరోజు మధ్యాహ్నము నుండి పుణ్యకాలము, అర్ధరాత్రి దాటిన తరువాత సంక్రమణ మయిన, మరుసటిరోజు ఉదయము నుండి మధ్యాహ్న పర్యంతం పుణ్యకాలము.

కర్కాటక సంక్రమణము సూర్యోదయమునకు ముందుగా జరిగితే పూర్వదినము పుణ్యప్రదం. సూర్యోదయమునకు ముందు మూడు ఘడియలు ప్రాతసంధ్య - ఈ సమయము నందు కర్కాటక సంక్రమణమైతే సూర్యోదయానంతరము పుణ్యకాలం.

అర్ధరాత్రియందుగాని అర్ధరాత్రి తర్వాతగాని దక్షిణాయన సంక్రమణమైనచో పూర్వదినమే గ్రాహ్యం.

మకరసంక్రమణము రాత్రియందు అయినచో పరదినము పుణ్యకాలము. సూర్యాస్తమయానంతరము 3 ఘడియలు సాయం సంధ్య ఆ సమయమునందు సంక్రమణమైనచో ఆ దినము ఉదయాది సాయంకాలము వరకు పుణ్యకాలము.

జయనామ సంవత్సర కార్తెలు ప్రవేశములు

కార్తెలు	వారం	తేదీ	సమయం	కార్తెలు	వారం	తేదీ	సమయం
అశ్వని	సోమ	14-04-2014	ఉ॥ 7.36	చిత్త	శుక్ర	10-10-2014	రా॥ 12.35
భరణి	ఆది	27-04-2014	రా॥ 11.27	స్వాతి	శుక్ర	24-10-2014	ఉ॥ 11.05
కృత్తిక	ఆది	11-05-2014	సా॥ 5.33	విశా	గురు	06-11-2014	రా॥ 7.15
రోహి	ఆది	25-05-2014	మ॥ 1.49	అనూ	బుధ	19-11-2014	రా॥ 1.20
మృగ	ఆది	08-06-2014	ఉ॥ 11.36	జ్యేష్ఠ	మంగళ	02-12-2014	రా.తె॥ 5.36
ఆరు	ఆది	22-06-2014	ఉ॥ 10.39	మూల	మంగళ	16-12-2014	ఉ॥ 8.42
పున	ఆది	06-07-2014	ఉ॥ 10.08	పూ॥ష	సోమ	29-12-2014	ఉ॥ 10.52
పుష్య	ఆది	20-07-2014	ఉ॥ 9.44	ఉ॥ష	ఆది	11-01-2015	మ॥ 12.56
ఆశ్లే	ఆది	03-08-2014	ఉ॥ 8.31	శ్రవణం	శని	24-01-2015	మ॥ 3.10
మఖ	ఆది	17-08-2014	ఉ॥ 6.15	ధనిష్ఠ	శుక్ర	06-02-2015	సా॥ 6.22
పుబ్బ	శని	30-08-2014	రా॥ 2.08	శతభి	గురు	19-02-2015	రా॥ 10.51
ఉత్త	శని	13-09-2014	రా॥ 8.05	పూ॥భా	బుధ	04-03-2015	రా.తె॥ 5.09
హస్త	శని	27-09-2014	ఉ॥ 11.31	ఉ॥భా	బుధ	18-03-2015	మ. 1.37
				రేవతి			

జయనామ సంవత్సర సూర్య సంక్రమణములు

మేష సంక్రమణం	14-04-2014	ఉ॥ 7.36
వృషభ	14-05-2014	రా.తె॥ 4.28
మిథున	15-06-2014	ఉ॥ 11.02
కర్కాటక	16-07-2014	రా॥ 9.53
	దక్షిణాయణ ప్రారంభం	
సింహ	17-08-2014	ఉ॥ 6.15
కన్య	17-09-2014	ఉ॥ 6.11
తుల	17-10-2014	సా॥ 6.10
వృశ్చిక	16-11-2014	సా॥ 6.01
ధనస్సు	16-12-2014	ఉ॥ 8.42
మకరం	14-01-2015	రా॥ 7.28
	ఉత్తరాయణ ప్రారంభం	
కుంభం	13-02-2015	ఉ॥ 8.27
మీనం	14-03-2015	రా.తె॥ 5.18

నామకరణ మాసనామములు

మాసము	మగశిశువు	ఆడశిశువు
చైత్రము	కృష్ణుఁ	భూమిఁ
వైశాఖము	అనంతఁ	కళ్యాణి
జ్యేష్ఠము	అచ్యుతఁ	సత్యభామా
ఆషాఢము	చక్రీ	పుణ్యవతీ
శ్రావణము	వైకుంఠఁ	రూపిణీ
భాద్రపదము	జనార్ధనఁ	ఇందుమతీ
ఆశ్వీయుజము	ఉపేంద్రఁ	చంద్రావతీ
కార్తీకము	యజ్ఞపురుషఁ	లక్ష్మీ
మార్గశిరము	వాసుదేవఁ	వాగ్దేవి
పౌష్యము	హరిఁ	పద్మావతి
మాఘము	గోవిందఁ	శ్రీదేవి
ఫాల్గుణము	పుండరీకాక్షఁ	సావిత్రీ

నక్షత్ర రీత్యా సంవత్సరఫలం

అశ్వని	పుష్యమీ	స్వాతి	అభిజిత్	–	రోగభయం
భరణి	ఆశ్లేష	విశాఖ	శ్రవణ	–	ఆయుర్వృద్ధి
కృత్తిక	మఖ	అనూరాధ	ధనిష్ఠ	–	ధనలాభం
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శతభిషం	–	మనస్థాపం
మృగశిర	ఉత్తర	మూల	పూ.భాద్ర	–	రాజపూజ్యం
ఆరుద్ర	హస్త	పూ.షాఢ	ఉ.భాద్ర	–	యుద్ధభయం
పునర్వసు	చిత్త	ఉ.షాఢ	రేవతి	–	అలంకార ప్రాప్తి

కర్తరి యందు చేయకూడని పనులు

చెట్లు నరుకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనములు వేయుట, భూమిని, త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షౌరము చేసికొనుట, తోటలు వేయుట, చెరువులు, బావులు త్రవ్వుట, క్రొత్తబండి నెక్కుట ఇట్టి కార్యములు చేయగూడదు.

కర్తరి యందు చేయదగిన కార్యములు

శ్లో॥ మౌంజీబంధే వివాహే చ ప్రవేశే యజ్ఞకర్మణి ।
భరణీ కృత్తికా చైవ న దోషా మంటపాదిషు ॥

ఉపనయనము, వివాహము, గృహప్రవేశము, యజ్ఞము, మంటపాదులు గట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును.

మౌఢ్యమందు చేయకూడని పనులు

గురు,శుక్రులలో నెవరైనను అస్తంగతుడగుచుండగా బావి, కొలను, చెరువ త్రవ్వుట, యాగము, గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకర్మలు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాస, అధిక మాసములయందు కూడా చేయగూడదు.

మౌఢ్యమందు చేయదగిన కార్యములు

ఆశ్లేష, జ్యేష్ఠ మూలాది గండ నక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్త వ్రతములు, ఉత్పాతదోషములు మొదలగువాని శాంతులకును, మాసప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గరు శుక్రమౌఢ్యములు దోషములు కానేరవు.

పుష్కర నిర్ణయం

పుష్కరం అంటే 12 సంవత్సరములు. ప్రతి 12 సం॥లకు ఒకసారి నిర్ణీత నదులకు నిర్ణీత రాశిలో గురుడు ప్రవేశించునది మొదలు మొదటి 12 రోజులు ఆది పుష్కరములని, ఆ రాశినుండి ఇంకొక రాశిలో ప్రవేశించే ముందు 12 రోజులు అంత్య పుష్కరములని జరుగును. ఈ సంవత్సరం 19-06-2014 ఉ॥ 8.47ని॥లకు బృహస్పతి కర్కాటక రాశి ప్రవేశం జరుగును ఆ శుభముహూర్తమున సార్ధ త్రికోటితీర్థరాజ సహిత యమునానది పుష్కరములు ప్రారంభమగును.

మౌఢ్యమి వివరణ

శుక్ర మౌఢ్యమి : 18.09.2014 భాద్రపద బహుళ దశమి గురువారం ప్రాగస్తమయం పొంది 04-12-2014 మార్గశిర శుద్ధ త్రయోదశి గురువారం పశ్చాదుదయం కలుగును.

గురు మౌఢ్యమి : 10.07.2014 ఆషాఢ శుద్ధ త్రయోదశి గురువారం పశ్చాదస్తమయం పొంది 08-08-2014 శ్రావణ శుద్ధ ద్వాదశి శుక్రవారం ప్రాగుదయం కలుగును.

కర్తరీ నిర్ణయం

వాస్తు కర్తరి : 04.05.2014 భరణి 3 పా. రా॥ 8.12ని॥లకు ప్రవేశం. (డొల్లు కర్తరీ ప్రారంభం)

అగ్ని కర్తరి : 11.05.2014 కృత్తిక 1 పా. సా॥ 5.33ని॥లకు ప్రవేశం. (నిజ కర్తరీ ప్రారంభం)

కర్తరి త్యాగం : 28.05.2014 రోహిణి 2పా. రా.తె.॥ 1.07ని॥లకు కర్తరి ముగియును.

గ్రహ	వక్ర		ఋజు	గతులు
బుధ	07.06.2014	సా. 6.03	01.07.2014	సా. 6.43
బుధ	04.10.2014	రా. 11.9	25.10.2014	రా. 1.13
బుధ	21.01.2015	రా. 8.57	11.02.2015	రా. 8.53

గ్రహ	వక్ర		ఋజు	గతులు
కుజ			20.05.2014	ఉ. 6.44
గురు	09.12.2014	ఉ. 5.45		
శని			20.07.2014	రా. 8.33
శని	14.03.2015	రా.తె. 2.56		

రాశులు	లగ్నప్రమాణం	పుష్కరం	వర్గోత్త	శుభాంశ
మేషం	1.45	1.14	0.06	1.40
వృషభం	2.01	0.56	1.00	1.54
మిథునం	2.12	1.46	2.04	0.07
కర్కాటకం	2.11	0.31	0.07	1.21
సింహం	2.07	1.29	1.03	1.48
కన్య	2.04	0.58	1.59	0.19
తుల	2.09	1.45	0.07	2.05
వృశ్చికం	2.13	0.31	1.07	1.22
ధనస్సు	2.08	1.29	1.59	0.50
మకరం	1.53	0.52	0.06	0.31
కుంభం	1.40	1.19	0.49	0.06
మీనం	1.38	0.23	1.26	0.59

వర్ష ధాన్య ప్రమాణములు వింశోపకములు

వర్షాదులు	
వర్షం	-15
ధాన్యం	-9
శీతం	-7
తృణం	-7
ఉష్ణం	-17
మారుతం	-13
ప్రజావృద్ధి	-15
తన్నాశం	-15
రాజవిద్వరం	-11
ఉగ్రం	-5
పుణ్యం	-5
పాపం	-5
వ్యాధాదులు	
వ్యాధి	-19
ఉపశమనం	-19
ఆచారం	-7
అనాచారం	-5
జన్మ	-19
మరణం	-19
దేశోపద్రవం	-7
చోరభయం	-11
తన్నాశం	-17
మృగోపద్రవం	-5
ముగక్షయం	-11
కీటకభయం	-3
తన్నాశం	-17
మూషిక	-3
తన్నాశం	-13
సర్పోపద్రవం	-15
తన్నాశం	-9
కామం	-13
లోభం	-11
మోహం	-3
మదం	-7
మాత్సర్యం	-7
సుఖం	-9
దుఃఖం	-13
భోగం	-9
విదంబం	-7
మనోవేదన	-9
ద్వేషం	-9
ప్రతిష్ఠ	-7
అప్రతిష్ఠ	-9
ద్యూతం	-15
మత్తత	-9
పురుష	-19
స్త్రీ ఉత్పత్తి	-11
ధాతు	-19
భయం	-9
శౌర్యం	-15
దుష్టనిగ్రహ	-9
శిష్టపాలన	-7
సత్యం	-11
అసత్యం	-15
విశ్వాసం	-19
అవిశ్వాసం	-5
దయ	-7
నిర్దయ	-9
న్యాయం	-11
అన్యాయం	-13
సస్యాదులు	
సస్యవృద్ధి	-6
తన్నాశం	-7
పశువృద్ధి	-7
తన్నాశం	-5
సుఖవృద్ధి	-7
తన్నాశం	-7
ధూమ్రకీట	-8
తన్నాశం	-8
క్షుధాదులు	
క్షుధా	-5
తృష్ణ	-1
నిద్ర	-3
ఆలస్యం	-5
ఉద్యోగం	-11
శాంతం	-13
క్రోధం	-11
లోభం	-3
మిత్రభేదం	-1
మిత్రత్వం	-13
రసనివృత్తి	-7
ఫల నిష్పత్తి	-11
జ్ఞానాదులు	
జ్ఞానం	-5
అజ్ఞానం	-11
కపటం	-3
నిష్కపటం	-13
ధార్మికం	-17
అధార్మికం	-3
గోమయాదులు	
గోఉత్పత్తి	-10
తన్నాశం	-10
సస్యకీటక	-10
తన్నాశం	-4
శబభవృద్ధి	-1
తన్నాశం	-1
మశకవృద్ధి	-1
తన్నాశం	-7
వృశ్చిక వృద్ధి	-10
తన్నాశం	-10
వ్యాఘ్రవృద్ధి	-13
తన్నాశం	-10
పక్ష్యాదులు	
పక్షివృద్ధి	-2
తన్నాశం	-5
ధేనువృద్ధి	-4
తన్నాశం	-4
మహిషవృద్ధి	-3
తన్నాశం	-2
మృగవృద్ధి	-2
తన్నాశం	-5
ఛాగవృద్ధి	-5
అశ్వవృద్ధి	-2
తన్నాశం	-4
గజవృద్ధి	-4
తన్నాశం	-2
ఉష్ణవృద్ధి	-2
తన్నాశం	-3
విప్రవృద్ధి	-3
తన్నాశం	-4
క్షత్రియవృద్ధి	-3
తన్నాశం	-1
వైశ్యవృద్ధి	-4
తన్నాశం	-4
శూద్రవృద్ధి	-1
తన్నాశం	-5
మ్లేచ్ఛవృద్ధి	-3
తన్నాశం	-4
సంకర	-4
తన్నాశం	-3
వజ్రవృద్ధి	-1
తన్నాశం	-3
మరకతం	-5
మాణిక్యం	-2
వజ్రం	-3
వైఢూర్యం	-4
గోమేధికం	-5
పుష్యరాగం	-1
ఇంద్రనీలం	-1
ప్రవాళ	-1
మౌక్తికం	-1
ఇతర రత్నం	-1
సువర్ణాదులు	
సువర్ణం	-10
రజితం	-4
తామ్ర	-2
కాంస్య	-2
లోహం	-12
అయం	-8
త్రపు	-10
సీసం	-10
రసవృద్ధి	-6
ధాన్యాదులు	
ప్రీహివృద్ధి	-2
శాలి	-6
కుకుక్ష	-10
తిలా	-2
మాష	-8
ముద్గ	-2
సర్షప	-16
చణక	-8
ఆధక	-10
గోధుమ	-16
క్రోదవ	-2
ప్రియంగు	-6
యవ	-14
శ్యామ	-16
రాజమాష	-12
నీవార	-2
సింబి ధాన్య	-2
వనస్పతాదులు	
పనసవృద్ధి	-13
నారికేళ	-7
మాతులుంగ	-22
జంబీర	-4
కర్జూర	-10
రంభ	-19
చూత	-7
కపిత్త	-7
తింత్రిణి	-1
ధాత్రి	-1
వృక్షాదులు	
అతివృష్టి	-3
అనావృష్టి	-13
మూషికవృద్ధి	-3
శలభ వృద్ధి	-3
శుఖవృద్ధి	-11
స్వచక్ర	-3
పరచక్ర	-3
స్వప్నాదులు	
స్వప్నం	-10
సుషుక్తి	-4
జాగ్రత	-2
త్రిశూన్య	-2
క్రోధ	-12
సంగమ	-8
జ్ఞానం	-10
అజ్ఞానం	-10
భుక్తి	-6
ధాన్యం	-6
అండజాదులు	
అండజ	-15
శ్వేదజ	-7
ఉద్భిజ	-17
జరాయుజ	-15
స్థావర	-8
జంగమ	-5
విద్యుదాదులు	
విద్యుత్	-0
శిలాపాత	-5
గర్జిత	-0

జయనామ సంవత్సర 2014-15 గ్రహచారములు

తేది	రచిచారః	గం॥ ని॥
ఏప్రి 14	మేషం	ఉ॥7.36
మే 14	వృషభం	రా. తె॥4.28
జూన్ 15	మిథునం	ఉ. 11.02
జూలై 16	కర్కాటకం	రా. 9.53
ఆగష్టు 17	సింహం	ఉ. 6.15
సెప్టెం 17	కన్యా	ఉ. 6.11
అక్టో 17	తుల	సా. 6.10
నవం 16	వృశ్చికం	సా. 6.01
డిసెం 16	ధనస్సు	ఉ. 8.42
జన 14	మకరం	రా. 7.28
ఫిబ్ర 13	కుంభం	ఉ. 8.27
మార్చి 14	మీనం	రా.తె. 5.18

తేది	బుధచారః	గం॥ ని॥
ఏప్రి 20	మేషం	సా. 5.38
మే 4	వృషభం	రా. 11.06
మే 22	మిథునం	రా. 2.23
జూలై 28	కర్కాటకం	రా.తె. 5.39
ఆగష్టు 12	సింహం	రా. 9.04
ఆగష్టు 29	కన్య	మ. 3.39
సెప్టెం 20	తుల	రా. 2.13
నవం 24	వృశ్చికం	మ. 1.57
డిసెం 13	ధనస్సు	మ. 3.10
జనవరి 1	మకరం	ఉ. 11.44
మార్చి 9	కుంభం	ఉ. 6.31

తేది	శుక్రచారః	గం॥ ని॥
మార్చి 31	కుంభం	ఉ. 10.04
ఏప్రి 24	మీనం	రా. 12.40
మే 23	మేషం	రా.తె. 4.59
జూన్ 18	వృషభం	సా. 5.58
జూలై 13	మిథునం	రా. 9.12
ఆగష్టు 7	కర్కాటకం	సా. 4.05
ఆగష్టు 31	సింహం	రా.తె. 3.14
సెప్టెం 27	కన్య	ఉ. 8.03
అక్టో 19	తుల	ఉ. 8.38
నవం 12	వృశ్చికం	ఉ. 7.30
డిసెం 05	ధనస్సు	రా.తె. 4.43

డిసెం 29	మకరం	రా. 2.40
జనవరి 22	కుంభం	రా. 2.19
ఫిబ్ర 15	మీనం	రా.తె. 6.11
మార్చి 12	మేషం	సా. 6.08

తేది	కుజచారః	గం॥ ని॥
జూలై 14	తుల	ఉ. 8.45
సెప్టెం 4	వృశ్చికం	రా. 2.33
అక్టో 18	ధనస్సు	మ. 1.49
నవం 27	మకరం	మ. 12.58
జనవరి 4	కుంభం	రా. 1.59
ఫిబ్ర 12	మీనం	మ. 1.13

తేది	గురుచారః	గం॥ ని॥
జూన్ 19	కర్కాటకం	ఉ. 8.47

తేది	శనిచారః	గం॥ ని॥
నవం 02	వృశ్చికం	రా. 8.54

తేది	రాహుచారః	గం॥ ని॥
జూలై 12	కన్య	రా. 8.42

తేది	కేతుచారః	గం॥ ని॥
జూలై 12	మీనం	రా. 8.42

మేషరాశి

అశ్వని 1,2,3,4 పాదములు
భరణి 1,2,3,4 పా॥
కృత్తిక 1 పా॥

ఆదాయం-14 వ్యయం-2
రాజపూజ్యం-4 అవమానం-5

సంవత్సరాది నుండి గురుడు 19-06-2014 వరకు తృతీయమున తదుపరి చతుర్థమున వత్సరాంత పర్యంతము వుండును. శని సప్తమమున 3-11-2014 వరకు తదుపరి అష్టమమున వత్సరాంత పర్యంతము ఉండును. రాహు, కేతువులు 13-7-2014 వరకు 7, 1 స్థానములయందు తదుపరి 6, 12 స్థానములయందు సంచరించును. ఈ రాశివారికి సంవత్సర మధ్యమము నుండి అష్టమశని జరుగును.

ఈరాశి స్త్రీ, పురుషులు

ఉన్నత ఆశయములతో ప్రయత్నములు ప్రారంభించెదరు.క్రొత్త నిర్ణయములు తీసుకోవడం ద్వారా ఆదాయ మార్గములు ఏర్పడి ధనార్జన కలుగును. కొన్ని సమయములందు కలసిరాక ధననష్టములు కలుగును. ఖర్చు అధికముగా ఉన్నా, ధైర్యంతో ముందుకు సాగుతారు. కోర్టు వ్యవహారములు అనుకూలించును. శత్రు కార్యములందు విజయమును సాధించెదరు. ఉద్యోగులకు కోరిన ప్రాంతములకు బదలీ అగు అవకాశముకలదు కాని ఉద్యోగ నిర్వహణయందు తగు జాగ్రత్తలు పాటించుట మంచిది. క్రొత్త బాధ్యతలు స్వీకరించుట విరామం లేకుండా పని చేయుట ద్వారా ఆరోగ్య విషయమున ఇబ్బందులు కలుగును. సోదర వర్గమువారి సహకారము అంతంత మాత్రముగానే ఉండును. గృహములో మార్పులు ఏర్పడును. గతములో రావలసిన మొండి బాకీలు వసూలు అగును. స్థిర, చరాస్థులు ఏర్పరుచుకొనెదరు. విదేశీ ప్రయాణయోగము. వ్యవసాయదారులకు ఆశించిన ఫలితములు అందవు. మెట్ట, మాగాణి భూములలో రెండూ పంటలు ఆశాజనకంగా ఉండును. విద్యార్థులు నిద్రాభంగము మాని మంచి ప్రయత్నముచేయుట ద్వారా ఉత్తీర్ణతలు సాధించగలరు. వైద్యులకు పదోన్నతి గౌరవములు కలుగును. శాస్త్రవేత్తలకు ప్రోత్సాహం, గుర్తింపు లభిస్తాయి. వ్యాపారస్తులకు శ్రమచేత ధనము కలుగును. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర, మద్యం, వ్యాపారులకు మంచి ధనలాభం కలుగును. కుటుంబమునందు భార్య సహకారముతో ధనలాభము ఆనందములు. శుభకార్యక్రమములు నిర్వహించుట జరుగును. పుణ్యక్షేత్ర సందర్శనం కలుగును. సినీ కళాకారులకు కష్టమునకు తగిన ప్రతిఫలం అందును. ఇంజనీర్లు, లాయర్లకు మంచి అభివృద్ధి. రాజకీయ నాయకులకు ప్రజలలో వ్యతిరేకత ఏర్పడును కాని ఉన్నత లక్ష్యముతో వారికిచ్చిన వాగ్దానములు నెరవేర్చుకొందురు. షేర్ మార్కెట్ రంగం వారికి ఆశించిన లాభములు చేకూరవు. ఒడి దుడుకులతో సాగును. విరోధులవలన ఇబ్బందులు. అప్పులు చేయవలసి రావటం జరుగును. కుటుంబ సభ్యుల ఏకీభావంతో భూ, గృహ లాభములు కలుగును.

వృషభరాశి

కృత్తిక 2,3,4, పాదములు
రోహిణి 1,2,3,4 పా॥
మృగశిర 1,2 పా॥

ఆదాయం-8 వ్యయం-11
రాజపూజ్యం-7 అవమానం-5

సంవత్సరాది నుండి గురుడు 19-06-2014 వరకు ద్వితీయమును తదుపరి తృతీయమున వత్సరాంత పర్యంతము సంచరించును. శని ఆరింట 3-11-2014 వరకు తదుపరి సప్తమమున వత్సరాంత పర్యంతము రాహు, కేతువులు 13-7-2014 వరకు 6, 12 స్థానములయందు తదుపరి 5, 1 స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులు అవకాశాలను సద్వినియోగం చేసుకోగలరు. ఇబ్బందులనుండి తప్పించుకోగలుగుతారు. ఆత్మీయుల సలహాలను పాటించడం ద్వారా లాభాలను పొందగలరు. ఆశించిన పనులు సక్రమముగా నెరవేరును. ఉన్నత స్థాయి కలిగిన వ్యక్తుల పరిచయములు వలన లాభదాయకముగా ఉండును. వృత్తి, ఉద్యోగాలలో అనుకోని మార్పులు సంభవించను. ఉద్యోగ ఒత్తిడి కలిగినా అధికారులతో మెప్పు పొందెదరు. అవసరములకు సరిపడా ఆదాయమును సంపాదించగలరు. ప్రయాణములయందు జాగ్రత్త అవసరము. విద్యార్థులకు విద్యాభ్యాసం కఠినంగా ఉన్నా విపరీత శ్రమచేత ఉత్తీర్ణత పొందెదరు. విలాస వస్తువులకు ధనము అనవసరముగా ఖర్చు చేస్తారు. నోటి దురుసుతనం వలన ఇబ్బందులు ఎదుర్కొనెదరు. చంచల స్వభావం, మానసిక చింత, భయం, అనారోగ్యములు కలుగును. వ్యవహార వృత్తి విషయాలలో ఆచితూచి వ్యవహరించటం మంచిది. కోర్టు సమస్యలు ఆదాయ, వ్యయ సమస్యలు కలుగును. గృహ సంబంధ వ్యవహారములు అనుకూలముగా ఉండును విలువైన ఆభరణములు కొనుగోలు చేసెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలూ కలిసి వచ్చి లాభములు కలుగును. కాంట్రాక్టర్‌లు, ఫైనాన్స్ వ్యాపారులకు అభివృద్ధి, ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర, మద్యం వ్యాపారులకు అనుకూల లాభములు కలుగును. కాని పై అధికారుల వలన ఇబ్బందులు ఏర్పడును. తలపెట్టిన వ్యవహారములలో విజయం సాధించెదరు. గృహములలో ఆటంకములను అధిగమించి శుభకార్యములను చేసెదరు. దేవతా సందర్శన, పుణ్య నదీ తీర్థస్నానం లభించును. జాయింటు వ్యాపారములలో తగుజాగ్రత్త అవసరం. భూమి కొనుట, స్థిరాస్థుల ఏర్పాటు తలవని తలంపుగా జరుగును. నిరుద్యోగులకు ఉద్యోగం లభించును. డాక్టర్లు, లాయర్లకు కీర్తి భంగము కలుగును. బంధువులతో స్వల్ప వివాదములు, అనారోగ్యము, స్నేహితులతో అభిప్రాయ బేధములు ఏర్పడుతాయి.

భార్యాభర్తల మధ్య అవగాహనా లోపంతో మనస్థిమితం తగ్గుతుంది. రాజకీయ నాయకులకు ఉన్నతమైన కాలము, కీర్తి ప్రతిష్ఠలు కలుగును. చిన్ని ఉద్యోగులకు సమస్యలు, సినీ కళాకారులు, చేతివృత్తుల వారికి మిశ్రమ లాభములు. ద్వితీయార్ధంలో వస్త్రాభరణ ప్రాప్తి. గృహయోగము కలుగును. ఆర్థిక సమస్యలకు పరిష్కారం లభించును.

మిథునరాశి

మృగశిర 3,4, పాదములు
ఆరుద్ర1,2,3, పా॥
పునర్వసు 1,2,3 పా॥

ఆదాయం-11 వ్యయం-8
రాజపూజ్యం-3 అవమానం-1

సంవత్సరాదినుండి గురుడు, లగ్నమున 19-6-2014 వరకు తదుపరి ద్వితీయమున వత్సరాంత పర్యంతము, శని పంచమమున 3-11-2014 వరకు తదుపరి ఆరవ స్థానమున వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు. 13-7-2014 వరకు 5, 11 స్థానములయందు తదుపరి 4, 10 స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులు ఆదాయం పెరిగి తగిన వసతులు సమకూర్చుకుంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం పొందగలరు. భాగస్వాములతో కలహం కలుగవచ్చు. కుటుంబ వ్యక్తుల పట్ల బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించెదరు. గృహములో మార్పులు జరుగును. భార్యా భర్తలమధ్య అవగాహన వలన కుటుంబ సౌఖ్యంపెరుగును. స్నేహితుల సహాయ సహకారములు లభించును. గత సంవత్సరం ఆగిపోయిన పనులు పూర్తి అగును. గృహమునందు శుభకార్యముల కొరకు ధనము వెచ్చించెదరు. పుత్ర పౌత్రాభి వృద్ధి కలుగును. వ్యవహారములలో చిక్కులు పెరిగి కోర్టు పనులు వెనుకంజ వేయును. ప్రయత్నలోపం లేకుండా కష్టపడిన యెడల వ్యవహార జయంకలుగు అవకాశము కలదు. ఆర్థిక భూసంబంధ లావాదేవీలు సానుకూలంగా ఉంటాయి. బంగారు వ్యాపారస్థులకు మేలు అయిన కాలం, విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత కలుగును. వ్యవసాయ దారులకు లాభసాటికాలం. మంచి అవకాశములతో ధనార్జన చేసెదరు. ఉద్యోగులకు ప్రమోషన్లు , ఆర్థికాభివృద్ధి కలుగును. విదేశీ ప్రయాణములు, విదేశీ ఉద్యోగములు కలుగును. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు కలవు. ఆర్థికమైన ఒత్తిళ్లకు లోనవుతారు. ప్రయాణ జాగ్రత్తలు అవసరం. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. పుణ్యక్షేత్ర సందర్శనం, దూర ప్రాంతములను సందర్శించుట జరుగును. ఫైనాన్స్ వ్యాపారులు ఆచితూచి వ్యవహరించవలెను. సినీ కళాకారులకు మంచి ఆదరణ ఉంటుంది. షేర్ మార్కెట్ వారికి ఆకస్మిక ధనలాభం కలుగును. వైజ్ఞానిక, ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు సామాన్య లాభములు కలుగును. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర, మద్యం వ్యాపారులకు తగుమాత్ర లాభాలు. అధికారుల ఆకస్మిక తనిఖీలు కలుగును. సకాలంలో భూ, గృహ, స్థిరాస్థులను ఏర్పరుచుకొనెదరు. సామాజిక కార్యక్రమములను నిర్వహించెదరు. రాజకీయ నాయకులకు భవిష్య ప్రణాళిక అవసరము పదవీత్యాగము చేయవలసి వచ్చును. దాన ధర్మాదులు చేయుట ద్వారా కీర్తి ప్రతిష్టలు గడించెదరు. అంతర్గత వ్యవహారాలను పక్కనబెట్టి అందరినీ కలుపుకుపోగలుగుతారు. కార్యములన్నింటిని పట్టుదలతో సాధిస్తారు. వైద్య రంగములో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయి. సమర్థతకు గుర్తింపు కృషికి తగినంత ఫలితం లభిస్తుంది.

కర్కాటకరాశి

పునర్వసు 4 పాదములు
పుష్యమి 1,2,3,4 పా॥
ఆశ్లేష 1,2,3,4 పా॥

ఆదాయం-5 వ్యయం-8
రాజపూజ్యం-6 అవమానం-1

సంవత్సరాది నుండి గురుడు 19-06-2014 వరకు 12వ స్థానమునందు తదుపరి లగ్నమున వత్సరాంత పర్యంతము, శని చతుర్దమున 3-11-2014 వరకు తదుపరి పంచమమున వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 4, 10 స్థానములయందు తదుపరి 3,9 స్థానములయందు సంచరించును. సంవత్సర మధ్యవరకు అర్ధాష్టమ శని.

ఈ రాశి స్త్రీ పురుషులకు ఆరోగ్యమునందు జాగ్రత్త అవసరము. సమస్యలతో జీవనం సాగును. ఉద్యోగ ప్రయత్న కార్యములు విజయవంతం అగును. స్త్రీ సంతానాభివృద్ధి కలుగును. ఆకస్మిక ప్రయాణములు, శారీరక ఇబ్బందులు కలుగును. శక్తికి మించిన కార్యములు అందరికన్నా ముందుండి సాధించి ప్రత్యేకతను పొందుతారు. భార్యా, భర్తల మధ్య అవగాహనతో, గృహనిర్మాణము, బంగారం, వెండి, స్థిరాస్తుల ఏర్పాటు జరుగును. జాయింటు తగాదాలు ఏర్పడును. బంధువుల సహాయం, గృహంలో శుభకార్యములు జరుగును. విద్యార్థులకు, పరీక్షాకాలముగా ఉండును. గట్టి ప్రయత్నము చేసిన యెడల ఉత్తీర్ణత పొందగలరు. వాహన సౌఖ్యం, సంఘములో పేరు, పెద్దలతో పరిచయములు ఏర్పడును. ఉద్యోగస్థులకు ఆకస్మిక బదిలీలు, దూరప్రాంతమునందు ఉద్యోగ నిర్వహణ చేయవలసి వచ్చును. ఉద్యోగమునందు ధనాదాయం, స్నేహితుల సహకారం, ఆరోగ్యమునందు స్వల్ప తేడా కలుగును. ముఖ్య విషయాలలో సొంత ఆలోచనలు శ్రేయోదాయకం. వ్యాపారస్థులకు భాగస్వాములతో మనస్పర్థలు, ఇబ్బందులు కలుగును, కాని వ్యాపారం మంచి లాభాలతోనే సాగును. బ్యాంక్ ఋణములు కలిగి తద్వారా భూ సంబంధ లావాదేవీలు సాగించెదరు. మార్కెటింగ్ పర్యాటకరంగాల వారికి పదోన్నతి కలుగుతుంది. నిరుద్యోగులకు ఇబ్బందికరమైన సమయం. ఫైనాన్స్ వ్యాపారులకు విజయవంతమైన కాలం. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర, మద్యం వ్యాపారులకు ఆర్థికలాభం, బంధు సహాయంతో వ్యవహార జయం కలుగును. రాజకీయ నాయకులకు పదవీ ఉన్నతి ప్రజలలో కీర్తి ప్రతిష్ఠలు కలుగును. స్థాన చలనములు, కలహములు, మిత్రవిరోధము మనో విచారములు కలుగును. ఆరోగ్యపరమైన శ్రద్ధ వలన మంచి ఆరోగ్యము కలుగును. అకాల భోజనం, నిద్రలేమితనం నుండి రక్షణ పొందుతారు. వివిధ రంగాలలో లక్ష్యాలను సాధించి కీర్తి గడిస్తారు. నూతన వస్త్ర వాహన కొనుగోలు, కుటుంబ సౌఖ్యం, మానసిక ప్రశాంతత కలుగును. పుణ్యక్షేత్ర సందర్శనం, తీర్థస్నానం, దైవదర్శనంతో కార్యలాభం, సినీపరిశ్రమలో ఒడిదుడుకులు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఇతర రంగాలవారికి నూతన ఉత్సాహంతో అభివృద్ధి కలుగును. ధనాదాయం మెండుగా ఉండును. ప్రయత్న పూర్వక విరోధములకు దూరంగా ఉండవలెను.

సింహరాశి

మఖ 1,2,3,4, పాదములు
పుబ్బ1,2,3,4 పా॥
ఉత్తర 1 పా॥

ఆదాయం-8 వ్యయం-2
రాజపూజ్యం-2 అవమానం-4

సంవత్సరాది నుండి గురుడు 19-06-2014 వరకు ఏకాదశంలో తదుపరి ద్వాదశంలో వత్సరాంత పర్యంతము శని తృతీయమున 3-11-2014 వరకు తదుపరి చతుర్థమున వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు. 3-9 స్థానములయందు తదుపరి 2, 8 స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషులు ఆత్మబలంతో ముందుకు సాగుతారు. ఏ పనికైనా తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధిని సాధించి విశేష ధనాదాయమును పొందుతారు. పిత్రార్జితము కలసివచ్చును. నీచజన సహవాసముల వలన ఇబ్బందులు కలుగును. సోదరవర్గము వారితో విభేదాలు, అధికారులతో మనస్పర్థలు వంటి ఆందోళనలతో శిరోవేదనము కలుగును. ఆకస్మిక ధన లాభములు కలిగి మానసిక ఆనందమును పొందెదరు. విదేశీ, కోర్టు వ్యవహారములలో జయం కలుగును. సంతానము అభివృద్ధిపథంలో ఉందురు. జీవిత భాగస్వామితో సఖ్యత తక్కువ. విద్యార్థులకు శ్రమతో కూడిన విద్య అవసరము. విదేశీ విద్యావకాశములు కలుగును. ఉన్నత విద్యయందు శ్రద్ధ, మెళుకువ కావలెను. వాహన సౌఖ్యం కలుగును. వాహన విషయమున జాగ్రత్త అవసరము. ప్రైవేటు ఉద్యోగులు కొత్త ప్రదేశమున ప్రయత్నం చేసుకోవలసి వచ్చును. అకాలభోజనముచే ఆరోగ్యములోపించును. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, అవార్డులు లభించును. గృహనిర్మాణయోగం కలదు. వ్యవసాయదారులకు రెండు పంటలలో మంచి ధనలాభం కలుగును. మహిళలపై అరాచకములు పెరుగును. వ్యాపారములలో నూతన చైతన్యము కలిగి క్రొత్త వ్యాపారములు ప్రారంభించి లాభములు గడించెదరు. చేనేత, పత్తి వ్యాపారులకు ఆశించిన లాభములు, ఫైనాన్స్ వ్యాపారులకు అధికారుల ఒత్తిడి, అన్ని రకాల చేతివృత్తుల వారికి ధన రాబడి, కార్యసాధన కలుగును. జాయింట్ వ్యాపారదారులకు ఇబ్బందులు, మనస్పర్థలు ఏర్పడును. రైస్‌మిల్లర్లు, ధాన్యం వ్యాపారులకు, అపరధాన్యం వ్యాపారస్థులకు మంచి ఆదాయం. వృద్ధులకు ఆరోగ్య భంగము వాటిల్లును. భూ, వ్యవహార, వాణిజ్యములయందు జయం. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు ఖర్చు అధికము. గృహమున శుభకార్యములు, పుణ్యక్షేత్ర, దైవ, తీర్థ సందర్శన జరుగును. దూరప్రాంత ప్రయాణము వలన ధనలాభం కలుగును. సినీ కళాకారులకు, రైల్వే, టెలిగ్రాఫ్, పత్రికారంగములవారు మంచి లాభాలను పొందెదరు. డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఇతర ఉద్యోగస్థులకు మిశ్రమ లాభాలు, చేయు వృత్తియందు అంకిత భావం అవసరం. రాజకీయ నాయకులు ప్రజలలో విశ్వాసం కోల్పోయెదరు. పార్టీతత్వ విధానాలకు భిన్నంగా ప్రవర్తించి పదవులలో ఇబ్బందులు ఎదుర్కొనెదరు.

కన్యారాశి

ఉత్తర 2,3,4, పాదములు
హస్త 1,2,3,4 పా॥
చిత్త 1,2 పా॥

ఆదాయం-11 వ్యయం-8
రాజపూజ్యం-5 అవమానం-4

సంవత్సరాదినుండి గురుడు. దశమంలో 19-6-2014 వరకు తదుపరి ఏకాదశంలో వత్సరాంత పర్యంతము, శని ద్వితీయంలో 3-11-2014 వరకు తదుపరి తృతీయంలో వత్సరాంత పర్యంతము. రాహు, కేతువులు. 13-7-2014 వరకు.2,8 స్థానములయందు తదుపరి 1,7 స్థానములయందు వత్సరాంత పర్యంతము సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులు ఇతరుల వ్యవహారములలో తలదూర్చడం వలన ఘర్షణలు కలుగును. కనుక జాగ్రత్త వహించి మంచి నిర్ణయములు తీసుకునవలెను, ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరము. ఊహించని సన్నివేశాలు మీ జీవితంలో విస్మయాన్ని కలుగజేస్తాయి. విలాస వస్తువులపై ధనము ఖర్చు చేస్తారు. ఆకస్మిక ప్రయాణముల వలన లాభము కలుగును కాని వాహన ప్రమాద అవకాశములు కలవు. గృహ నిర్మాణంలో ప్రతిష్ఠంబన. వివాహాది శుభకార్యములు ఆలస్యమగు సూచనలు. అప్పులు చేయవలసిన పరిస్థితులు ఏర్పడును. స్త్రీ సహాయముతో జయం. షేర్స్ వలన ఆకస్మిక ధనలాభం. విద్యార్థులు మంచి ఉత్తీర్ణతలు సాధించి ఉన్నత విద్యలను అభ్యసించెదరు. విద్యార్థులకు అకాలభోజనముచే ఆరోగ్య సమస్యలు ఏర్పడును. ఉద్యోగులకు స్థానచలనములు, పని ఒత్తిడి, పై అధికారుల ఆకస్మిక తనిఖీలు జరుగును. వీటిని అధిగమించి అభివృద్ధి పథంలో సాగెదరు. విద్యార్థులు అనవసర విషయములపై దృష్టి పెట్టరాదు. వ్యవసాయ దారులకు సానుకూల వర్షాభావం వలన రెండు పంటలూ దిగుబడి పెరిగినా కూడా ఆశించిన లాభాలు ఉండవు. జాయింట్ వ్యాపారులు కొద్ది జాగ్రత్తలు వహించుట మంచిది. దొంగతనములు జరుగు అవకాశములు కలవు. విదేశీ ప్రయాణ ఇబ్బందులు, కోర్టు వ్యవహారములలో జయము. బంధువర్గ సహకారం, విలువైన వస్తు సేకరణ, పొదుపు చేయుట జరుగును. ఆర్థికాభివృద్ధిచే అప్పులబాధ తగ్గి, మంచి కీర్తి ప్రతిష్ఠలు, దైవదర్శన భాగ్యం కలుగును. నిరుద్యోగులకు నిరాశ, నిస్పృహ లేమి కలుగును. అప్రయత్న కార్యములు సఫలమవుతాయి. వర్తకులకు వ్యాపారం కొంత మందకొడిగా సాగును. ఫ్యాన్సీ కిరాణా, వస్త్ర వ్యాపారులు నూతన వ్యాపారములు ప్రారంభించెదరు, కాని పెట్టిన పెట్టుబడులు నిదానముగా అందును. ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు ముందంజలో కొనసాగుతారు. ఫైనాన్స్ వ్యాపారులు ఆచితూచి వ్యవహరించవలెను. రాజకీయ నాయకులకు నూతన వ్యవహారములు, వ్యాపారములు సాగించుట వలన ప్రత్యర్థి వర్గంతో వ్యతిరేకతలు ఏర్పడును. సినీకళాకారులకు కొంత శ్రమకాలం. చేతివృత్తుల వారికి, చిన్న ఉద్యోగులకు, కష్టమునకు తగిన ఫలితం అందదు. రైస్‌మిల్లర్స్, ధాన్యం, అపరధాన్య వ్యాపారులకు ధనలాభం. మద్యం వ్యాపారులకు అధికారుల ఇబ్బంది, కర్మాగారములలో పనిచేయు కార్మికులు సమ్మె చేయటం వలన సమస్యల పరిష్కారం జరుగును. చేపలు, రొయ్యల చెరువుల వారికి లాభసాటిగా ఉండును. అన్ని రంగాలలో స్త్రీలకు మంచి విజయం గుర్తింపు లభించును. రావలసిన ధనం సకాలంలో రావటం వలన అన్ని ఇబ్బందులు అధిగమించెదరు.

తులా రాశి

చిత్త 3,4, పాదములు
స్వాతి 1,2,3,4 పా॥
విశాఖ 1,2,3 పా॥

ఆదాయం-8 వ్యయం-4
రాజపూజ్యం-1 అవమానం-7

సంవత్సరాదినుండి గురుడు నవమంలో 19-6-2014 వరకు తదుపరి దశమంలో వత్సరాంత పర్యంతము, శని లగ్నంలో 3-11-2014 వరకు తదుపరి ద్వితీయంలో వత్సరాంత పర్యంతం రాహు, కేతువులు. 13-7-2014 వరకు 1, 7 స్థానములయందు తదుపరి 12, 6 స్థానములయందు సంచరించును.

ఈ రాశివారికి ఏలిన నాటి శని ఈరాశి స్త్రీపురుషులకు ప్రతి పనియందు ఆటంకములు కలిగి కాలయాపనజరుగును, వ్యవహార చికాకులు కలుగును. భార్యా, భర్తలమధ్య మనస్పర్థలు, కుటుంబములో అనారోగ్యములచే ధనవ్యయము కలుగును. గృహనిర్మాణములలో ఆటంకములు, వాహన ప్రమాదములకు అవకాశము కలదు. సంతానముద్వారా చికాకులు ఏర్పడును. భాగస్వామ్య వ్యవహారములలో ఆచితూచి వ్యవహరించుట మేలు. యోగ, ధ్యాన, ఆరాధనలు, పుణ్యక్షేత్ర తీర్థ స్నానముల వలన మన:ప్రశాంతత, ప్రారంభించే పనులలో జయం కలుగును. మిత్రులు, బంధువుల ప్రోత్సాహంతో రాణింపు. గృహమునందు వివాహాది శుభకార్యక్రమ నిర్వహణ. అపూర్వ వస్తు సంప్రాప్తి, పాతబకాయిలు వసూళ్ళు అగుట, కొత్త పరిచయాలు ప్రముఖులను సందర్శించుట జరుగును. విద్యార్థులు కుటుంబ సమస్యలను మనసులో పెట్టుకోకుండా శ్రద్ధగా చదవటం వలన మంచి ర్యాంక్స్ సాధిస్తారు. ఉద్యోగస్తులు వృత్తి నిర్వహణలో అత్యంత జాగ్రత్త వహించడం మంచిది. స్థాన చలనములు దూరప్రాంతబదిలీలు జరుగు అవకాశము కలదు. ప్రభుత్వ అధికారులతో సఖ్యత వహించుట వలన ఇబ్బందులను అధిగమించెదరు. భూ, గృహ సంబంధ ప్రయత్నములు ఫలించును. నిరుద్యోగులకు మంచి అవకాశములు వచ్చినట్టే వచ్చి చేయి జారవచ్చును. వ్యవసాయదారులకు మొదటిపంటకన్నా రెండవ పంట అనుకూలము. చేపలు, రొయ్యలు, మత్తు పదార్థం, మద్యం వ్యాపారులకు లాభసాటిగా ఉండును. జాయింట్ వ్యాపారులకు ఇబ్బందులు కలుగుతాయి చిన్న వ్యాపారులు, చేతివృత్తివారు, కార్మికులకు మంచి ధనప్రాప్తి యోగము ఉన్నది. కళాకారులు, సినీరంగమువారికి ఆశించిన ఫలితాలు అందవు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో మిశ్రమ లాభములు పొందుతారు. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు లాభం, అధికారుల తనిఖీలు ఉండును. డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు మంచి కృషి చేయవలసిన అవసరం ఉంది. జీవిత భాగస్వామి సలహాతో క్రొత్త పనులు ప్రారంభించెదరు. చేపట్టిన కార్యాలకు ఆకస్మికంగా ధనం రావడం ద్వారా పూర్తి చేసి విజయాన్ని సాధిస్తారు. బంధువర్గం నుండి ప్రత్యేక ఆహ్వానములు అంది మర్యాదలు పొందుతారు.

వృశ్చికరాశి

విశాఖ 3,4, పాదములు
అనూరాధ 1,2,3,4 పా॥
జ్యేష్ఠ 1,2,3,4 పా॥

ఆదాయం-14 వ్యయం-8
రాజపూజ్యం-4 అవమానం-7

సంవత్సరాది నుండి గురుడు, అష్టమంలో 19-06-2014 వరకు తదుపరి నవమంలో వత్సరాంత పర్యంతము, శని వ్యయంలో 3-11-2014 వరకు తదుపరి లగ్నంలో వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 12, 6 స్థానములయందు తదుపరి 11, 5 స్థానములయందు సంచరించును. ఈ రాశివారికి ఏలినాటిశని.

ఈ రాశి స్త్రీ, పురుషులకు ధనవ్యయంతో కష్టము మీద పనులు నెరవేరుట జరుగును. ప్రతి వ్యవహారమునందు కాలయాపనకు అవకాశము కలదు. ఏ పనిచేసిన పేరు ప్రఖ్యాతులు వచ్చును. కాని ఆదాయము తగినంత రాదు. గట్టి ప్రయత్నముచే వ్యవహారములు నెరవేరును. గృహనిర్మాణ ప్రయత్నములు జరుగును. ఎంతో శ్రమ వ్యయ ప్రయాసలకు గురి అవుతారు. వ్యసనములకు దూరముగా ఉండుట మంచిది స్థల మార్పులు, గృహమార్పులు కలుగును. కోర్టు కేసులు పరిష్కారమార్గముగా నడుచును. బంధు, మాతృవర్గ ఆరోగ్యస్థితులు ఇబ్బందిని కలిగిస్తాయి. సంతాన విషయంలో తగు జాగ్రత్తలు అవసరము. వాహన సౌఖ్యం, భూ లాభం కలుగును. భార్యాభర్తల మధ్య అవగాహన అవసరం. స్థిరాస్తుల క్రయ విక్రయాలలో ధనవ్యయం జరుగును. శుభకార్యక్రమములు కొంత వాయిదా వేయటం శ్రేయస్కరం. దూరప్రాంత విహారము. శత్రుకార్యములందు విజయము చేకూరును. విద్యార్థులు విశేష ప్రయత్నము చేసి గుర్తింపును పొందెదరు. జ్ఞాపకశక్తి పెంపొందును. కొంతకాలం ఇతర విషయములపై మనస్సు లగ్నంచెయ్యకుండా ఉండడం మంచిది. వాహన ప్రమాద అవకాశము కలదు. ఉద్యోగస్తులకు పనిబారం పెరుగును. మనోధైర్యం కలిగి ఉండవలెను. స్థానచలనం, నేరారోపణలు వచ్చు అవకాశం కలదు. స్థిరాస్థి అమ్మకాన్ని గూర్చి ఆలోచించడం విరమించుకొనుట మంచిది. వ్యవసాయదారులకు ఊహించని రీతిలో ధనాదాయం కలుగుతుంది. రెండు పంటలూ లాభసాటిగానే ఉంటాయి. ధాన్యం నిలువల వలన మంచి ఆదాయాన్ని పొందగలరు. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు మంచి లాభాలు కలుగును. మద్యం వ్యాపారులకు ధనలాభం, రాజకీయనాయకులు మంచి సామర్థ్యంతో వ్యవహరించి కీర్తి ప్రతిష్ఠలు గడిస్తారు. పదవీ ఉన్నతికి అవకాశం కలదు. ప్రకృతి వైపరీత్యాలచే పండ్లతోటలు, చేపలు, రొయ్యల చెరువుల వారికి నష్టములు కలుగు అవకాశము కలదు. చేతివృత్తులు, చిన్న తరహా ఉద్యోగులు కార్మికులకు మంచి అనుకూల పరిస్థితులు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు కలిగి భూ, గృహ సంబంధ లావాదేవీలు బంగారం, వెండి, స్థిరాస్తులు ఏర్పాటు చేసుకొనెదరు. ఓర్పు, సంయమనంతో వ్యవహరించటం మంచిది. డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, అభివృద్ధి పథంలో నడిచి ప్రజలలో మంచి గౌరవ మర్యాదలు పొందెదరు. సినీరంగం వారికి ధనార్జన, ఇతర కళాకారులకు మంచి గుర్తింపు కలిగి సౌకర్యములు పెరుగును. పుణ్యక్షేత్ర సందర్శనం కలుగును.

ధనస్సురాశి



మూల 1,2,3,4 పాదములు
పూర్వాషాఢ 1,2,3,4 పా॥
ఉత్తరాషాఢ1 పా॥

ఆదాయం-2 వ్యయం-11
రాజపూజ్యం-7 అవమానం-7

సంవత్సరాది నుండి గురుడు, సప్తమంలో 19-06-2014 వరకు తదుపరి అష్టమంలో వత్సరాంత పర్యంతము, శని ఏకాదశంలో 3-11-2014 వరకు తదుపరి వ్యయంలో వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 11, 5 స్థానములయందు తదుపరి 10, 4 స్థానములయందు సంచరించును. ఈ రాశివారికి ఏలినాటిశని ప్రారంభమగును.

ఈ రాశి స్త్రీ, పురుషులకు మంచికాలము ఏపని ప్రారంభించినను విజయవంతంగా పూర్తి అగును. దీర్ఘకాలిక ఋణములు తీర్చగలరు. గృహనిర్మాణ ప్రయత్నములు అనుకూలించును. కుటుంబ సభ్యులలో ఏకీభావం ఉంటుంది. బంధువుల, ఆత్మీయుల ఆదరాభిమానములు కలిగి గృహంలో మంగళకార్యములు జరుపుతారు. ప్రభుత్వం వారిచే రుణములు లభించు అవకాశం కలదు. స్థిరాస్థిని, బంగారమును కొంటారు. విద్యార్థుల కృషి ఫలించును. మెడిసిన్, లా ఇంజనీరింగ్ వారికి కొంత కృషి, పట్టుదల, ఆరోగ్య శ్రద్ధ, విద్యయందు ఆసక్తి అవసరము. చెడు స్నేహములవలన ఉన్నత విద్యలకు అవరోధము కలుగును. ఉద్యోగస్తులకు ప్రోత్సాహం, అభివృద్ధి. అనుకున్న చోటకి ప్రమోషన్‌లు, శ్రమకు తగిన ఫలితం పొందుతారు. భూ లావాదేవీలు ఫలిస్తాయి. భార్యాభర్తల అన్యోన్యతతో గృహ, వస్తు ఏర్పాటు జరుగును. భాగస్వామ్య ఆరోగ్యమున సొంత నిర్ణయాలు తీసుకొనుటయే మేలు. పిత్రార్జితము వచ్చును. కోర్టు వ్యవహారములలో జయం. ప్రత్యర్థులతో మస్సుర్థలు పెరుగును. వ్యాపారస్థులు నష్టము చూడవలసి వచ్చును. జాయింట్ వ్యాపారులకు మంచి అవకాశము. కొన్ని ఆటంకములు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు. ఓర్పుతో కార్యాన్ని సాధిస్తారు. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు ధనాదాయం ఉన్నను ఖర్చులు అధికమగును. కళాకారులు, టి.వి పరిశ్రమల వారికి ధనలాభం, వ్యవసాయదారులకు మొదటి పంటలో లాభము. రెండవ పంటలో సామాన్య లాభం కలుగును. వస్తు వాహన సౌఖ్యం కలుగును. రాజకీయ నాయకులు కీర్తిని పొందెదరు. కోర్టు వ్యవహారములు, రాజకీయ సమస్యలు పరిష్కారమవుతాయి. శాస్త్రవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుంది. వైజ్ఞానిక, ఆధ్యాత్మిక రంగంలో పురోగతి సాధిస్తారు. వృత్తి వ్యాపారులు, చేనేత కార్మికులు, చిన్న ఉద్యోగులకు ఆదాయాన్ని మించి ఖర్చు ఉంటుంది. శారీరక అనారోగ్య బాధలు అధికంగా ఉంటాయి.డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, సినీకళాకారులకు అభివృద్ధి, ప్రోత్సాహం లభిస్తాయి. ట్రాన్స్‌పోర్టు రంగంలో వారికి కాస్త అందోళన తృదు. చేపల చెరువు, రొయ్యల చెరువుల వారికి అనుకున్న లాభాలు అందవు. దూరపు బంధువుల వలన ఆర్థిక లాభం కలుగును. ప్రయాణ విషయములలో జాగ్రత్త అవసరం. ప్రశాంత జీవనం కలుగును.

మకర రాశి

ఉత్తరాషాఢ 2,3,4, పా॥
శ్రవణం 1,2,3,4 పా॥
ధనిష్ఠ 1,2 పాదములు

ఆదాయం-5 వ్యయం-5
రాజపూజ్యం-3 అవమానం-2

సంవత్సరాది నుండి గురుడు, షష్టమంలో 19-06-2014 వరకు తదుపరి నవమంలో వత్సరాంత పర్యంతము, శని దశమంలో 3-11-2014 వరకు తదుపరి ఏకాదశంలో వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 10, 4 స్థానములయందు తదుపరి 9, 3 స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులకు: సామాన్యధనలాభములు, పనితీరులో ఆకస్మికమైన వింతమార్పులు జరుగును. నూతన వ్యక్తులతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడుతాయి. మిత్రద్రోహముచే నష్టములు కలుగుతాయి. నూతన కార్యములు తలపెట్టుట బంధు విరోధములు, ఆర్థిక సమస్యలు, అనారోగ్యం, ధనవ్యయం కలుగును. గృహమునందు వివాహాది శుభకార్యములు నిర్వర్తిస్తారు. గత సం॥రం కాని పనులు ఈ సం॥రం నెరవేరుతాయి. కోర్టు వ్యవహారములలో అనుకూలం కలుగుతుంది. విద్యార్థులకు చదువుమీద శ్రద్ధ తగ్గి, ఇతర విషయములపై శ్రద్ధ పెరుగుతుంది. భవిష్య కార్యక్రమములపై ఆలోచన అవసరం. ఉన్నత విద్యాభివృద్ధికి విశేష కృషి అవసరం. ఉద్యోగస్థులు కోరిన చోట్లకు బదిలీలు పొందగలరు. విదేశీ ప్రయాణయోగం కలదు. ప్రయత్న పూర్వకంగా చేసిన పనులలో విజయమును సాధించగలరు. గృహయోగం కలదు. వ్యవసాయదారులకు రెండవపంట లాభసాటిగా ఉండును. మొదటి పంటకు వాతావరణం అనుకూలించక చికాకులు ఏర్పడును. శిరోరోగబాధలు కలుగును. పిత్తవర్గ విరోధములు కుగును. తోడబుట్టిన వారి ఈర్ష్య అసూయలకు లోనవుతారు. ఋణవిముక్తి కలుగుతుంది. ఫైనాన్స్ వారికి శుభసమయం. వృత్తి, ఉద్యోగ వ్యాపారములయందు జాగ్రత్తలు అవసరము. చిన్న తరహా పరిశ్రమలు, చేతిపని వారికి అభివృద్ధి. నిర్మాణ రంగం వారికి అంతరాయములు ఏర్పడును. ఫ్యాన్సీ, కిరాణా వస్త్ర వ్యాపారులకు మంచి ప్రతిఫలం దక్కుతుంది. మద్యం వ్యాపారులకు అసూహ్య లాభములు కలుగును. సినీరంగము వారికి ఇతర కళాకారులకు ఆదాయం ఖర్చు రమారమీగా ఉంటాయి. తీవ్ర కృషి చేయవలసి వచ్చును. వైజ్ఞానిక ఆధ్యాత్మిక రంగాలు అభివృద్ధి పథంలో సాగుతాయి. చేపలు, రొయ్యల, చెరువుల వారు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చును. షేర్ వ్యాపారమునందు నష్టములు, రాజకీయ నాయకులు మాటపై నిలబడవలసిన అవసరం ఉంది. ఎంత శ్రమ చేసినా ప్రజలలో గుర్తింపు, గౌరవం తెచ్చుకోవటం చాలా కష్టతరమవుతుంది. స్త్రీ ఉద్యోగులు, నూతన ప్రయత్నములచే సమాజమున గుర్తింపు పొందెదరు. బంధువులతో చికాకులు. మానసిక ఆందోళనలు. ప్రయాణములవలన ధననష్టములు. ఆరోగ్య సమస్యలు కలుగును. కనుక అన్ని రంగముల వారు జాగ్రత్త వహించుట మంచిది. డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లకు శుభవంతముగా ఉన్నది. ఆస్థులకోసం కలహాలు ఏర్పడే అవకాశము కలదు. విదేశీయాన ప్రయత్నం వాయిదా వేసుకోవటం మంచిది. విజ్ఞాన, విహార యాత్రలు, పుణ్యక్షేత్ర సందర్శనాభాగ్యం వలన అన్నీ శుభములు కలుగును.

కుంభరాశి



ధనిష్ఠ 3,4, పాదములు
శతభిషం 1,2,3,4 పా॥
పూర్వాషాఢ 1,2,3 పా॥

ఆదాయం-5 వ్యయం-5
రాజపూజ్యం-6 అవమానం-3

సంవత్సరాది నుండి గురుడు, పంచమంలో 19-06-2014 వరకు తదుపరి షష్ఠమంలో వత్సరాంత పర్యంతము, శని నవమంలో 3-11-2014 వరకు తదుపరి దశమంలో వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 9, 3 స్థానములయందు తదుపరి 8, 2 స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులు: నిజాయితీ, ధైర్యం, ఓర్పు, నిర్ణయాలు తీసుకోగల శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. శక్తికి మించిన కార్యములు చేసెదరు. శ్రమకు మించిన ప్రతిఫలం పొందుతారు. బంధువర్గము వారినుండి సహకారములు అందుటచే సంతోషము పొందెదరు. వారసత్వపు ఆస్తుల పంపకం వలన ధనలాభం కలుగుతుంది. అన్య స్త్రీ పరిచయము వలన ఇబ్బందులు ఎదుర్కొనెదరు. గృహయోగం, గృహమున కళ్యాణ కార్యక్రమములు జరుగును. జీవితభాగస్వామి ఆరోగ్యమునందు జాగ్రత్త అవసరము. విద్యార్థులు శ్రమతో కూడిన ఉత్తీర్ణత పొందెదరు. విద్యావిధానమున నూతన ఒరవడి ఏర్పడును. వాహన సౌఖ్యం, ఉన్నత విద్యల యందు రాణింపు, ఉద్యోగస్థులకు, ప్రమోషన్లు, ఉన్నత పదవులను పొందుట, ప్రయాణ ప్రమాదములు కలుగును. విధుల నిర్వహణలో సమర్థతను నిరూపించుకుని ప్రశంసలు పొందుతారు. స్థిరాస్థిని కొంటారు. తీర్థయాత్రలు చేస్తారు. కోర్టు వ్యవహారములు స్థంభించును. చేపట్టినపనులు ముగింపు దశకు వస్తాయి. మీ నివాసంలో మార్పులు, స్నేహితుల సహాయ సహకారములు లభిస్తాయి. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు సామాన్య ఫలితములు కలుగుతాయి. మత్తుమందు, మద్యం విక్రయ కారులకు అధికార ఒత్తిడి ఎక్కువగా యుండును. వ్యవసాయదారులకు పంటలు అనుకూలించును. మెట్ట, మాగాణి రెండు పంటలలో ధనలాభం, ఖర్చు రెండూ సమంగా ఉండును. జాయింటు వ్యాపారులకు ఇబ్బందులు, కళాకారులు. టి.వి పరిశ్రమ వారికి సామాన్య లాభములు. స్వతంత్ర వృత్తుల వారికి ప్రోత్సాహకరంగా ధనం ప్రాప్తించును. స్వంత విషయాలలో ఇతరులను దూరంగా ఉంచటం మంచిది. షేర్ వ్యాపారులు అందోళనలకు గురిఅవుతారు. మాట పట్టింపులు రావచ్చును. ఫైనాన్స్, చిట్‌ఫండ్ రంగాల వారికి రాబడి. క్రొత్త విధానాలతో జన ఆకర్షణ పొందెదరు. ఋణ ప్రయత్నాలు ఫలించును. రాజకీయ నాయకులు తొందరపడి వాగ్దానాలు చేసి వివాదాలలో చిక్కుకునే అవకాశం. ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోవటం , పార్టీ మార్పులు జరుగును. డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు తాము ఆశించిన పదవులు, సత్కారములు పొందెదరు. ప్రేమ వ్యవహారములు వికటిస్తాయి. స్త్రీలు ధనవంతులుగా ఆరోగ్యంగా, సామాజిక కార్యకర్తలుగా విరాజిల్లుతారు. చిన్నఉద్యోగులు, నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశములు ఏర్పడతాయి. విదేశీ అవకాశములు ఏర్పడుతాయి. సంతాన ప్రవర్తన బాధను కలిగిస్తుంది. ఊహించని సంఘటనలు జరుగు సూచనలున్నాయి.

మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము
ఉత్తరాభాద్ర 1,2,3,4 పా॥
రేవతి 1,2,3,4 పా॥

ఆదాయం-2 వ్యయం-11
రాజపూజ్యం-2 అవమానం-6

సంవత్సరాది నుండి గురుడు, చతుర్థంలో 19-06-2014 వరకు తదుపరి పంచమంలో వత్సరాంత పర్యంతము, శని అష్టమంలో 3-11-2014 వరకు తదుపరి నవమంలో వత్సరాంత పర్యంతము, రాహు, కేతువులు 13-7-2014 వరకు 8, 2 స్థానములయందు తదుపరి 7, 1 వత్సరాంత పర్యంతము స్థానములయందు సంచరించును.

ఈ రాశి స్త్రీ, పురుషులు: మేధస్సు, జ్ఞాపకశక్తి, ఆకర్షణ శక్తి కలిగి ఉండటం మంచిది. శ్రమ ఎక్కువ. ఆదాయం తక్కువగా ఉండును. శతృపీడ అధికము. కార్యములన్నియూ అతి ప్రయాసలతో నెరవేరును. పట్టుదలతో పనిచేయుట మంచిది. మీ అంచనాలు తారుమారు అయ్యే అవకాశము. నిరాశ, నిస్పృహలు ఎదురవుతాయి. స్థిరాస్థి కొనుగోలు విషయములతో శ్రద్ధ అవసరము. కుటుంబము నందు వాగ్వివాదములు లేకుండా చూసుకొనవలెను. ఆర్థిక వ్యవహారములు సమర్థతతో నిర్వహించవలెను. సోదరులతో బంధువులతో మైత్రీ ప్రయత్నములు చేసుకొనుట మంచిది. కళత్ర విరోధము. ఆరోగ్య భంగములు కలుగును. పుత్రులతో వ్యతిరేక భావములు ఏర్పడవచ్చును. సంవత్సరాంతములో ప్రయత్న పూర్వక విజయములు లభించును. విద్యార్థులు శ్రమపడినచో విజయమును సాధించెదరు. పోటీపరీక్షలలో మంచి ర్యాంకులను సాధించి విదేశీ విద్యలను అభ్యసించెదరు. వాహన సౌఖ్యం లభించును. ఉద్యోగస్థులకు అధికార ఒత్తిడి, ప్రమోషన్‌లలో వివాదం. దూరప్రాంత బదిలీలు జరుగును. గృహ, భూ సంపద లావాదేవీలు జరుపుతారు. వాహనయోగం ప్రమాదాలను తెచ్చిపెట్టే అవకాశం కలదు. అధికారులతో వాగ్వివాదమునకు అవకాశం కలదు. లాయర్లు, పోలీసులకు సామాన్య అవకాశములు కలవు. గృహ నిర్మాణ ప్రయత్నములు సాఫల్యత కలిగించును. ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు పెట్టుబడికి తగిన ఆదాయం రావటం కష్టతరమగును. చిన్న తరహా ఉద్యోగులు, కార్మికులకు శ్రమకు తగిన ఫలితం అందదు. ప్రయత్నాలు మంచిగా ఉంటాయి. ఆకస్మిక దూర ప్రయాణాలు జరుగుతాయి. దానధర్మాలు వైదిక కార్యక్రమములకు విరాళాలు వెచ్చిస్తారు. వైద్యులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు మంచి ఫలితాలను పొందుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. బంధువులతో చికాకులు ఏర్పడతాయి. రాజకీయ నాయకులు ఆర్థిక పరంగా ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. పై అధికారుల ఆకస్మిక తనిఖీలు జరుగును. కళాకారులు గొప్ప సన్మానములు పొందెదరు. సంఘంలో కీర్తి గడించెదరు. ఫైనాన్స్ కంపెనీల పరిస్థితి ఇబ్బందికరముగా మారును. సైంటిస్టులకు అభివృద్ధి, గుర్తింపు కలగును. ఇష్టదేవతా పూజలు తీర్థయాత్రల వలన శుభములు కలుగును.

జన్మ లేదా నామనక్షత్రం	శుభకార్యములకు సరిపోవు నక్షత్రములు	జన్మలేదా నామనక్షత్రం	శుభకార్యములకు సరిపోవు నక్షత్రములు
1 అశ్వని	రోహి, పుష్య, హస్త, స్వాతి, అనూ, శ్రవ, శత, ఉ.భా., రేవ	15 స్వాతి	పున, హస్త, చిత్త, శ్రవ, ధని, రేవ, రోహి, మృగ
2 భరణి	మృగ,పున, మఖ, ఉత్త, చిత్త, మూల, ఉ.షా, ధని, రేవ, అశ్వని	16 విశాఖ	పుష్య, మఖ,ఉత్త,చిత్త,స్వాతి, అనూ, మూల, ఉ.షా,
3 కృత్తిక,	రోహిపుష్య, మఖ, హస్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, శత, ఉ.భా, అశ్వ		ధని, శత, ఉ.భా, అశ్వ, మృగ
4 రోహిణి	మృగ, పున, ఉత్త, చిత్త, ఉ.షా, ధని, రేవ	17 అనూరా	హస్త, స్వాతి, శ్రవ, శత, రేవ, రోహి, పున
5 మృగశిర	మఖ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ,	18 జ్యేష్ఠ	మఖ,ఉత్త,చిత్త,అనూ,మూల,ఉ.షా,ధని, ఉ.భా,అశ్వ
	శత, ఉ.భా, అశ్వ, రోహి		మృగ, పున, పుష్య
6 ఆర్ద్ర	పున, హస్త, చిత్త, శ్రవ, ధని, రేవ, రోహి, మృగ	19 మూల	రోహి, హస్త, స్వాతి, అనూ, శ్రవ, శత, ఉ.భా, రేవ
7 పునర్వ	పుష్య,మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, ధని	20 పూ.షాఢ	మృగ,పున,మఖ,ఉత్త,చిత్త,మూల,ఉ.షా,ధని,రేవ,అశ్వ
	శత, ఉ.భా, అశ్వ, మృగ	21 ఉ.షాఢ	రోహి, పుష్య, మఖ, హస్త,స్వాతి,అనూ,మూల, శ్రవ,
8 పుష్యమి	హస్త, స్వాతి, విశా, శ్రవ, శత, రేవ, రోహి, పున		శత, ఉ.భా, అశ్వ
9 ఆశ్రేష	మఖ,ఉత్త, చిత్త, అనూ, మూల, ఉ.షా, ధని, ఉ.భా, అశ్వ,	22 శ్రవణం	మృగ, పున, ఉత్త, చిత్త, ఉ.షా, ధని, పూ.భా, రేవ
	మృగ, పున, పుష్య	23 ధనిష్ట	పుష్య, మఖ, ఉత్త, హస్త,స్వాతి,అనూ,మూల, ఉ.షా,
10 మఖ	రోహి,హస్త, స్వాతి, అనూ, శ్రవ, శత, ఉ.భా, రేవ		శ్రవ, శత, ఉ.భా, అశ్వ, రోహి
11 పుబ్బ	మృగ,పున, మఖ, ఉత్త, చిత్త, మూల, ఉ.షా, ధని, రేవ, అశ్వ	24 శతభి	పున, హస్త, చిత్త, శ్రవ, ధని, రేవ, రోహి, మృగ
12 ఉత్తర	రోహి, పుష్య, మఖ, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, మూల	25 పూ.భాద్ర	పుష్య, మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉషా,
	ధని, శ్రవ, శత, ఉ.భా, అశ్వ		శత, ఉ.భా, అశ్వ, మృగ
13 హస్త	మృగ, పున, ఉత్త, చిత్త, ఉ.షా, ధని, పూ.భా, రేవ	26 ఉ.భాద్ర	హస్త, స్వాతి, శ్రవ, శత, రేవ, రోహి, పున
14 చిత్త	పుష్య, మఖ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, శత,	27 రేవతి	మఖ, ఉత్త, చిత్త, అనూ, మూల, ఉ.షా, ధని, ఉ.భా,
	అశ్వ,ఉ.భా, అశ్వ, రోహి		మృగ, పున, పుష్య

గృహవాస్తు ముఖ్య విషయములు

1) నూతనముగా గృహ నిర్మాణము చేయు స్థలము సమచతుర(స్రముగా యుండిన (అనగా పొడవు, వెడల్పులు సమముగా యుండిన) సుఖ – సౌఖ్యములు, వంశ వృద్ధి కలుగును.
2) వెడల్పు కన్నా పొడవు ఎక్కువగా యుండుట మంచిది. సుఖ సౌఖ్యలాభములు కలుగును.
3) పొడవు, వెడల్పులు అడ్డదిడ్డముగా ఉన్న ధన నష్టము
4) ముక్కోణాకారముగా స్థలముయున్న అధికారుల వలన భయం, ధననష్టం, శతృభయం కలుగును.
5) విసనకర్ర మాదిరిగా యున్న ధననష్టము కలుగును.
6) మద్దెల ఆకారముగా ఉన్న స్త్రీ సౌఖ్యం తక్కువగా ఉండును.
7) చేట ఆకారముగా ఉన్న ధననాశనం కలుగును.
8) గృహనిర్మాణము చేయు ఇంటికి నాలుగు దిశలయందు ఖాళీ స్థలం యుండుట మంచిది. లేదా తూర్పు – ఉత్తర దిశలలోనైనా ఖాళీ స్థలము తప్పకుండా ఉండవలెను.
9) గృహ నిర్మాణము చేయు స్థలమునందు ముందుగా వాస్తుపూజ చేసి తరువాత కట్టుబడి ప్రారంభించవలెను.
10) **కట్టబోయే ఇంటిమీద వృక్షములు, దేవాలయములు, ధ్వజస్థంభముల యొక్క నీడ వడరాదు, భజనమందిరముల విషయములో ఈ దోషము యుండదు.**
11) **శంకుస్థాపన చేసిన తరువాత గృహావరణంలో చెట్లు కొట్టరాదు.**
12) గురు, శుక్ర మూఢములు గల కాలములో గృహము కట్టరాదు.
13) వాస్తుపురుషుని స్థితినిబట్టి గృహనిర్మాణము చేసినా అన్ని విధములా బాగుండును
14) విదిక్కులలో గృహనిర్మాణము చేయరాదు.
15) చైత్రం, జ్యేష్టం, ఆషాధం, భాద్రపదం, ఆశ్వియుజం, మార్గశిర, పుష్యమాసములలో గృహనిర్మాణము చేయరాదు.
16) వైశాఖ, శ్రావణ, కార్తీక, మాఘు, ఫాల్గుణ మాసములు గృహనిర్మాణమునకు చాలా శుభప్రదమైనవి.
17) శంకుస్థాపన గృహనిర్మాణము చేయు స్థలములో ఈశాన్య దిశలో చేయవలెను.
18) ఇల్లు కట్టుటకు ముందుగా నుయ్యి లేక బోరింగు ఈశాన్య దిశలో త్రవ్వించవలెను.
19) ఇల్లు కట్టుకునే స్థలమునకు దక్షిణ, పడమర దిశలలో ప్రహారీ గోడలు కట్టి ఇల్లు ప్రారంభించవలెను.
20) ప్రహారీ గోడలు కట్టునపుడు దక్షిణ గోడకన్న ఉత్తరము గోడ ఎత్తు తక్కువగా యుండవలెను. పడమర గోడకన్న తూర్పు గోడ ఎత్తు తక్కువగా యుండవలెను.

21) **గుమ్ములు, కిటికీలు, అల్మారాలు సమసంఖ్యలో యుండవలెను. బేసిగాని, సున్నాగాని (అనగా 10, 20 లేక 30) యుండరాదు.**
22) కాలిన కలపతోగాని, పాత కలపతోగాని చేయబడిన గుమ్ములు, కిటికీలు, దూలములు క్రొత్తగా కట్టే ఇంటికి ఉపయోగించరాదు.
23) సింహద్వారం పాతకర్రతో చేయించరాదు. యజమానికి నష్టం.
24) డాబా ఇళ్ళకు, మేడలకు వెన్నుపోటు దోషము లేదు.
25) ఇంటియందు తూర్పు, ఉత్తర దిశలలో వసారాలు యుండవలెను.
26) ఇంటియందు మేడమెట్లు తూర్పునుండి పడమరకు, ఉత్తరము నుండి దక్షిణమునకు పైకి ఎక్కునట్లుగా కట్టవలెను.
27) **ఇల్లు కట్టునపుడు శివాలయమునకు ఎదురుగాను, విష్ణ్వాలయమునకు వెనుకభాగమునందు, శక్తి (స్త్రీ దేవతలు) సంబంధమైన ఆలయములకు వ్రక్క భాగములయందు కట్టరాదు.**
28) ఇంటిలో అటకలు దక్షిణ, పశ్చిమ గోడలకు పెట్టవలెను. తూర్పు, ఉత్తర దిశల గోడలకు పెట్టరాదు.
29) ఈశాన్య దిశయందు మరుగుదొడ్లు కట్టరాదు.
30) తూర్పు, ఉత్తరములలో నేల పల్లముగా యుండవలెను.
31) దక్షిణ, పడమర దిశలలో నేల మెరకగా యుండవలెను.
32) ఇంటిలోని వాడకము నీరు తూర్పు, ఉత్తర దిశలుగా బయటకు పారేలాగున తూములు పెట్టవలెను.
33) మరుగుదొడ్లు ఆగ్నేయ, వాయువ్య దిశలలో యుండుట మంచిది.
34) ఇంటికి పైకప్పు, తలుపులు పెట్టకుండా గృహప్రవేశం చేయరాదు.
35) భాద్రపద, ఆశ్వియుజ, కార్తీక మాసములలో తూర్పు, ఉత్తరములు గా లోనికి వెళ్ళు గృహం కట్టవలెను.
36) మార్గశిర, పుష్య, మాఘ మాసములలో తూర్పు, దక్షిణములుగా లోనికి వెళ్ళు గృహం కట్టుట మంచిది.
37) ఫాల్గుణ, చైత్ర, వైశాఖ మాసములలో పడమర, దక్షిణ దిశలుగా లోనికివెళ్ళు గృహం నిర్మించవలెను.
38) జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములలో ఉత్తర, పడమర దిశలుగా లోనికివెళ్ళు గృహం కట్టవలెను.
39) వాస్తు పురుషుడు పరుండు కాళ్ళ దిశను గృహనిర్మాణం పనికిరాదు. లోనికి వెళ్ళు వాకిలి పెట్టి కట్టరాదు.
40) వాస్తుపురుషుని దృష్టికి ఎదురుగా కట్టరాదు.
41) సింహద్వారము 'స్వ'వర్గనుబట్టి నిర్ణయించవలెను.



స్వర్గుకు 5వ వర్గు శత్రు వర్గు అగును.

ఉదా : య వర్గు వారికి ఉత్తరం – స్వర్గు, దానికి 5వ దైన దక్షిణం శతృవర్గు అగును.

42) ఇల్లు కట్టుకునే యజమాని యొక్క పేరులో గల మొదటి అక్షరమును బట్టి వారు ఏ వర్గునకు చెందినవారో తెలియును.

43) వర్గములు 8. అ,క,చ,ట,త,ప,య,శ అనునవి

44) అ వర్గము అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ,ఋ,ౠ,ఎ,ఏ,ఐ,ఒ,ఓ,ఔ,అం, అ:, అనునవి పదహారు. అ వర్గమువారు, ఉత్తర, దక్షిణ దిశలయందు ఇల్లు కట్టుకొనవలెను. పడమర దిశలో కట్టరాదు.

45) క వర్గము క,ఖ,గ,ఘ,ఙ అను ఐదు క వర్గమువారు తూర్పు, పడమర, దిశలో ఇల్లు కట్టవలెను. దక్షిణమున కట్టరాదు.

46) చ వర్గం చ,ఛ,జ,ఝ,ఞ అనే ఐదు చ వర్గమువారు తూర్పు, పడమర దిశలలో ఇల్లు కట్టవలెను ఉత్తరమున కట్టరాదు.

47) ట వర్గం ట,ఠ,డ,ఢ,ణ అను ఐదు. ట వర్గమువారు దక్షిణ, ఉత్తర దిశల యందు ఇల్లు కట్టవలెను. పడమరన కట్టరాదు.

48) త వర్గం త,థ,ద,ధ,న అను ఐదు. త వర్గమువారు దక్షిణ, ఉత్తర దిశల యందు ఇల్లు కట్టవలెను. తూర్పున కట్టరాదు.

49) ప వర్గము ప, ఫ, బ, భ, మ అను ఐదు. ప వర్గమువారు తూర్పు, పడమర దిశలయందు కట్టవచ్చును. ఉత్తరమున కట్టరాదు.

50) య వర్గం య,ర,ల,వ అను నాలుగు. య వర్గమువారు తూర్పు, మడమర దిశల యందు కట్టవలెను. దక్షిణమున కట్టరాదు.

51) శ వర్గం శ,ష,స,హ, అను నాలుగు. శ వర్గమువారు ఉత్తర, దక్షిణ దిశలలో ఇల్లు కట్టవచ్చును. తూర్పున కట్టరాదు.

52) ఒక ఇంటియందు అన్నదమ్ములు కాపురము చేయునపుడు అన్నగారు దక్షిణదిశ యందు లేక పడమర దిశయందు, సోదరులు తూర్పు, ఉత్తర దిశలయందు యుండవలెను.

53) సింహద్వారమునకు రెండు వైపుల కిటికీలు ఉండవలయును.

54) సింహద్వారమునకు ఎదురుగా నుయ్యి ఉండకూడదు.

55) తలుపులు మూయునపుడు, తెరచునప్పుడు శబ్దము కల్గరాదు.

56) రోడ్డుకంటె ఇంటి స్థలము ఎత్తుగా ఉండవలయును.

57) వసారాలు కట్టదలచినచో దక్షిణ గోడమీద ఎత్తు ఉంచి, వాలు ఉత్తర దిశకు దిగునట్టు కట్టవలయును.

58) పడమర దిశలో వసారావేయునపుడు తూర్పునకు వాలు పెట్టి కట్టవలయును.

59) ఏస్థలమునకైనా తూర్పు ఈశాన్యం, ఉత్తర ఈశాన్యం పెరగుటచే వంశవృద్ధి, సుఖ క్షేమములు కలుగును. తగ్గుటచే కుటుంబ చిక్కులు, సంతాన నష్టము కలుగును.

60) తూర్పు ఆగ్నేయం, దక్షిణ ఆగ్నేయం పెరుగుట వలన సంసార సౌఖ్యం తక్కువ, అగౌరవం. తగ్గుటచే గౌరవ మర్యాదలు కల్గును.

61) దక్షిణ నైఋతి, పడమర నైఋతి పెరుగుటచే అపనిందలు, అనారోగ్యత, ఈతిబాధలు కల్గును తగ్గుటచే అనుకూలం.

62) పడమర వాయువ్యం, ఉత్తర వాయువ్య దిశలు పెరుగట వలన భయం, ఆందోళన, ధనవ్యయం కల్గును. తగ్గుటచే అనుకూలం.

శంకుస్థాపన : గృహారంభమునకు మాఘు, ఫాల్గుణ, వైశాఖ, మార్గశిర, శ్రావణ, కార్తిక మాసములు శ్రేష్టము 2,3,5,7,8,10,11,13,15 తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర, శనివారములు, రోహిణి, మృగ, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, కన్య, వృశ్చిక, ధను, కుంభ లగ్నములు, వృషభ కలశ చక్రశుద్ధి, అష్టమశుద్ధి అయి ఉండవలెను. కర్తరీ, మౌఢ్య, అధిక, క్షయ మాసముల యందు పనికిరాదు. గృహకర్త భార్య గర్భిణి అయినచో ఆరవమాసమునుండి గృహారంభం నిషేధము.

గృహప్రవేశము : గృహప్రవేశమునకు వైశాఖ,జ్యేష్ఠ, మాఘు, ఫాల్గుణ, మార్గశిర, కార్తిక మాసములు ప్రశస్తము. 2,3,5,7,11,13 తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములును, రోహి, మృగ, ఉత్తరాత్రయం, చిత్త, అనూ, ధని, శత, రేవతి నక్షత్రములు, వృషభ, సింహ, వృశ్చిక, కుంభ లగ్నములు శుభప్రదము. వృషభ కలశ చక్రశుద్ధి, ద్వాదశ శుద్ధి ఉండవలెను. పాపులు కేంద్రములలో ఉండరాదు. కర్తరి, మౌఢ్యమి కూడదు. అశ్వని, పునర్వసు, హస్త, స్వాతి, శ్రవణ నక్షత్రములయందు గృహప్రవేశమైన ఆ గృహము అన్యాక్రాంతమగును. చరలగ్నము ప్రవేశమునకు నిషిద్ధము. స్థిర, ద్విస్వభావ లగ్నములయందు గృహప్రవేశము శుభము.

ఈ చక్రములు విధిగా గృహారంభ, గృహప్రవేశ లగ్నములకు చూడవలయును. వృషభచక్రము అభిజిత్‌తో కలిపి, కలశచక్రము అభిజిత్ లేకుండగాను లెక్కించవలయును. సూర్యుడుండు నక్షత్రము నుండి లగ్న సమయ నక్షత్రము ఎన్నవదో ఆ ఫలితాన్ని ఈ పట్టిక తెలియజేయును.

వృషభచక్రం	
3.మృత్యు:	18 అర్థకృత్
7.దుర్దశ	22 ధాన్యం
11 స్థయిర్యం	25 సంపద
14 భ్రమణం	28 పశువృద్ధి

కలశ చక్రం	
1 శిరచ్ఛేద:	17 నిర్ధనం
5 ప్రవాస:	21 గర్భస్రావం
9 అభయ:	24 శ్రేయ:
13 ధాన్యం	27 శతాయు:

గృహే వాయువ్యే అర్చాబింబ ప్రతిష్టా

వైఖానస శాఖీయులు గృహములో వాయువ్యం నందు దేవతా మందిర స్థాపన, అర్చన, పూజాది కార్యక్రమములు నిర్వహించ వలెను. **క్రియాధి కారం (శ్రీ వైఖానస కల్ప సూత్రం 4వ ప్రశ్న ,11వ ఖండ.)**

గృహనిర్మాణము : ఉపగృహసహితము

శ్లో॥ స్నానాగారం దిశిప్రాచ్యా మాగ్నేయ్యాం పాకమందిరమ్।
దక్షిణేశయనాగారం నైఋత్య శస్త్రమందిరమ్।
పశ్చిమే భోజనగృహం వాయువ్యే పశుమందిరమ్।
భండాగారంచోత్తరంస్యాంతుఈశాన్యేదేవమందిరమ్।



గర్భాధాన విషయము

గర్భాధాన మరిష్ట మష్టవిధౌ పాపగ్రహక్రాంతభే
దస్రా హిద్వయ కాలమూల నిధన జ్యేష్టాంత్య జన్మోడుషు
షష్ఠీ విష్టి విషాపమాసు పరిఘాద్యర్ధే దివావైధృతౌ
సంధ్యా పర్వ చతుర్దశీ వ్రత పితృ శ్రాద్ధేషు పాతే భవేత్. (కాలామృతం)

భార్యా భర్తల రాశికి ఎనిమిదవ యింట చంద్రుడు ఉండగాను. సూర్యాది పాపగ్రహములుండిన నక్షత్రమందును, అశ్విని, భరణి, ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి నక్షత్రములయందు. భార్యాభర్తల జన్మనక్షత్రములకు ఏడవ నక్షత్రమునందు, రెండు షష్ఠములలోను షష్ఠియందు, పరిఘాయోగ పూర్వభాగమునందు, పగటియందు, వైధృతి యోగమునందు, సూర్యోదయ అస్తమయ కాలములయందు, కృష్ణాష్టమి, కృష్ణచతుర్దశి, పూర్ణిమ, అమావాస్య, సంక్రాంతి దినములయందు, శుక్ల చతుర్దశియందు, ఏకాదశి మొదలు గల వ్రతదినములయందు, శ్రాద్ధ దినములయందు, వ్యతీపాత యోగమునందు గర్భాధానము చేయగూడదు.

ఉపనయనము

జన్మర్క్షం జననోడు కర్మదశమం సాంఘాతికంషోడశం
వైనాశాఖ్య మథ త్రివింశమపి భం తత్పంచ వింశంయది
ఋక్షం మానస సంజ్ఞకం ద్వినవమం తత్సాముదాయాభిధం
త్యాజ్యం సప్తమభంతునైధన మిదం సర్వేషు కర్మస్వపి (కాలామృతం)

ఏనక్షత్రమందు జన్మించిన వానికి ఆ నక్షత్రము జన్మ నక్షత్రము అగును. జన్మనక్షత్రము నుండి 10వ నక్షత్రం కర్మనక్షత్రము 16వ నక్షత్రం సాంఘాతికం, 23వ నక్షత్రం వైనాశం, 18వ నక్షత్రం సాముదాయకం, 7వ నక్షత్రం నైధనం, 25వ నక్షత్రం మానసం అగును. ఈ నక్షత్రములయందు ఉపనయనము మొ॥ కార్యములేవియు జేయగూడదు.

రవి ప్రవేశ నక్షత్రము నుండి ముహూర్తలగ్నమునకు గృహారంభ, గృహప్రవేశములకు వృషభచక్ర శుద్ధి-కల-శచక్ర శుద్ధి అయిన నక్షత్రములు

రవియున్న నక్షత్రం	దిన నక్షత్రములు
అశ్వని	పుష్య, మఘ, ఉత్త, హస్త, శ్రవణ, ధనిష్ట, శతభిష,ఉత్తరాభాద్ర, రేవతి
రోహిణి	ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాభాద్ర, రేవతి, అశ్విని.
మృగ	ఉత్తర, హస్త, చిత్త,స్వాతి, అనూరాధ, ఉత్తరాభాద్ర,రేవతి, అశ్విని, రోహిణి
పున	చిత్త, స్వాతి, అనూరాధ,మూల, అశ్విని, రోహిణి, మృగశిర
పుష్యమి	స్వాతి,అనురాధ, మూల, రోహిణి, మృగశిర, పునర్వసు
మఘ	అనూరాధ, మూల,ఉత్తరాషాఢ, శ్రవణ, రోహిణి, మృగశిర,పునర్వసు,పుష్యమి
ఉత్తర	మూల, ఉత్తరాషాఢ,శ్రవణ,ధనిష్ట, శతభిష,పునర్వసు, పుష్యమి.మఘ
హస్త	ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ట,శతభిష, పునర్వసు,పుష్యమి,మఘ,ఉత్తర
చిత్త	ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ట, శతభిష, ఉత్తరాభాద్ర, పుష్యమి, మఘ, ఉత్తర, హస్త
స్వాతి	శ్రవణ, ధనిష్ట, శతభిష, ఉత్తరాభాద్ర, రేవతి, మఘ, ఉత్తర, హస్త, చిత్త
అనూ	ధనిష్ట, శతభిష, ఉత్తరాభాద్ర, రేవతి, అశ్వని, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి
మూల	ఉత్తరాభాద్ర, రేవతి, అశ్వని, రోహిణి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ
ఉ.షా.	రేవతి, అశ్వని, రోహిణి, మృగశిర, స్వాతి, అనూరాధ, మూల
శ్రవణ	రోహిణి, మృగశిర, పునర్వసు, అనూరాధ, మూల,ఉత్తరాషాఢ,
ధనిష్ఠ	రోహిణి, మృగశిర, పున, పుష్య, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం
శత	రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ
ఉ.భా.	పునర్వసు, పుష్యమి, మఘ, ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ఠ, శతభిష
రేవతి	పునర్వసు, పుష్యమి, మఘ, ఉత్తర, ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ఠ, శతభిష, ఉత్తరాభాద్ర

పేరునుబట్టి పనికి వచ్చే సింహద్వారములు, ఆయములు తెలుసకొనుట

మీ పేరులో మొదటి అక్షరం	వర్గ	సరిపోయే సింహద్వారం	సరిపడని సింహద్వారం	సరిపోయే ఆయం	సరిపడని ఆయం
అ నుండి అం, అ: వరకు	అ వర్గ	తూర్పు,పడమర,దక్షిణం	ఉత్తరం	ధ్వజ,సింహ,గజాయం	వృషభాయం
క,ఖ,గ,ఘ,ఙ	క వర్గ	దక్షిణం, పడమర	తూర్పు, ఉత్తరం	గజాయం	సింహ,వృషభ,ధ్వజాయం
చ,ఛ,జ,ఝ,ఞ	చ వర్గ	తూర్పు,ఉత్తరం,పడమర	దక్షిణం	ధ్వజ,సింహ,వృషభ	గజాయం
ట,ఠ,డ,ఢ,ణ	ట వర్గ	తూర్పు,ఉత్తరం,పడమర	దక్షిణం	ధ్వజాయం	సింహ,వృషభ,గజాయం
త,థ,ద,ధ,న	త వర్గ	తూర్పు, ఉత్తరం	దక్షిణం, పడమర	వృషభ,సింహ,గజాయం	ధ్వజాయం
ప,ఫ,బ,భ,మ	ప వర్గ	తూర్పు, ఉత్తరం	దక్షిణం, పడమర	సింహ, ధ్వజాయం	వృషభ, గజాయం
య,ర,ల,వ	య వర్గ	తూర్పు, పడమర,దక్షిణం	ఉత్తరం	ధ్వజ,వృషభ,గజాయం	సింహాయం
శ,ష,స,హ	శ వర్గ	దక్షిణం, తూర్పు	ఉత్తరం, పడమర	వృషభ, గజాయం	సింహ, ధ్వజాయం

చైత్ర, వైశాఖ, ఫాల్గుణ మాసములందు తూర్పు, సింహద్వారం గల గృహం నిర్మించాలి.
జ్యేష్ట, ఆషాఢ, శ్రావణ, మాసములందు తూర్పు, దక్షిణ, సింహద్వారములు గల గృహం నిర్మించాలి.
భాద్రపద, ఆశ్వీయుజ, కార్తీక మాసములందు దక్షిణ, పడమర సింహద్వారములు గల గృహం నిర్మించాలి.
మార్గశిర, పుష్య, మాఘమాసములందు ఉత్తర, పడమర, సింహద్వారములు గల గృహం నిర్మించాలి.

నవరత్నధారణ దాని ఫలితములు

1. కెంపు : 1,10, 19, 28 తేదీలలో పుట్టినవారు కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, నక్షత్రములందు పుట్టినవారు, మరియు రవి దశ జరుగుచున్న వారు కెంపు ధరించాలి. దీనవలన నేత్ర రోగములు, మనోవిచారము పోవును.

2. మంచిముత్యం : 2,11,20,29 తేదీలలో పుట్టినవారు రోహిణి, హస్త, శ్రవణ నక్షత్ర జాతకులు మరియు చంద్రమహాదశ జరుగుచున్న వారు మంచి ముత్యం ధరించాలి. దీని వలన స్త్రీలకు సౌభాగ్యవృద్ధి, ఇష్టకార్యసిద్ధి కలుగును.

3. పుష్యరాగం : 3,12,21,30 తేదీలలో పుట్టినవారు పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మరియు గురుమహాదశ జరుగుచున్నవారు పుష్యరాగం ధరించాలి. దీనివలన శతృజయం, మిత్రలాభం, సువర్ణాభరణప్రాప్తి కలుగును.

4. గోమేధికం : 4,13,22,31 తేదీలలో పుట్టినవారు ఆరుద్ర, స్వాతి, శతభిషం, నక్షత్రజాతకులు మరియు రాహుమహాదశ జరుగుచున్నవారు గోమేధికం ధరించాలి. దీని వలన శతృజయం, వశీకరణ, సంఘంలో గౌరవం కలుగును.

5. జాతిపచ్చ : 5,14,23 తేదీలలో పుట్టినవారు ఆశ్లేష, జ్యేష్ట, రేవతి నక్షత్ర జాతకులు మరియు బుధమహాదశ జరుగుచున్న వారు జాతిపచ్చ ధరించాలి. దీనివలన వ్యాపార అభివృద్ధి, ధనలాభం, పనులయందు మంచి చాతుర్యం కలుగును.

6. వజ్రం (డైమండ్) : 6,15,24 తేదీలలో పుట్టినవారు భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రజాతకులు, మరియు శుక్రమహాదశ జరుగుచున్నవారు వజ్రం (డైమండ్) ధరించాలి. దీనివల్ల నూతన తేజస్సు, సుఖం, సౌఖ్యం, స్త్రీ మూలకధన లాభం కలుగును.

7. వైఢూర్యం : (పిల్లికన్నురాయి) 7,16,25 తేదీలలో పుట్టినవారు అశ్విని, మఖ, మూల నక్షత్రజాతకులు, కేతుమహాదశ జరుగుచున్నవారు వైఢూర్యం ధరించాలి. దీని వలన దైవచింతన, దుష్టగ్రహపీడలు, శతృబాధలు నశించును.

8. నీలము : 8,17,26 తేదీలలో జన్మించినవారు పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, నక్షత్రజాతకులు మరియు శనిమహాదశ జరుగుచున్నవారు నీలము ధరించాలి. దీనివలన అపమృత్యుభయం, అపవాదులు తొలగి ధనలాభం కలుగును.

9. పగడం : 9,18,27 తేదీలలో జన్మించిన వారు మృగశిర, చిత్త ధనిష్ట, నక్షత్ర జాతకులు మరియు కుజమహాదశ జరుగుచున్నవారు పగడం ధరించాలి. దీని వలన ధైర్యం, సాహసం, ఋణవిముక్తి, అధికార లాభము కలుగును.

నవరత్న ఉంగరం : రవ్యాది గ్రహములు గోచార రీత్యాగాని, జాతకరీత్యాగాని అరిష్టస్థానము లందు ఉన్న కష్టనష్టములు కలుగును. ఈ చక్రములో చూపిన విధంగా నవరత్నములు ఉంగరముగా ధరించిన సమస్త దోషములు, గ్రహపీడలు, నరఘోషలు పోవును.

కేతు వైఢూర్యం	గురు పుష్యరాగం	బుధ పచ్చ
శని నీలం	రవి కెంపు	శుక్ర వజ్రం
రాహు గోమేధికం	కుజ పగడం	చంద్ర ముత్యం

తూర్పు

సందేహ నామ నక్షత్ర విషయము

శ్లో॥ కృష్ణో హృష్ణ: శ్రీధరక్షేత్రపాలో
జ్ఞానో, భీమో ఖైరవశ్చేతినామ్నాం
సౌమ్య స్వాతత్వష్ట్ర హస్తార్ద మూలా:
పూర్వాషాధా చాహరేతానిసప్తా ॥

శ్లో॥ బ్రహ్మప్రభాకరం చైవ చిత్రార్ధం తులమేవచ
ప్రహ్లోదశ్చాశ్వినీనైవ చేత్యుక్తం బ్రహ్మయామిళే

కృష్ణ – మృగశిర 3పా, హృష్ణు – స్వాతి 1 పా, శ్రీధర – చిత్త 4పా, క్షేత్రపాల – హస్త 2పా, జ్ఞాన – ఆర్ద్ర 3 పా, భీమ – ఖైరవ పూ.షా. 3 పా, ఫణి – ఉత్తర 3 పా, ద్రోణ – ద్రౌపది స్వాతి 3 పా, యల్లన యాచన – యగ్ని యజ్ఞన్న జ్యేష్ఠ 2 పా, యెర్రన – మూల 1 పా, బ్రహ్మ – ప్రభాకర – చిత్త 3పా, శాంకరి – శార్ద – శివ – శుక్ర – శౌనక – ఉ.భాద్ర 2 పా అని బ్రహ్మయామిళమందు చెప్పబడినది. మరియు ధర్మ – భాస్కర – ధక్క బుధ – బుద్ధ – భూపతి – ధేనులకు పూర్వాషాధా, గ్రీవ – ధనిష్ఠ ప్రేష్య – చిత్త, ద్విజ – పూర్వాభాద్రా, ద్రాక్షా – పూ.భాద్రా, త్ర్యంబక జ్యేష్ఠ, త్వాట్పతి – విశాఖ, ఋష – ధ్వజ – ఉ.భాద్రా, హ్లోదిని, క్లేశ, లౌకిక – అశ్వని 4 పా, ఐశ్వర్య– కృత్తిక 1 పా, శ్వేత, వైకుంఠ– మృగశిర 1పా, తృణ – కృత్తిక 3 పాద, వృష, స్వప్న, స్వాతి – రోహిణి 2 పా.

"వర్ణేశ్వరం చైత్వమౌత్వం యత్రాదౌవర్తతే సదా । తత్రపూర్వాక్షరం గ్రాహ్యమిత్యుక్తం బ్రహ్మయామిళే ॥

నామ ప్రథమాక్షరములకు ఐత్వము – ఔత్వము యున్నచో వాటిని విడిచిప్రధాన అక్షరమునే గ్రహించవలయును.

"ద్వంద్వాక్షరంతు యత్రోక్తం ప్రథమాక్షరం వర్జితం । ద్వంద్వనామ మితిప్రోక్తం ద్వితీయం నామసంగ్రహః ॥

నామాది ద్వంద్వాక్షరమున్న ప్రథమాక్షరమును విడచి ద్వితీయ వర్ణమునే గ్రహించవలయును.

జన్మ నక్షత్రము లేనప్పుడు

జన్మ నక్షత్రము లేనపుడు ఉభయుల నామనక్షత్రములచే చూడవలయును. 30 సంవత్సరములు పైబడిన వారికి నామనక్షత్రమునే ముఖ్యముగా గోచారమున జూడదగును, "త్రింశద్వత్సరత: పరం ఫలదమిత్యాహు: పరేనామభమ్" కొందరు పండితులు 30 సంవత్సరములకు పైబడిన వారికి నామనక్షత్రమునే గ్రహించు చున్నారు. – కాలామృతం –

ఏల్నాటి శని ప్రభావము

జాతకుని జన్మరాశికి 12, 1, 2 రాశులయందు శని సంచరించు కాలమును ఏలినాటి శని సంచారకాలమందురు. శని ఒక్కొక్క రాశియందు 2 సం॥రముల 6 నెలలు యుండును. మొత్తం 3 రాసులయందు కలిపి ఏడున్నర సంవత్సరములు ఉండును.

1. జన్మరాశికి 12వ రాశిలో శని ప్రవేశించినప్పుడు, జాతకునికి ఏలినాటి శని ప్రారంభమైనట్లు గ్రహించవలెను. 12వ రాశిలో రెండున్నర సంవత్సరముల కాలము శని సంచరించును. ఆ సమయంలో జాతకునికి వ్యవహార చిక్కులు, అకారణ కలహాలు, అవమానములు, వృత్తి, వ్యాపారములలో నష్టములు, ఊహించని మార్పులు, స్థిరాస్తులను అమ్ముట, ప్రతిపనికి ఆటంకములు ఏర్పడును.

2. జన్మరాశికి వచ్చినప్పుడు శరీర ఆరోగ్యము బాగుండకపోవుట, అపనిందలు, భాగస్వామితో విరోధములు, మనస్థిమితం లేకపోవుట, ధన విషయములో చికాకులు, ఆందోళన, అశాంతి, హృదయానికి సంబంధించిన రోగములు కలుగును.

3. జన్మరాశి లగాయతు 2వ రాశికి ప్రవేశించినపుడు ఆశలు కల్పించి నిరాశ పొందుట, ఋణములు చేయుట, అనారోగ్యము, శిరస్సుకు సంబంధించిన బాధలు, కుటుంబములో అశాంతి వాతావరణం కలుగును.

ఈ ఏలినాటి శని ప్రతి జాతకునికి 30 సం॥ కొకసారి చొప్పున 3 పర్యాయములు వచ్చును. ప్రతి పర్యాయము ఏడున్నర సం॥ములు యుండును. అందు మొదటి పర్యాయము వచ్చిన ఏలినాటి శనిని **'మంగుశని'** అని అందురు. ఈ కాలములో జాతకుడు అనేకవిధములైన చిక్కులు, కష్ట-నష్టములు పొందును.

రెండవ పర్యాయము వచ్చిన ఏలినాటి శనిని **'పొంగుశని'** అని అందురు. ఈ కాలములో జాతకునకు అన్నివిధములా యోగదాయకముగా యుండును.

మూడవ పర్యాయము వచ్చిన ఏలినాటి శనిని **'మృత్యుశని'** అని అందురు. ఈ కాలములో జాతకునకు అనారోగ్యము, మృత్యుభయము కలుగును.

ఇంకా జన్మరాశికి 4-8-10 రాశులయందు శని సంచరించు కాలమును అర్ధాష్టమ - అష్టమ - దశమ శని సంచారము అందురు. ఇది కూడా మిక్కిలి దోషప్రదమైనది.

1. అర్ధాష్టమశని : గోచారరీత్యా శని జన్మరాశి లాగాయతు 4వ రాశిలో 2సం॥ల 6 నెలలు సంచరించుటను 'అర్ధాష్టమశని' అందురు. ఈ కాలములో జాతకుడు రాజకీయ వ్యవహార చిక్కులలో ఇరుక్కొనుట, కుటుంబములోని వారితో శతృత్వము, ఏ పని కలసిరాకపోవుట, వ్యాపార, వ్యవహారములలో నష్టములు కల్గును.

2. అష్టమశని : గోచారరీత్యా శని 8వ రాశిలో సంచరించుటను **'అష్టమశని'** అందురు. ఈ కాలములో జాతకునకు చేయు కృషియందు ఆటంకములు, అభివృద్ధి లేకపోవుట, స్థలమార్పులు, వాహన ప్రమాధములు, శారీరక, మానసిక చిక్కులు, స్థిరాస్తులు అమ్ముట, అనారోగ్యము, మృత్యుభయం కలుగును.

3. దశమశని : గోచారరీత్యా శని 10వ రాశిలో సంచరించుటకు **'కంటశని'** అందురు. ఈ కాలములో జాతకునకు పై అధికారులతో అభిప్రాయ భేదములు, కోర్టు చిక్కులు, శిక్షలు పడుట, సాంఘికముగాను, రాజకీయముగాను అప్రతిష్టపాలగుట, వృత్తి, ఉద్యోగాలలో మార్పులు కలుగును.

గోచార రీత్యా గురుడు 2,5,7,9,11 రాసులలో యున్నప్పుడు శని ప్రభావము అంతగా యుండదు.

నోట్ : శని దోష పరిహారమునకు, తూర్పుగోదావరి జిల్లా మందపల్లిలో ఉన్న శనేశ్వరునికి శనిత్రయోదశి రోజున తైలాభిషేకము చేయించి నువ్వులు దానమిచ్చిన కొంత దోష పరిహారమగును.

ఏల్నాటి శని సంచార కాల నిర్ణయము

సం॥నె॥రో			
0-3-10	–	ముఖమునందు	– ముఖమునకు సంబంధించిన వ్యాధులు, దెబ్బలు తగులుట, కన్ను, ముక్కు నోటికి సంబంధించిన బాధలు
1-1-10	–	కుడి భుజం	– ఉద్యోగాభివృద్ధి, అధికార లాభము, స్థిరాస్థిని వృద్ధి చేయుట, గృహజీవితానందము
1-8-0	–	పాదములు	– మనశ్శాంతి లేకపోవుట, అనవసర ప్రయాణములు, కాళ్ళకు సంబంధించిన బాధలు, పాదయాత్రలు చేయుట
1-4-20	–	హృదయము	– ధనాదాయం బాగుండుట, సంఘంలో గౌరవము, గౌరవాధికారములు, కీర్తి ప్రతిష్టలు.
1-1-10	–	ఎడమభుజం	– శరీరమందు అనారోగ్యత, బంధువర్గములో విరోధము, సుఖశాంతులు లేకపోవటం.
0-10-0	–	శిరస్సు	– గృహమునందు శుభకార్యములు జరుగుట, ధనాదాయం బాగుండుట, సుఖ సౌఖ్యములు
0-6-20	–	నేత్రములు	–చేయుకృషియందు అభివృద్ధి, అధికార లాభము, సాంఘికముగా గౌరవ మర్యాదలు పొందుట.
0-6-20	–	గుదము	– సుఖసంబంధమైన బాధలు, మానభంగం, ప్రేమికుల వలన మోసపోవుట.
7-6-00			

గమనిక : ఈ శనిదోషము కలిగినప్పుడు గురుసంచార బలమును కూడా చూచుకొనుచుండవలెను.

శిశు జనన నక్షత్ర పాద దోషములు

నక్షత్రములు	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం	నక్షత్రములు	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
అశ్వని	శిశువునకు, తండ్రికి	దోషం లేదు	దోషం లేదు	సామాన్య దోషం	చిత్త	మగ-తండ్రికి	తండ్రికి	తండ్రికి	సామాన్యదోషం
					స్వాతి	మంచిది	మంచిది	మంచిది	మంచిది
భరణి	సామాన్య దోషం	దోషం లేదు	మగ-తండ్రికి ఆడ-తల్లికి	శిశువునకు	విశాఖ	మగ-బావమరిది ఆడ-మరదలు	మగ-బావమరిది ఆడ-మరదలు	మగ-బావమరిది ఆడ-మరదలు	మగతల్లి బా॥మ ఆడ-మరదలు
కృత్తిక	మంచిది	మంచిది	మగ-తండ్రికి ఆడ-తల్లికి	తల్లికి	అనూరాధ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
					జ్యేష్ఠ	సౌఖ్యమోని	సోదరులకు	శిశువునకు	తండ్రికి
రోహిణి	మేనమామకు తల్లికి	మేనమామకు తల్లికి	మేనమామకు తల్లికి	మేనమామకు తండ్రికి	మూల	తల్లికి తండ్రికి	మేనమామలకు తల్లికి	తల్లి-పెదతండ్రికి ధనమునకు	జాతకుని అన్నకు మంచిది
మృగశీర్ష	మంచిది	మంచిది	మంచిది	మంచిది	పూ॥షాఢ	మంచిది	మంచిది	మగ-తండ్రి, ఆడ-తల్లి	మంచిది
ఆరుద్ర	మంచిది	మంచిది	మంచిది	తల్లికిదోషం					
పునర్వసు	మంచిది	మంచిది	మంచిది	మంచిది	ఉ॥షాఢ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుష్యమి	సామాన్య దోషం	పగలు-తండ్రికి రాత్రి-తల్లికి	పగలు-తండ్రికి రాత్రి-తల్లికి	సామాన్య దోషం	శ్రవణం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
					ధనిష్ఠ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ఆశ్లేష	దోషం లేదు	శిశువు, ధనమునకు	తల్లికి	తండ్రికి	శతభిషం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
					పూ॥భాద్ర	మంచిది	మంచిది	మంచిది	శిశువునకు
మఖ	శిశువుకు	ఆడ - తల్లికి	ఆడ-తల్లికి	మంచిది	ఉ॥భాద్ర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుబ్బ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి	రేవతి	మంచిది	మంచిది	మంచిది	తండ్రికిదోషం
ఉత్తర	మగ-తండ్రికి ఆడ-తల్లికి	మంచిది	మంచిది	మగ-తండ్రికి ఆడ-తల్లికి	ప్రేగు మెడను చుట్టుకొని పుట్టినా, వర్ష్యం, దుర్ముహూర్తం, అమావాస్య, గ్రహణము, తల్లి దండ్రులు, సోదరసోదరీల జన్మనక్షత్రములయందు జననమైనచో తప్పక శాంతిచేయవలెను, నవగ్రహములకు జపము, దానములు, నక్షత్రజపము, హోమశాంతి, రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమ పూజలు, సువర్ణదానము జరిపించిన ఆయుర్దాయము, ఆరోగ్యము, భోగ భాగ్యములు కలుగును.				
హస్త	మంచిది	మంచిది	మగ-తండ్రికి ఆడ-తల్లికి	మంచిది					

జాతకరీత్యా నవగ్రహములకు మహాదశా, రవ్యాదిగ్రహ అంతర్దశా వివరములు

గ్రహములు	రవి	చంద్రుడు	కుజుడు	రాహువు	గురుడు	శని	బుదుడు	కేతువు	శుక్రుడు	మొ॥ సం॥
	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	సం-నె-రో	
రవి	0-3-18	0-6-0	0-4-6	0-10-24	0-9-18	0-11-12	0-10-06	0-4-06	1-0-0	6
చంద్ర	0-6-0	0-10-0	0-7-0	1-6-0	1-4-0	1-7-0	1-5-0	0-7-0	1-8-0	10
కుజ	0-4-6	0-7-0	0-4-27	1-0-18	0-11-6	1-1-9	0-11-27	0-4-27	1-2-0	7
రాహు	0-10-24	1-6-0	1-0-18	2-8-12	2-4-24	2-10-6	2-6-18	1-0-18	3-0-0	18
గురు	0-9-18	1-4-0	0-11-6	2-4-24	2-1-18	2-6-12	2-3-6	0-11-6	2-8-0	16
శని	0-11-02	1-7-0	1-1-9	2-10-6	2-6-12	3-0-3	2-8-9	1-1-9	3-2-0	19
బుధ	0-10-6	1-5-0	0-11-25	2-6-18	2-3-6	2-8-9	2-4-27	0-11-27	2-10-0	17
కేతు	0-4-6	0-7-0	0-4-27	1-0-18	0-11-6	1-1-9	0-11-27	0-4-27	1-2-0	7
శుక్ర	1-0-0	1-8-0	1-2-0	3-0-0	2-8-0	3-2-0	2-10-0	1-2-0	3-4-0	20

జాతక విషయములకు సంప్రదించగలరు.

నారాయణం తాండవకృష్ణచక్రవర్తి

ఎం.కాం., ఎమ్.ఎ.ఇంగ్లీష్, ఎం.ఎ.జ్యోతిష్యం.

సెల్ : 93938 18185, భూజిపేట, వరంగల్.

దేవాలయ,గృహవాస్తు,జ్యోతిష,ముహూర్త,ధర్మశాస్త్ర విషయములకు సంప్రదించగలరు.

శ్రీవిఖనస జ్యోతిర్విద్యా వాస్తు విజ్ఞాన ఆర్షధర్మపీఠం.

బచ్చుపేట, మచిలీపట్నం - 521 001.

ముత్తేవి శ్రీనివాస శశికాంత్ స్థానాచార్య, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం.

ఫోన్ : 08672-228388, సెల్ : 9440 440312

భార్గవసిద్ధాంతపంచాంగము

ప్రతి రోజు సూర్యోదయం నుండి 24 ని।।ల చొప్పున ఫలితము చూడాలి. తిథి, వార, నక్షత్రములు చూడనవసరం లేదు.

గం।।ని।।	గం।।ని।।	అది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	గం।।ని।।	గం।।ని।।	అది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
6-00	6-24	లాభం	వివాదం	ధనం	దుర్వార్త	ధనం	జయం	కష్టం	12-00	12-24	ఇష్టసిద్ధి	లాభం	రోగం	సౌఖ్యం	నష్టం	సుఖం	లాభం
6-24	6-48	ధనం	లాభం	సుఖం	మనోవ్యధ	కలహం	మిశ్రలాభం	సుఖం	12-24	12-48	కార్యహాని	లాభం	లాభం	ఫలసిద్ధి	విరోధం	భయం	శుభం
6-48	7-12	కలహం	క్షేమం	భయం	ధనం	భయం	ధనం	విరోధం	12-48	1-12	జయం	జయం	కార్యసిద్ధి	క్షేమం	కార్యసిద్ధి	శుభం	మిశ్రఫలం
7-12	7-36	అనారోగ్యం	ధనం	కష్టం	జయం	శుభం	శుభం	ధనం	1-12	1-36	ఇష్టసిద్ధి	శుభం	కార్యహాని	మిశ్రఫలం	బంధనం	సుఖహాని	కార్యసిద్ధి
7-36	8-00	చోరభయం	భూలాభం	జయం	భయం	కార్యసిద్ధి	విరోధం	జయం	1-36	2-00	సంతాపం	మిశ్రఫలం	లాభం	వివాదం	హాని	వ్యయం	జయం
8-00	8-24	శత్రువృద్ధి	ధననష్టం	సుఖం	సుఖం	జయం	జయం	జయం	2-00	2-24	వ్యయం	శుభం	వ్యర్థం	ఇష్టసిద్ధి	కలహం	జయం	జయం
8-48	9-12	సుఖం	వస్తుప్రాప్తి	భయం	భీతి	లాభం	స్నేహం	సన్మానం	2-24	2-48	విరోధం	మనస్థాపం	కార్యహాని	లాభం	జయం	సౌఖ్యం	మిశ్రఫలం
9-12	9-36	క్షేమం	ఇష్టసిద్ధి	విరోధం	లాభం	కలహం	అశుభం	కార్యహాని	2-48	3-12	లాభం	కార్యసిద్ధి	అపజయం	లాభం	కార్యభంగం	భయం	విరోధం
9-36	10-00	మిత్రవృద్ధి	సుఖం	మనోభయం	మిశ్రఫలం	జయం	మిశ్రఫలం	అనారోగ్యం	3-12	3-36	శత్రువృద్ధి	ప్రయాణం	జయం	విజయం	అశుభం	కార్యహాని	రోగపీడ
10-00	10-24	కార్యభంగం	స్త్రీలాభం	సుఖం	కార్యసిద్ధి	వృద్ధిలాభం	సౌఖ్యం	సౌఖ్యం	3-36	4-00	కలహం	లాభం	వ్యయం	అభీష్టసిద్ధి	స్నేహం	నష్ట	మనస్థాపం
10-24	10-48	సుఖం	కార్యసిద్ధి	కార్యహాని	మిశ్రఫలం	శుభం	లాభం	సంతాపం	4-00	4-24	రోగం	లాభం	సుఖం	శుభం	జయం	అపవాదులు	లాభం
10-48	11-12	జయం	కార్యహాని	మిశ్రఫలం	శుభం	లాభం	క్షేమం	భయం	4-24	4-48	లాభం	నష్టం	లాభం	క్షేమం	కలహం	భయం	కార్యసిద్ధి
11-12	11-36	కార్యసిద్ధి	వివాదం	భయం	లాభం	ఆరోగ్యం	కార్యసిద్ధి	మిత్రప్రాప్తి	4-48	5-12	కార్యసిద్ధి	గౌరవం	క్షేమం	జయం	మనోభీతి	నష్టం	లాభం
11-36	12-00	కలహం	కార్యసిద్ధి	కష్టము	శుభం	నష్టం	భీతి	జయం	5-12	5-36	నష్టం	శుభం	కార్యసిద్ధి	లాభం	జయం	జయం	సుఖం
									5-36	6-00	లాభం	లాభం	సౌఖ్యం	అశుభం	కార్యసిద్ధి	లాభం	జయం

వివాహాది శుభకార్యములందు ముఖ్యముగా తెలుసుకొనవలసినవి

1. వివాహమునకు మాఘ – ఫాల్గుణ – వైశాఖ – జ్యేష్ఠమాసములు మంచివి. కార్తీక – మార్గశిర మాసములు మధ్యమము.
2. సోమ – మంగళవారములలో వివాహము చేయరాదు.
3. **సోమవారము వివాహము చేయవచ్చునని కొన్ని గ్రంధములు తెలుపుతున్నవి. సోమవార వివాహ విషయంలో "సోమేసుపత్నీ ప్రదం" అని కొన్ని గ్రంధములలో "సోమే సపత్నీ ప్రదం" అని కొన్ని గ్రంధములలో ముద్రణ పొరపాట్లు పడుట వలన వివాహము చేయవచ్చునని కొందరు, చేయరాదని కొందరు నిర్ణయించుచున్నారు. "ఆచారః పరమో ధర్మః" అను పద్ధతిన ఏయే ప్రాంత ఆచార –వ్యవహారములనుబట్టి వారు నిర్ణయించుకొనగలరు.**
4. ఒకే నక్షత్రమందు జన్మించిన వధూవరులకు వివాహము చేయరాదు. పాదభేదము యుండవలెను.
5. కుమారుని ఉపనయనానంతరం కుమార్తె వివాహం చేయవలెను.
6. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను.
7. ఒక ఉపనయనము, ఒక వివాహము ఒక గృహమునందు ఒకే లగ్నము నందు చేయకూడదు.
8. ఇద్దరు కుమారులకు ఒకే సంవత్సరములో ఉపనయన – వివాహములు చేయరాదు. మిగతా శుభకార్యములు చేయవచ్చును.
9. ఒకే లగ్నమునందు కుమారునికి, కుమార్తెకు వివాహం చేయరాదు.
10. కుమార్తెకు, కుమారునకు ఒకే సంవత్సరంలో వివాహం చేయవచ్చును.
11. ఏకాలమందు మూడు అగ్నిహోత్రములు ఒక ఇంట యుంచరాదు.
12. అన్నదమ్ములకు ఒకే సంవత్సరంలో ఉపనయన, వివాహాదులు చేయకూడదు. ఆరు మాసములు తేడా యుండవలెను. లేదా తెలుగు సంవత్సరములు భిన్నముగా యుండవలెను. అనగా ఫాల్గుణ మాసములో ఒకరికి, వచ్చే కొత్త సంవత్సరములో చైత్ర, వైశాఖ మాసములలో మరియొకరికి చెయ్యవచ్చును.
13. దంపతులనక్షత్రములు ఏక నక్షత్రములో ఏక పాదమయిన వారికి ఎప్పుడూ కలహములు ఉండును. ముఖ్యముగా దంపతుల నక్షత్రము ఒకటే అయి రాశిభేదమున్ననూ (అనగా ఒకరిది చిత్త 2వ పాదం కన్యారాశి, మరియొకరిది చిత్త 3వ పాదం తులారాశి) లేదా పాదభేదము ఉన్ననూ దోషము లేదు. (అనగా స్త్రీది అశ్వని 1వ పాదం, పురుషునిది అశ్వని 2వ పాదం అవవచ్చును) స్త్రీ రాశికి పురుషరాశి 12 అయిన దీర్ఘాయుష్యం, స్త్రీ రాశికి పురుషరాశి 2 అయిన పనికి రాదు.

ఏకనక్షత్ర వివాహ విషయము : రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, మఘ, విశాఖ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ ఎనిమిది నక్షత్రముల విషయంలో వధూవరులకు ఏకనక్షత్రమయిన దోషం లేదు. అశ్వని, భరణి, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, మూల, శతభిషం యివి మధ్యమములు. తక్కిన నక్షత్రములు దోషము. అయితే 27 నక్షత్రములలోను కూడా ఒకే నక్షత్రం అయినప్పటికీ భిన్న పాదములు అయినచో దోషం లేదు.

14. వివాహాది శుభ ముహూర్తమునకు ఏకవింశతి మహాదోషములు లేని ముహూర్తమును నిర్ణయించవలెను.

ఏకవింశతి మహాదోషాలు : 1. పంచాంగ శుద్ధి హీనదోషం 2. సంక్రాంతి దోషం, 3. పాపషడ్వర్గము 4. కుజనవాంశ దోషము 5. కుజాష్టమము 6. భృగుషట్కము 7. కర్తరీ దోషం 8. అష్టమలగ్న దోషం 9. జన్మతః చంద్రాష్టమ దోషం 10. చంద్రషష్టాష్టరిఫ్ఫగః 11. సగ్రహ చంద్ర దోషము 12. వారదుర్ముహర్త దోషము 13. ఖర్జూరచక్ర సమాంఘ్రిదోషము 14. గ్రహణ దోషము 15. ఉత్పాత దోషము 16. క్రూరయుగ్ధిష్య దోషము 17. వేధా దోషము 18. విష దోషము 19. లగ్నాస్త దోషము 20. గండాంత దోషము 21. వ్యతీపాతవైధృతిమహా దోషములు.

శ్లో॥ కుంభాజోక్షనృయుగ్మతౌళిసదనేష్వర్కే స్థితే ఫాల్గునే । మాఘే మాధవశుక్ర యోశ్చ శుభదస్తూర్జద్వయే మధ్యమః ॥
చైత్రే మీనగతే ధనుర్భగగతే పౌషే చ యుగ్మాన్వితే-। ప్యాషాధేన శుభో ధనుర్వషయుతేఽ ప్యర్కే వివాహశుభఽ ఃు ॥ (కాలామృతం)

15. మీనరాశిలో సూర్యుడు ఉండగా చైత్రమాసం వచ్చిన మాసమునందు వింధ్యపర్వతోత్తర దేశము వారు వివాహ ముహూర్తం పెట్టరాదు. దక్షిణ దేశస్థులకు మీన, చైత్ర దోషము లేదు.

16. **వివాహం - ఆబ్దీకం :** వివాహమునకు ముందు ఆబ్దీకము ఉన్నచో ఆ ముహూర్తం పనికిరాదు. ఇది కన్యాదత విషయంలోను వరుడు, వరుని తండ్రి ఆబ్దీకములు పెట్టవలసిన విషయంలో మాత్రమే. వివాహం చేసిన నెలలోపుగా వధూవరులు ఇంట్ల వారిపై తరాలవారి ఆబ్దీకములు రాకుండా చూసుకుని వివాహ ముహూర్తం నిర్ణయించాలి.

తారాబలము చూచుక్రమము

జన్మ నక్షత్రము లగాయితు నిత్య నక్షత్రము వరకు లెక్కపెట్టి 9చే భాగించగా మిగిలిన శేషము1 జన్మతార, 2 సంపత్తార, 3 విపత్తార, 4 క్షేమతార, 5 ప్రత్యక్తార, 6 సాధనతార, 7 నైధనతార, 8 మిత్రతార, 9 పరమమైత్ర తారలు అగుచున్నవి. వీటి ఫలితములు వరుసగా 1 దేహనాశనము, 2 సంపద, 3 కార్యనాశనము, 4 క్షేమకరము లేదా కుశలము, 5 కార్యనాశము (ప్రయోజనహాని), 6 కార్యసాధన, 7 మరణము, 8 సుఖసంపదలు, 9 సుఖము గల్గును. ఈ తారలలో 2,4,6,8,9 తారలు మంచి ఫలమును 1,3,5,7 తారలు దుష్టఫలమును ఇచ్చును.

ఈ దుష్టతారలలో ప్రథమ నవకమందు జన్మతారను, ద్వితీయ నవకమందు విపత్తారను, తృతీయ నవకమందు ప్రత్యక్తారను, మూడు నవకములయందునూ నైధన తారను వర్జింపవలయును. అత్యవసర పరిస్థితుల యందు ఈదోష పరిహారార్థమై జన్మతారకు శాకములు (కూరగాయలు), విపత్తారకు బెల్లము, ప్రత్యక్తారకు ఉప్పు, నైధన తారకు నువ్వులు, బంగారములను దానమివ్వవలయునని చెప్పబడినది. **కాని నైధనతార తప్పనిసరిగా వదిలివేయవలెను.**

చంద్రబలమును చూచు క్రమము

లగ్నరాశి లగాయతు 1-3-6-7-10-11 రాశులయందు చంద్రుడుండగా ధనలాభము కార్యసిద్ధి, శుభములనిచ్చును. మిగతా రాశులయందు కార్య విఘ్నము కలుగును. విశేషమేమనగా శుక్లపక్షమున 2,5,9 రాశులయందును కృష్ణపక్షమున 4-8-12 రాశుల యందును వుండగా తల్లి కుమారుని రక్షించినట్లు చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షమున చంద్రబలమున్ను, కృష్ణపక్షమున తారాబలమున్ను ముఖ్యముగా జూచుచుండవలయును.

పంచక రహితము : 1. ముహూర్తము ఏర్పరచుకున్న నాటి తిథి, వార, నక్షత్ర, లగ్న సంఖ్యలను కలిపిన మొత్తమును 9 చే భాగించగా శేషం 3,5,7,9 వున్న ముహూర్తములు రహితమయినవని గ్రహించవలెను. శేషం 1 మృత్యుపంచకము, 2 (వహ్ని) అగ్ని పంచకము, 4 రాజపంచకం, 6 చోరపంచకం, 8 రోగ లేక వశుపంచక మందురు. ఇవి దోషం.

2. ఆదివారం రోగపంచకము, మంగళవారం చోర, అగ్నిపంచకములు, సోమవారం రాజపంచకము, బుధవారం మృత్యుపంచకమును వదిలివేయవలెను. రాజు లేక అధికార దర్శనమునకు రాజపంచకము, గృహప్రవేశమునకు చోర, అగ్ని పంచకములు, ప్రయాణమునకు చోరము, ఉపనయనమునకు రోగపంచకము, వివాహమునకు మృత్యు పంచకము ముఖ్యముగా పనికిరావు. రాత్రి చోర పంచకము, పగలు రాజపంచకం రెండు సంధ్యలలోను మృత్యు పంచకం పనికిరావు.

మతాంతరము: గత తిథి సంఖ్య, లగ్నసంఖ్యలను కలిపి 9 చే భాగించగా వచ్చు ఫలితములనే మతాంతరముగా స్వీకరించుట ఒక ఆచారము.

శుద్ధి విశేషములు

ప్రవేశేద్వాదశేశుద్ధి: యద్దేవైకాదశేతధా ప్రాశనే దశమే శుద్ధి: నవమే చౌలకర్మణి ఉపనాయేష్టమేశుద్ధిః వివాహే సప్తమేతధా
నవ వ్రైచ షట్శుద్ధిః ప్రయాణే పంచమే తధా విద్యారంభే చతుశ్శుద్ధిః । ఔషధేచ తృతీయకే ద్విశుద్ధిర్నామకరణే లగ్నశుద్ధిస్తు సంగమే ॥

గర్భాదానమునకు లగ్నశుద్ధియు, నామకరణమునకు ద్వితీయ శుద్ధియు, ఔషధ సేవనమునకు తృతీయ శుద్ధియును, వివిధ విద్యారంభములకు చతుర్థశుద్ధియు, ప్రయాణమునకు పంచమశుద్ధియు, పుంసవనమునకు షష్టమ శుద్ధియు, వివాహమునకు సప్తమ శుద్ధియు, ఉపనయనమునకు అష్టమశుద్ధియు, పుట్టు వెంట్రుకలు తీయుటకు నవమ శుద్ధియు, అన్నప్రాశనకు దశమ శుద్ధియు, యుద్ధమునకు ఏకాదశ శుద్ధియు, ప్రవేశమునకు ద్వాదశ శుద్ధియు ముఖ్యములు.

ఇంటిలో తేనెపట్టు పట్టినందుకు : ఇంటి మధ్యయందు – గృహకర్తకు మరణము, తూర్పున – ధనలాభము, ఆగ్నేయమున – అగ్నిభయము, దక్షిణమున – మరణము, నైఋతి – ధాన్యనాశనము, పడమర – మనోవిచారము, వాయువ్యమున – ధననష్టము, ఉత్తరమున – సంతానలాభము, ఈశాన్యమున బంధుమిత్ర సందర్శనము.

మొండిచేతులు మొలిచినందుకు : తూర్పున కర్తకు హాని, ఆగ్నేయమున అగ్నిభయము, నైఋతి సంతాన నష్టము, పడమర మరణము, వాయువ్యము పశునష్టము, ఉత్తరము, ఈశాన్యములయందు భార్యకు కీడు సంభవించును.

గృహములో గుడ్లగూబ ప్రవేశించినందులకు ఫలమ్ : కాపురము చేయుచున్న ఇంటిలో గుడ్లగూబ ముఖద్వారముగా ప్రవేశించిన పురుషునకు హాని, ఆరు మాసములు ఆ గృహమును వదలి శాంతిని చేసి ప్రవేశించవలెను. పశ్చిమద్వారముగా ప్రవేశించిన స్త్రీకి హాని మూడు మాసములు ఆ గృహమును వదలి శాన్తి చేసి ప్రవేశించవలెను. మిగిలిన ద్వారముల నుండి ప్రవేశించినా గృహమును వదిలి శాంతిచేసి ప్రవేశించుట మంచిది.

సగ్రహ చంద్రదోషాపవాదము : శ్లో॥ ఏకరాశిగతో వాపి నక్షత్రాంతర్గత శ్శశీ: యది చేత్సగ్రహభయం నాస్తీతి దృఢనిశ్చయః ।

తా॥ చంద్రుడు ఇతర గ్రహములతో కూడి ఏకరాశి గతుడైననూ నక్షత్రభేదము కలిగియున్న యెడల సగ్రహచంద్రదోషము లేదు. ఇట్లని దృఢనిశ్చయము.

శ్లో॥ గురు స్స్వకీయవర్గస్థో బలవా న్కంటకాశ్రితః। పశ్యంత్స్వగ్రహశీతాంశుంతద్దోషం విలయంవ్రజేత్ ॥

తా॥ బృహస్పతి స్వవర్గమందుగాని, స్వాంశయందుగాని, కేంద్రమందుగాని బలవంతుడైయుండి, ఇతరగ్రహములతో కూడియున్న చంద్రుని చూచుచున్నయెడల, సగ్రహచంద్ర దోషము లేదు.

వివాహాది శుభముహూర్త విషయములు

1. వివాహము : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు, వృషభ, మిథున, కర్కాటక, తుల, కన్య, ధను, మీన లగ్నములు మంచివి. సప్తమ (7)వ స్థానములో ఏ గ్రహము లేకుండా ఉండవలెను. అష్టమశుద్ధి చూచేది.

2. నిశ్చయ తాంబూలములకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు, అశ్వని, పున, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధనిష్ట, నక్షత్రములయందు బుధ, గురు, శనివారములయందును, లగ్నమునకు 5-9 స్థానములయందు పాపగ్రహములు లేకుండగను నిశ్చయ తాంబూలములు తీసుకొనుటకు మంచిది.

3. పెండ్లికుమారుని, పెండ్లికుమార్తెను చేయుటకు : ఆది, బుధ, గురు, శనివారములు. మంచి తిథులు పున,పుష్య, అశ్వ, అనూ, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధనిష్ట ఈ నక్షత్రములు మంచివి, మంగళవారం పెండ్లికుమారుని, పెండ్లికూతురుని చేయరాదు. పసుపు కొమ్ములను కొట్టరాదు. సోమ, శుక్రవారములు మధ్యమము సింహరాశియందు గురుడు సంచరించు కాలమందు వివాహాది శుభకార్యములు చేయరాదు.

4. పెండ్లిపీట : పెండ్లిపీట 6 అంగుళముల ఎత్తు, 37 అంగుళముల పొడవు 5 అంగుళముల వెడల్పు ఉండునట్లు చేయించవలెను.

5. నవ వధూ ప్రవేశము : విదియ, పంచమి, సప్తమి, దశమి తిథులును, బుధ, గురు, శుక్రవారములును, అశ్వ, రోహిణి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవణం, మఖ, మూల, పున, జ్యేష్ట, ధని, రేవతి నక్షత్రములు, వృషభ, మిథు, కర్కా సింహ, వృశ్చిక, ధను, కుంభ, మీన లగ్నములు మంచివి.

(వివాహమారభ్య వధూ ప్రవేశో యుగ్మేదినే షోడశవాసరాంతే) వివాహము జరిగిన 6వ రోజు మొదలు 16 రోజుల లోపున గృహప్రవేశము చెయ్యవచ్చును. ముహూర్తములు చూడనవసరం లేదు. కొత్త పెండ్లికూతురు పెండ్లియైన మొదటి సం॥రములో అత్తవారింట జ్యేష్ఠమాసములోయున్న బావగారికి, పుష్యమాసములో మామగారికి, అధిక మాసములో భర్తకు, క్షయమాసములో తనకు కీడు సంభవించును. పెండ్లియైన మొదటి చైత్రమాసములో పుట్టింట యుండరాదు. తండ్రికి హాని కలుగును. ఆషాఢమాసములో అత్తవారింట యున్న మామగారికి హాని కలుగును.

6. గర్భాధానము : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగ, పున, పుష్య, ఉత్తర, హస్త, చిత్త, అనూ, ఉ.షాఢ, శ్రవ, ధని, శత, ఉ.భాద్ర నక్షత్రములు. వృషభ, కర్కాటక, కన్య, తుల, ధను, మీన లగ్నములు. లగ్నశుద్ధి, అష్టమశుద్ధి ఉండవలెను. సంధ్యాసమయం పనికిరాదు. గురు, చంద్ర, శుక్రబలం కావలెను. ఇరువురిలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు **("వివాహము అయిన 16 రోజుల లోపున ముహూర్తములు చూడనవసరంలేదు. ఇది కొందరి అభిప్రాయము మాత్రమే").**

సత్యనారాయణ వ్రతము చేసుకొన్నరోజు రాత్రి గర్భాధానము చెయ్యరాదు. గర్భాధానము అయిన తర్వాత మరుసటి రోజున సత్యనారాయణ వ్రతము చేసుకొనవచ్చును.

గర్భిణీపతి ధర్మములు : భార్య గర్భవతిగా ఉన్నప్పుడు **"గర్భిణీ వాంఛితం ధర్మం తస్యైదద్యాత్ యధోచితం"** భార్య కోరిన ఉచితమయిన కోరికలు తీర్చవలెను. విదేశీ ప్రయాణము, చెట్లు నరకుట, ఏడవ మాసము నుండి క్షౌరము, మైధునము, తీర్థయాత్ర, శ్రాద్ధ భోజనము, నావ ప్రయాణము, వాస్తుకర్మలు, ప్రేతకర్మ నిషేధము, గర్భిణీపతి స్వ పితృకర్మలు చేయవచ్చును.

7. నిషేకము : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్వ, రోహిణి, ఉత్తర, హస్త, స్వాతి, అనూ, ఉ.షాఢ, శ్రవ, ఉ .భాద్ర నక్షత్రములు, వృషభ, మిధున, కర్కా కన్య, తుల, ధను, మీన లగ్నములు, లగ్నశుద్ధి మంచివి. అష్టమ శుద్ధి 5వ స్థానమందు గ్రహములు లేనట్టి లగ్నము మంచిది. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యముగా నున్నచో భర్తతో కలుపుటను నిషేకమందురు.

పునర్వివాహము : భార్య పోయిన వారు మరల వివాహము చేసుకొనదలచిన యెడల, చనిపోయిన భార్యయొక్క సంతానం జీవించి యున్న బేసిమాసం, బేసి సంవత్సరంలయందు సంతానము లేనియెడల సరిమాసము, సరిసంవత్సరముల యందు వివాహం చేసుకొనవలెను.

వివాహ విషయంలో తండ్రి మరణించినయెడల 1సం॥, తల్లి మరణించిన యెడల 6 మాసములు, భార్య మరణించిన యెడల 3 మాసములు, పుత్రులుగాని సోదరులుగాని మరణించిన ఒకటిన్నర మాసములు, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసం విడిచిపెట్టి వివాహం చేసుకొనవచ్చును.

స్త్రీలకు శుభముహూర్త విషయములు

8. పుంసవన, సీమంతములు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులును, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, హస్త, చిత్త, స్వాతి, పుష్య, ఉత్తరాత్రయం, పున, అనూ, శ్రవ, ధని, రేవతి నక్షత్రములును, మేష, మిథున, తుల, ధను, కుంభ లగ్నములు మంచివి. పుంసవనమునకు 3వ మాసం, సీమంతమునకు 4,6,8 మాసములు మంచివి. లగ్నమునకు 5,8,12 స్థానములలో రవి, కుజ, శని, రాహు, కేతు క్షీణ చంద్రుడు లేకుండగాను, చంద్రుడు లగ్నమున లేకుండగాను, నవమ శుద్ధిగల లగ్నమునందు పుంసవన, సీమంతములు చేయవలెను. **(గర్భాధానాది చతుర్థే మాసి పుంసవనం భవతి। గర్భాధానాద్యష్టమే మాసి సీమంన్తోన్నయనం కుర్యాత్ ॥ వైఖానస కల్పసూత్రం)**

శ్లో॥ చతుర్థషష్ఠమమాసభేదేభర్తౄ ద్యగర్భే ప్రథమం విధేయం,
సీమంత కర్మ ద్విజభామినీనాం మాసేఽష్టమే విష్ణుబలించ కుర్యాత్ ॥

తా॥ ప్రథమ గర్భమునందు 4,6,8 మాసములయందు సీమంతమును ముఖ్యముగా చేయవలెను. బ్రాహ్మణ స్త్రీలకు 8వ మాసము నందు గర్భసంరక్షణార్థముగా విష్ణుబలి కార్యక్రమమును చేయవలెను. **(ముహూర్తదర్పణం)**

9. గాజులు పెట్టుటకు : 5, 7 బేసి మాసములలో పెట్టవలెను.

10. గర్భవతియైన స్త్రీని పురిటికి తీసుకుని వచ్చుటకు : తిథి, వార, నక్షత్రములు మంచివి చూసి 7వ మాసమునందు గాని, 9వ మాసం రాగానేగాని పుట్టింటికి తీసుకొని రావలెను. మొదటి రెండు పురుళ్ళు పుట్టింట్లోను, మూడవ పురుడు అత్తవారింటిలోనే పోయవలెను.

11. బాలింతరాలికి పథ్యము : బుధ, గురు, శుక్రవారములు, పున, పుష్య, ధని, మృగ, హస్త, చిత్త, స్వాతి, రోహి, శ్రవ, శత, ఉత్త, ఉ.షాఢ, ఉ.భాద్ర, అనూ, రేవతి నక్షత్రములందు, శుభతిథులయందు మంచిది. దశమ స్థానమందు గ్రహములు లేకుండా ఉండవలెను.

12. బాలింతరాలికి స్నానమునకు : హస్త, మృగ, అనూ, రోహి, రేవతి, అశ్వ, ఉత్తర, ఉ.షాఢ, ఉ.భాద్ర, స్వాతి నక్షత్రములు. ఆది, మంగళ, గురువారములు మంచివి. 11వ రోజున చేయించవలెను.

13.బాలింతరాలు నీళ్ళు తోడుటకు : పునర్వసు – పుష్యమి – హస్త – మృగ – మూల – అనూ – శ్రవణ నక్షత్రములు, సోమ – బుధ – గురువారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, త్రయోదశి తిథులయందు 21-23-25-27-29 రోజులలో బాలింతరాలుచే జలపూజ చేయించి నూతిలో చాద వేయించి నీరు తోడించవలెను.

14. స్త్రీలు ఆభరణములు ధరించుటకు : అశ్వ – ధని – రేవ – హస్త – చిత్త – స్వాతి – విశాఖ – అనూ ఈ నక్షత్రములందు స్త్రీలు వెండి – బంగారు రత్నాభరణములు, నూతన వస్త్రములు ధరించిన మంచిది.

ధరించకూడని నక్షత్రములు : రోహిణి – ఉత్తరాత్రయం (ఉత్తర – ఉత్తరాషాఢ – ఉత్తరాభాద్ర) – పునర్వసు – పుష్యమి నక్షత్రములయందు, మంగళవారము నందు సౌభాగ్యవతియగు స్త్రీ నూతన వస్తు వస్త్రములు ధరించకూడదు.

15. స్త్రీలు కొత్త కాటుక వాడుటకు : అశ్వని – చిత్త – స్వాతి – విశాఖ – అనూ – ధని – రేవతి ఈ నక్షత్రములయందు, శుక్ర – శని – ఆదివారములయందు స్త్రీలు కొత్తకాటుకను వాడుటకు శ్రేష్ఠము.

16. శిశువును ఉయ్యాలలో వేయుటకు : విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి – త్రయోదశి తిథులు, సోమ – బుధ – గురు – శుక్రవారములు, అశ్వని – రోహిణి – మృగ – పున – పుష్య – హస్త – చిత్త – అనూ – ఉత్తరాత్రయం – రేవతి నక్షత్రములు, వృష – మిథున – కర్కా – కన్య – తుల – ధను – మీన లగ్నములు, 1-3-5 మాసములు మంచివి. అష్టమశుద్ధి చూడవలెను. శిశువును 11వ రోజుగాని, 21వ రోజుగాని, 29వ రోజు గాని వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా ముహూర్తం నిర్ణయము చేసి శిశువు యొక్క తల్లిగాని, పెద్ద ముత్తైదువుగాని శిశువుయొక్క శిరస్సు తూర్పుదిక్కుగా ఉండునట్లు చూచి బిడ్డను ఉయ్యాలలో పరుండబెట్టవలెను.

17. శిశువునకు మొలత్రాడు కట్టుటకు : అశ్వ – రోహి – మృగ – పుష్య – ఉత్తర – హస్త – అనూ – మూల – ఉ॥షాఢ – ఉ॥భాద్ర – రేవతి నక్షత్రములు, మంగళవారం, పురిటిశుద్ధి రోజున మంచిది, వెండి లేక బంగారు మొలత్రాడు 5వ మాసమునందు కట్టవలెను. మొలత్రాడునకు నల్లపూసలు, రాగికాణి, శిశువుయొక్క పురిటి సమయ మందు తీసిన బొడ్డుగాని కట్టిన గాలి దోషములు, దిష్టిదోషములు తొలగును.

18. బిడ్డను ఇల్లు కదుపుటకు : విదియ-తదియ-పంచమి-సప్తమి-దశమి – ఏకాదశి – త్రయోదశి – తిథులు, అశ్వ – రోహి – పున – పుష్య – మృగ – ఉత్తరాత్రయం – హస్త – చిత్త – అనూ – శ్రవ – ధనిష్ట – శత – రేవతి నక్షత్రములు, మేష – వృషభ – కర్కా – తుల – ధను – మీన లగ్నములు, సోమ – బుధ – గురు – శుక్రవారములు మంచివి. శిశువు పుట్టిన 3వ మాసములో ఇంటినుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకొనివెళ్ళి ఆ పైన మేనమామ ఇంటికి తీసుకొని వెళ్ళవలెను.

19. శిశువుతో అత్తవారింటికి వెళ్ళుటకు : పైన తెలిపిన వారములు, తిథులు, నక్షత్రములయందు శిశువుకు, తల్లికి తారాబలం – ఆనందాదియోగం చూచుకొని 3,5,7,9,11 బేసి నెలలయందు వెళ్ళవలెను. వారశూల లేకుండా చూడవలెను. బేసినెలలో శూన్యమాసము, మూఢమి వచ్చినచో వెళ్ళరాదు. (వారి వారి ఆచారములను అనుసరించుట మంచిది)

20. సూర్య చంద్రుల దర్శనము : శిశువు జన్మించిన 3వ నెలలో మంచి తిథి – వార – నక్షత్రములు చూసి చూపించవలెను.

21. నామకరణము : (బారసాల) నామకరణము అనగా బిడ్డకు పేరు పెట్టుట. ఈ కార్యమును పురిటిశుద్ధి అనంతరం 11–21 – 29 రోజులలో గాని, 3వ నెలలోగాని చేయుదురు, నామకరణము రోజున గ్రహశాంతులు మొ॥ జరిగించుట మంచిది. విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి – స్వాతి – అనూ – శ్ర – ధని – శతభిష నక్షత్రములు, వృషభ–మిథున – కర్కా – కన్య – తుల – ధను – మీనలగ్నములు, అష్టమశుద్ధి, పక్షచ్ఛిద్రముకాని దినములు మంచివి.

22. శిశువును భూమిపై కూర్చుండబెట్టుటకు : అశ్వని – మృగ – పుష్య – జ్యేష్ఠ ఈ నక్షత్రములు మంచివి. కుంచెడు ధాన్యం రాశిగా పోసి దానిపై కూర్చుండబెట్టవలెను. పెద్దలచే ఆశీర్వాదము చేయించవలెను.

23. అన్నప్రాశన : విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి – త్రయోదశి తిథులు, సోమ – బుధ – గురు – శుక్ర వారములు, అశ్వని – రోహిణి – మృగ – పున – పుష్య – ఉత్త – హస్త – చిత్త – స్వాతి – అనూరాధ – ఉ॥షాఢ – శ్రవ – ధన – శత – ఉ॥భాద్ర – రేవతి నక్షత్రములు, వృషభ – మిథున – కర్కా – కన్య – ధను – మీన – లగ్నములు మంచివి. **(అథ షష్ఠేమాస్యన్నప్రాశనం – వైఖానసకల్ప సూత్రం)**

పురుషులకు సరిమాసం, స్త్రీలకు బేసి మాసం చూచేది : లగ్నశుద్ధి, దశమశుద్ధి కావలెను. మగపిల్లవానికి 6,8,10,12 సరి మాసములలో చెయ్యవలెను. ఆడపిల్లకు 7,9,11 బేసి మాసములలో చెయ్యవలెను.

24. కేశఖండనము (పుట్టువెంట్రుకలు) : విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి – త్రయోదశి తిథులు, సోమ – బుధ – గురు – శుక్రవారములు, అశ్వని – మృగ – పున – పుష్య – హస్త – చిత్త – స్వాతి – శ్రవ – ధని – శత – రేవతి నక్షత్రములు, వృషభ – మిథున – కర్కా – కన్య – తుల – ధను – మీనలగ్నములు, ఉత్తరాయణమునందు, 1,3,5 సంవత్సరములలో చేయవలెను.

అష్టమశుద్ధి చూసి స్త్రీలకు సరినెలలో జరిగించవలెను. పుష్యక్షేత్రములలో కూడ జరిగించవచ్చును. **(చౌళం : అథ వర్షే ప్రథమే తృతీయేవా చౌళకం – వైఖానసకల్పసూత్రం)** శిశువు యొక్క తల్లి 5 మాసములు దాటి గర్భవతియైన యెడల పుట్టు వెంట్రుకలు తీయించరాదు. 5 సం॥లు దాటిన (పిల్ల) పిల్లవానికి తల్లి గర్భవతియైననూ కేశఖండన చేయవచ్చును.

25. చెవులు కుట్టుటకు : విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి – త్రయోదశి తిథులు, సోమ – బుధ – గురు – శుక్రవారములు, అశ్వని – మృగ – పున – పుష్య – ఉత్తర – హస్త – చిత్త – అనూ – ఉ॥షాఢ – శ్రవ – ధని – ఉ॥భాద్ర – రేవతి నక్షత్రములు వృషభ – మిథు – కర్కా – కన్య – ధను – మీన లగ్నములు, 6,7,8 మాసములందు జరిగించవలెను. అష్టమశుద్ధి, గురుబలం ఉండవలెను.

26. కన్యలకు ముక్కు కుట్టుట : అశ్వ – మృగ – పున – పుష్య – ఉత్తరాత్రయం – హస్త – చిత్త – స్వాతి – శ్రవణ – ధని – శతభిష – రేవతి నక్షత్రములయందు శుక్ల పక్షమునందు ముక్కుకుట్టవలెను.

27. అక్షరాభ్యాసం : విదియ – తదియ – పంచమి – సప్తమి – దశమి తిథులు, సోమ – బుధ – గురు – శుక్రవారములు, అశ్వని పున – పుష్య – హస్త – చిత్త – స్వాతి – అనూ – శ్రవ – రేవతి నక్షత్రములు, మేష – కర్కా – తుల – మకర – లగ్నములు, అష్టమశుద్ధి కావలెను. ఉత్తరాయణములోను, 5వ సం॥రమున జరిగించవలెను. గురు, శుక్ర మూఢములలో చేయకూడదు.

శ్లో॥ ఉదగర్కే పంచమేఽబ్దే పంచమే మాసి పంచమే దివసేఽపి చ బాలానామక్షరగ్రహణం స్మృతమ్ ॥

తా॥ 5 సంవత్సరమున 5వ మాసమున 5వ రోజు నందు బాలురకు అక్షరస్వీకరణము ఉత్తరాయణమునందు శ్రేష్ఠము. **(ముహూర్తదర్పణం)**

28. ఉపనయనము : 2,3,5,7,10 – కృష్ణపక్షమున 2,3 తిథులు, బుధ – గరు – శుక్రవారములు, అశ్వ – రోహి – మృగ – పున – పుష్య – ఉత్త – హస్త – అనూ – స్వాతి – ఉ॥షాఢ – శ్రవ – ధని – శత – ఉ॥భాద్ర – రేవతి నక్షత్రములు, వృషభ – మిథున – కర్కా – కన్య – ధను – మీనలగ్నములు, బ్రహ్మణులకు 8వ సంత్సరమున, క్షత్రియులకు పదకొండవ సంవత్సరమున, వైశ్యులకు పన్నెండవ సంవత్సరమున ఉపనయనము చేయవలెను. బ్రహ్మణులకు చైత్ర, వైశాఖ మాసములు, క్షత్రియులకు జ్యేష్ఠ,ఆషాఢమాసములు, వైశ్యులకు ఆశ్వీయుజ, కార్తీక మాసములు ఉపనయనమునకు మంచిది. అట్లుకాని యెడల అందరకునూ మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ

మాసములు ఉపనయనమునకు పనికి వచ్చును. అష్టమశుద్ధి చూడవలెను. అనధ్యయనం కూడదు. మీనచైత్రం దీనికి శుభప్రదము. గ్రహబలం, తల్లిదండ్రులకు తారాబలం చూడవలెను. కేంద్రమున పాపులుండకూడదు. ఉత్తరాయణమందు చెయ్యవలెను. **(అథ గర్భాధానాది వర్షే పంచమే బ్రహ్మవర్చసకామమాయుష్కామ మష్టమే నవమే శ్రీకామం వసంతే బ్రాహ్మణ మువనయీత ఏకాదశే గ్రీష్మే రాజన్యం, ద్వాదశే శరది వైశ్యం, ఆషోడశాద్బ్రాహ్మణ మాద్వావింశతి క్షత్రియ మాచతుర్వింశా ద్వైశ్యమితి – వైఖానసకల్పసూత్రం)**

ఋగ్వేదులకు : ఆశ్లేష, పుబ్బ, హస్త, చిత్త, స్వాతి, మూల, పూర్వాషాఢ, శ్రవణము, పూర్వాభాద్రలు, గురువారము, ధనుర్మీనములు ఉపనయనమునకు యోగ్యములు.

యజుర్వేదులకు : రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, శుక్ర వారము వృషభ, తులా లగ్నములు యోగ్యములు.

సామవేదులకు : అశ్వని, ఆరుద్ర, పుష్యమి, ఉత్తర, హస్త, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్రలు, మంగళవారము మేష, వృశ్చిక లగ్నములు శ్రేష్ఠములు.

అథర్వణ వేదులకు : మృగశిర, పునర్వసు, హస్త, అనూరాధ, రేవతి, బుధవారము, మిథున, కన్యా లగ్నములు శ్రేష్ఠములు. **(ఫలప్రదర్శిని, సర్వార్థ చంద్రిక)**

వటుని తల్లి రజస్వలా విషయము :

శ్లో॥ రజస్వలా వటోర్మాతా ఇదావాచనతః పురా । నైవోపనయనం కార్యం పరతశ్చేచ్ఛుభం జగుః ॥ (ముహూర్తదర్పణం)

శ్లో॥ అలాభే సుముహూర్తస్య రజోదోషే చ మాతరి । స్త్రియం సమ్పూజ్య తత్కుర్యాన్మాంజీబంధనముత్తమమ్ ॥ (ముహూర్తదర్పణం)

తా॥ నిశ్చయించుకొన్న మంచిముహూర్తమునకు వటుని తల్లి రజస్వల అయిన వేరే ముహూర్తము దొరకకుండిన ఒక సువాసినిని వస్త్రమాల్యాదులచే పూజించి ఆ ముహూర్తమునకే ఉపనయనముచేయవచ్చును. (ముహూర్తదర్పణం) వటుని తల్లి ఉపనయనము జరుగుచుండగా నాందీ ముఖమునకు పూర్వము రజస్వల అయిన ఉపనయనము చేయరాదు.

వటుని తల్లిగర్భిణీ విషయము :

శ్లో॥ కర్తుర్భార్యా గర్భిణీ చేద్వాస్తుకర్మోపనాయనం । షణ్మాసాత్పరత స్సోఽ పి న కుర్యాదితి శౌనకః ॥ (ముహూర్తదర్పణం)

తా॥ భార్య 6 మాసములు పైబడిన గర్భముతో యుండగా భర్త గృహ నిర్మాణ, గృహ ఆరంభ, ఉపనయనములను చేయరాదు. అంతకు పూర్వమందు చేయవచ్చును లేదా నెల పురుడు వెళ్ళిన తరువాత చేయవచ్చును.

29. దత్తత స్వీకారము : 2,3,5,7,10, శుద్ధ ఏకాదశి, త్రయోదశి తిథులు, రోహి – పున – పుష్య – ఉత్తర – ఉ॥షాఢ – ఉ॥భాద్ర – హస్త – స్వాతి – అనూ – శ్రవణం – ధనిష్ట – శత – రేవతి నక్షత్రములు, బుధ – గురు – శుక్రవారములందు జరిగించవచ్చును. లగ్నమందు శుభగ్రహములుండుట, శుభగ్రహదృష్టి మంచిది.

30. పరామర్శకు : ద్విపాద – త్రిపాద నక్షత్రములు, ధనిష్టా పంచకములు, ఆది – మంగళ – శుక్రవారములయందు పరామర్శ చేయరాదు. సంవత్సర మధ్యలో ఎప్పుడు చూచుటకు వెళ్ళినా బేసి మాసము (1,3,5,7,9,11) లలో చూడవలెను.

31. సకేశ స్త్రీని పరామర్శ చేయుటకు : వర్జ్య – దుర్ముహూర్తములు – పంచపర్వములు – మంగళవారం – శుక్రవారం వీటిని తప్పించి సకేశిగా ఉన్న విధవాస్త్రీని, భోజనము చేసిన తర్వాత వెళ్ళి పరామర్శించవలెను. ఈ విషయంలో ద్విపాద, త్రిపాద నక్షత్ర విచారణ అవసరము లేదు.

32. భార్యతో సంగమము చేయకూడనివి : పగటి భాగము, సంధ్యాకాలము, పర్వదినములు, తండ్రి లేక తల్లి తద్దినము పెట్టిన రోజున, జాతా శౌచము, మృతాశౌచదినములు, పురుడు, మైల, దుష్ట నక్షత్రములయందు భార్యతో గర్భాదానము చేయరాదు.

విషఘడియలలో చేయతగినవి :– శ్లో॥ స్నానే దానే జపే హోమే వైశ్వదేవే సురార్చనే। ప్రాయశ్చిత్తే తథా శ్రాద్ధే విషనాడీ ప్రశస్యతే ॥

తా॥ స్నానము, కన్యాప్రదానముగాక ఇతరములైన దానములు, జపము, వైశ్వ దేవాదిహోమము, దేవతార్చన, ప్రాయశ్చితము, శ్రాద్ధము వీటికి విషఘడియలు మంచివి.

శ్లో॥ శుక్రపంచసహస్రాణి। బుధ పంచశతానిచ। లక్షమేకంతు దోషాణాం। గురుణకేంద్ర వ్యపో హతి॥.

తా॥ కేంద్రమందు శుక్రుడున్న 5000 దోషములు, బుధడున్న 500 దోషములు గురుడున్న లక్ష దోషములు హరించును.

శో॥ లగ్నస్థోభార్గవో జీవో। యదివా చంద్రనందనః। నాశయద్యఖిలాన్ దోషాన్। తూల సంఘు మివానలః।

తా॥ లగ్నమందు గురు–శుక్ర–బుధులున్ననూ లేక ఏఒక్కరున్ననూ అగ్ని దూదిని దహించునట్లు సకల దోషములు హరించును.

వ్యవసాయ విషయములు

1. క్రొత్త భూమిలో కృషికి ప్రవేశించుటకు : అనూ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధని, మఖ, అశ్వని, ఉత్తరాత్రయం, రేవతి, మూల నక్షత్రములు ఆది, మంగళ, బుధ, శుక్ర వారములయందు ప్రవేశించుటకు మంచిది. సోమవారము మధ్యమము, రిక్త, దగ్ధ తిథులు, ప్రతిపత్తు, అమావాస్య, అవమ, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాత ఈ యోగములు, విష్టి లేక భద్ర కరణంబులు విడిచి తక్కిన దినములలో భూమిలో కృషికి ప్రవేశించుటకు మంచిది.

2. ఏరువాకకు, దుక్కిదున్నుటకు : అశ్వని, రోహి, మృగ, పునర్వసు, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉ॥షాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిష, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములందును, ఆది, మంగళ, గురువారములందును, వృషభ, మిథున, కన్య, ధను, వృశ్చిక, మీన లగ్నములయందు వ్యవసాయం, హలకర్మకు మంచిది. మేషలగ్నమున పశునాశనము, కర్కాటకమున వర్షం వలన నాశనము, సింహమున విషజంతు భయం, తులయందు ప్రాణహాని, మకరమున సస్యనాశనం, కుంభమున చోరభీతి కల్గును.

3. విత్తనములు చల్లుటకు : అశ్వ, హస్త, పుష్య, చిత్త, రేవతి, మృగ, అనూ, రోహి, ఉత్తరాత్రయం, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ట, శతభిషం ఈ 17 నక్షత్రములలో విత్తనములు జల్లిన ఫలించును. ఇంకా వన్నెగల విత్తనములు – ఆ రంగుగల గ్రహవారములందు అన్ని విధములైన విత్తనములు జల్లిన శుభం చేకూరును. బుధ, గురు, శుక్రవారములలో శుభము పైన చెప్పిన ఏరువాక లగ్నములలో మంచిది. పంట బాగా పండును.

4. పొలిపెట్టుటకు : అశ్వ, రోహి, పున, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతి ఈ నక్షత్రములు. గురు, శుక్ర, ఆదివారములు, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు మంచివి.

5. వరి ఆకు ఊడ్చుటకు : అశ్వ, రోహి, మృగ, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ధని, రేవతి నక్షత్రములు, సోమ, బుధ, గురు, శుక్రవారములు. రిక్త తిథులు, చవితి, నవమి, చతుర్దశి తిథులు మొలక పైరు ఊడ్చుటకు శుభం.

6. పంట కుప్పవేయుటకు, నూర్చుటకు : తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు. బుధ, గురు, శుక్రవారములు, అశ్వ, రోహి, మృగ, పుష్య, చిత్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, ధని, ఉత్తరాత్రయం, పూర్వాత్రయం, రేవతి నక్షత్రములు మంచివి.

7. క్రొత్తధాన్యం పొలమునుండి తెచ్చుటకు : చిత్త, రేవతి, మృగ, అనూరాధ, పుష్య, హస్త ఈ 6 నక్షత్రములు. సోమ, గురు, శుక్రవారములు మంచివి.

8. ధాన్యం దంచుటకు : మఖ, పుబ్బ, అనూ, జ్యేష్ట, మూల, రేవతి నక్షత్రములతో కూడిన సింహలగ్నమునందు మంచిది.

9. క్రొత్త ధాన్యాన్నమును భుజించుటకు : అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, మూల, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి నక్షత్రములు. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథులు, మేష, వృశ్చిక, మీన లగ్నములందు అష్టమ చంద్రుడు లేకుండా శని గురువారములయందు మంచిది.

10. పొగాకునారు పోయుటకు : అశ్వ, భరణి, మృగ, ఆరుద్ర, పుష్య, స్వాతి నక్షత్రములు. ఆది, మంగళ, గురువారములు మంచివి.

11. ప్రత్తిచేను వేయుటకు : ఆది, గురువారములలోను, కర్కా, కన్య, మీన, లగ్నములు. అశ్వ, భరణి, మృగ, హస్త, పున, పుష్య, స్వాతి, మూల, రేవతి నక్షత్రములు మంచివి.

12. అరటిమొక్కలు, మామిడి మొక్కలు వేయుటకు : పుష్య, ఉ॥భాద్ర, మఖ, అశ్వ, అనూ, ఉత్తర, రేవతి నక్షత్రములు. మేష, వృషభ, వృశ్చిక, కన్యాలగ్నములు. తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు. బుధ, గురు, శుక్రవారములు మంచివి.

13. ఖర్జూర, పోక, కొబ్బరి తోటలు వేయుటకు : అశ్వ, పుష్య, హస్త, మృగ, అనూ, మూల నక్షత్రములందును, బుధ, గురు, శుక్రవారములు. స్థిర లగ్నములందును. శుభ తిథులయందును పై మొక్కలు వేసినచో ఫలప్రదమగును.

14. కంది, శెనగ, పెసర, మినుము, గోధుమ విత్తనములు చల్లుటకు : మూల, ఉత్తరాత్రయం, శ్రవ, మృగ, పున, ధని, రేవతి, రోహి, అనూ, స్వాతి ఈ 12 నక్షత్రములు. కర్కాటక, ధను, తుల, వృషభ, సింహ, వృశ్చిక, కుంభ లగ్నములు, బుధ, గురు, శుక్రవారములు మంచివి. మూల, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, అనూ, విశా, మఖ, శ్రవణ, రేవతి, పుష్యమి ఈ 10 నక్షత్రములలో సమస్తజాతి విత్తనములు కట్టగా కట్టిన నిలువకు శుభం.

15. జామ, బత్తాయి, నిమ్మ, దానిమ్మ పంటలకు : అశ్వని, భరణి, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష, పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ట, రేవతి నక్షత్రములు, బుధ, గురు, శుక్ర, శని, ఆది వారములు మంచివి.

16. గుమ్మడి, చిక్కుడు, పొట్ల, కాకర, బీర, దోస పాదులకు : అశ్వని, భరణి, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు. బుధ, గురు, శుక్రవారములు.

17. పూలమొక్కలు వేయుటకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారములు. అశ్వని, రోహి, మృగ, స్వాతి, హస్త, శ్రవ, పుష్యమి, నక్షత్రములు. మిథున, కన్య, ధను, మీనలగ్నములు మంచివి.

మత్స్య పరిశ్రమకు శుభముహూర్తములు

1. పొలములో చేపల చెరువు త్రవ్వించుటకు : రోహిణి, పుష్యమి, మఖ, హస్త, అనూరాధ, పూర్వాషాఢ, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, శుభ తిథులు, బుధ, గురు, శుక్రవారములు, శుభమాసములు మంచివి.

2. గాలము ముహూర్తము : రోహి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ, పూ॥షాఢ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు. సోమ, బుధ, గురు, శుక్రవారములు. పాడ్యమి, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, వృష, మిథు, కర్కా, తుల, మకర, మీన, కుంభలగ్నములు శుభం కలిగించును.

3. రొయ్య విత్తనం (సీడ్) చేప పిల్లలు చెరువులలో వేయుటకు : అశ్వని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, ఆశ్లేష. ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణ, రేవతి నక్షత్రములు. 2,3,5,7,9,10,11,12,15 తిథులు మంచివి.

4. వల నీటిలో తడుపుటకు : అశ్వని, రోహి, స్వాతి, శ్రవణ, అనూ, పుష్య, జ్యేష్ఠ, హస్త, పున, ఉత్తర, శతభిష, మూల నక్షత్రములు. ఆది, సోమ, బుధవారములు. పాడ్యమి పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, పౌర్ణమి తిథులు మంచివి.

5. పడవలు తయారుచేయుటకు : బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, రోహి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, ఉత్తరాత్రయం, శ్రవ, అనూ, రేవతి, 2,3,5,7,10,13 తిథులు వృష, మిథు, కర్కా, తుల, మకర, మీన లగ్నములు శుభం.

6. వల ముడుచుటకు : రోహి, పుష్య, ఉత్తర, ఉత్తరాషాఢ, ఆర్ద్ర, శ్రవ, ధని, శతభిషా నక్షత్రములందు సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

7. బోట్లు, పడవలు ప్రయాణమునకు : 2,3,5,7,10,13 తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారములు. అశ్వ, మృగ, పున, పుష్య, హస్త, అనూ, జ్యేష్ఠ, శ్రవణ, ధని, రేవతి నక్షత్రములు. మేష, వృషభ, కర్కా, కన్య, తుల, ధను, మీనలగ్నములు మంచివి.

8. పడవలు నీటిలో దింపుటకు : సోమ, గురు, శుక్రవారములు అశ్వ, మృగ, హస్త, చిత్త, మూల, ఆశ్రేష, మఖ, పుబ్బ, పూ॥షాఢ, పూ॥భాద్ర, విశాఖ, రేవతి నక్షత్రములు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, పౌర్ణమి, బహుళ పాడ్యమి తిథులు. మేష, మిథు, కర్కా, తుల, మకర, మీన లగ్నములు మంచివి.

పశుసంబంధ విషయము

1. **దూడలకు దుక్కికి మప్పుటకు :** అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, శ్రవ, ధని, రేవతి, 2,3,5,7,10,11, శుద్ధ త్రయోదశి తిథులు, ఆది, సోమ, గురు, శుక్రవారములు మంచివి.

2. **పశువులను క్రొత్తగా తెచ్చుటకు :** భరణి, కృత్తిక, ఆరుద్ర, అనూ, మూల, మఖ, స్వాతి, పున, చిత్త, మృగశిర నక్షత్రములు, మంగళ, శని, ఆదివారములలో కొనుటకు మంచిది.
3. **పశువులకు బంధం వేయుటకు :** రేవతి, అశ్వని, పుష్య, పుబ్బ, మృగశిర, మూల నక్షత్రములు, గురు, శుక్ర, ఆదివారములు మంచివి.
4. **క్రొత్తగా పశువులను కాడి పూన్చుటకు :** ఆది, గురువారములలోను, శతభిషం, విశాఖ, హస్త, పునర్వసు, రోహి, జ్యేష్ట, భరణి, అశ్వని, రేవతి నక్షత్రములు మంచివి.
5. **పోతులను పూన్చుటకు :** భరణి, చిత్త, శ్రవ, రోహి, ఉత్తరాత్రయం నక్షత్రములు. శనివారం, చవితి, అష్టమి, నవమి, చతుర్ధశి, అమావాస్య తిథులు దుక్కి కప్పుటకు, కాడి పూన్చుటకు శుభం.
6. **పశువులను కొనుటకు :** విశాఖ, రేవతి, పుష్య, ధని, శత, అశ్వ, హస్త, పున, జ్యేష్ట నక్షత్రములు, బుధ, గురు, శుక్రవారములు మంచివి.
7. **పశువులను అమ్ముటకు :** పుబ్బ, పూ॥షాఢ, పూ॥భాద్ర, ధనిష్ట, జ్యేష్ట, మృగశిర, రేవతి, విశాఖ, ఆశ్రేష, మఘ, అశ్వని నక్షత్రములు లాభదాయకమైనవి.
8. **పశువులను కట్టుటకు, పశువులశాల వేయుటకు :** మృగశిర, పూ॥భాద్ర, మూల, అశ్వని, పుష్యమి, హస్త, నక్షత్రములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

వ్యాపార సంబంధ శుభముహూర్త విషయము

1. **బట్టల దుకాణము ప్రారంభించుటకు :** అశ్వని, రోహిణి, పునర్వసు, ఉత్త, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథులునూ, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.
2. **కిరాణా దుకాణము :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులందు అశ్వని, రోహిణి, మృగశిర, పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందు ఆది, సోమ, బుధ, గురు శుక్రవారములందు లాభదాయకము.

3. **ఎలక్ట్రికల్ షాపులు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, పూర్ణిమ తిథులందు మంగళ, బుధ, శుక్రవారములందు రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, అనూరాధ, ఉత్తరాభాద్రలు మంచివి.
4. **బంగారు వెండి నగల వ్యాపారం :** విదియ, తదియ పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, తిథులు అశ్వని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.
5. **ఇనుము, స్టీలు వ్యాపారం :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథులు శుక్లపక్షచతుర్దశి మంచిది. శని, సోమ, బుధవారములు అశ్వని, రోహిణి, మృగశిర, పుష్యమి, అనూరాధ, స్వాతి, ఉత్తరాభాద్ర నక్షత్రములు మంచివి.
6. **మందుల షాపులు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి తిథులు, ఆది, మంగళ, బుధవారములు, రోహిణి, మృగశిర, ఉత్తర, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, ధనిష్ట నక్షత్రములు మంచివి.

7. **రేడియో, టి.వి, వాచ్ దుకాణములు :** పంచమి, సప్తమి, దశమి, తిథులందునూ, సోమ, బుధ, గురు, శుక్ర, శనివారములందు రోహిణి, మృగశిర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరా భాద్ర నక్షత్రములు శుభములు.
8. **ఫ్యాన్సీ షాపులు :** విదియ, తదియ, పంచమి, సప్తమి తిథులందు సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, శ్రవణం, ధనిష్ట నక్షత్రాలు మంచివి.

9. **స్టేషనరీ దుకాణాలు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులందు సోమ, బుధ, గురు, శుక్రవారములు రోహిణి, మృగశిర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర నక్షత్రములందు ప్రారంభించిన ధనలాభం కలుగును.
10. **పండ్ల దుకాణాలు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులందునూ, సోమ, బుధ, గురు, శుక్రవారములు. రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు లాభదాయకము.
11. **గృహ ఫర్నిచర్ దుకాణములు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులందునూ, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతులు లగ్నబలం కూడా ఉంటే లాభదాయకంగానుండును.
12. **రైస్ మిల్లులు ప్రారంభించుటకు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి తిథులందునూ, సోమ, బుధ, గురు, శుక్ర వారములందునూ, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, చిత్త, స్వాతి, అనూ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందునూ, స్థిర లగ్నములందునూ, చతుర్థ అష్టమశుద్ధికావలెను.
13. **సైకిల్, మోటరు సైకిళ్ళ వ్యాపారమునకు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు. మంగళ, బుధ, గురు, శుక్రవారములందునూ, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, స్వాతి అనూరాధ, ఉత్తరాభాద్ర రేవతి, నక్షత్రములందునూ స్థిరలగ్నములు మేష, వృశ్చికము కూడా బలీయమైనవి.

14. **చిట్ ఫండ్ వ్యాపారమునకు :** తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి తిథులు. బుధ, గురు వారములందు అశ్వని, రోహిణి, మృగశిర, ఉత్తర, స్వాతి, అనూరాధ,ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందునూ, వృషభ, మిథున, కర్కాటక, తుల, ధనస్సు, మీన లగ్నములు సప్తమమందు బలీయమైన శుభగ్రహం ఉండుట చాలా మంచిది.
15. **సినిమా, ఫిలిండిస్ట్రీబ్యూషన్ వ్యాపారమునకు :** సోమ, బుధ, గురు, శుక్రవారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులందునూ, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, స్వాతి, అనూరాధ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందునూ సప్తమశుద్ధి, శుక్రుడు బలియముగా నున్నయెడల ఈ వ్యాపారమందు అధిక లాభములు.

16. **పుష్పముల దుకాణము :** సోమ, గురు, శుక్రవారములు రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాషాఢ, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు మంచివి.
17. **లిక్కరు వ్యాపారమునకు :** మత్తుపానీయాలు, లిక్కర్ల వ్యాపారమునకు మేష, వృషభ, కర్కాటక, తుల, ధనస్సు, మకర, కుంభ, మీనలగ్నములందునూ, మంగళ, శని, ఆదివారములందునూ విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు, భరణి, ఆరుద్ర, ఆశ్లేఖ, మఖ, పుబ్బ, జ్యేష్ట, మూల, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర నక్షత్రములందు మంచిది.
18. **హోటల్ వ్యాపారమునకు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనురాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు మంచివి.
19. **ఫైనాన్స్ వ్యాపారమునకు :** అష్టమశుద్ధితో కూడిన లగ్నమందునూ, స్వాతి, పునర్వసు, పుష్యమి, ధనిష్ట, శ్రవణం, శతభిషం నక్షత్రములు చరలగ్నములందునూ 5,9 స్థానములందు శుభులుండగా అప్పులు యిచ్చేది. మంగళవారం, సంక్రమణ దినమందు హస్తతో కూడిన ఆదివారం అప్పుతీసుకోకూడదు.

విద్యా సంబంధ శుభ ముహూర్తములు

అక్షరాభ్యాసం : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు, అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆరుద్ర, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, రేవతి, నక్షత్రములు. ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములు మేష, కర్కాటక, తుల, మకర, మీనలగ్నాలు, శుభం. ఉత్తరాయణంలో 5వ సం॥లో చేయాలి. అష్టమశుద్ధి తప్పని సరి గురు, శుక్రమూఢములలో చేయరాదు.

వేద విద్యలకు : విదియ, తదియ, పంచమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు, అశ్వని, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు ఉన్నపుడు, ద్విస్వభావ రాశుల లగ్నం అయినా మిక్కిలి శుభకరం.

గణితశాస్త్ర, కంప్యూటర్ విద్యలకు : రోహిణి, ఆరుద్ర, పుష్యమి, హస్త, అనూరాధ, శతభిషం, పూర్వాభాద్ర, రేవతి నక్షత్రాలు, బుధ, గురు, వారాలు మిక్కిలి మంచివి. ఈ శుభఘడియలలో గణిత, కంప్యూటర్ విద్యను అభ్యసించిన అన్ని విధాలుగా యోగిస్తుంది.

భాషా విద్యాభ్యాసాలకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు, ఆది, మంగళ, శనివారములు, భరణి, కృత్తిక, ఆరుద్ర, మఖ, పుబ్బ, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శతభిషం, పూర్వాభాద్ర, రేవతి నక్షత్రాలు మంచివి.

వైద్య విద్యలకు : అశ్వని, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష. హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి, ఆది, సోమ, మంగళవారాలు మంచివి.

వ్యాకరణం నేర్చుకోవటానికి : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు. అశ్వని, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ నక్షత్రాలు. సోమ, బుధ, గురు, శుక్రవారాలు శుభం.

న్యాయశాస్త్ర అభ్యాసాలకు : అశ్వని, రోహిణి, పునర్వసు, పుష్యమి, స్వాతి, శ్రవణం, హస్త, శతభిషం నక్షత్రాలు. సోమ, మంగళ, బుధవారాలు మంచివి.

చిత్ర లేఖనమునకు : ఆది, సోమ, మంగళ, శుక్రవారాలు, విదియ, పంచమి, సప్తమి, ఏకాదశి తిథులు, అశ్వని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాషాఢ, శ్రవణం, పూర్వాభాద్ర, రేవతీ నక్షత్రాలు శుభం.

సంగీత నాట్యములకు : సోమ, బుధ, గురు, శుక్రవారాలు. ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, పుష్యమి, హస్త, జ్యేష్ఠ, శతభిషం, ఆరుద్ర, ధనిష్ఠ, రేవతి నక్షత్రాలు మంచివి.

ధర్మశాస్త్ర, అర్షశాస్త్ర పురాణాదివిద్యలకు : అశ్వని, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి, నక్షత్రాలు బుధ, గురు, శుక్రవారాలు పంచమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు మంచివి.

తబలా. వీణ, మొదలగు వాయిద్యాలకు : అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ. శతభిషం, రేవతి నక్షత్రాలు బుధ, గురు, శుక్రవారాలు, పంచమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు మంచివి.

గృహ సంబంధ వస్తువులు ఉపయోగించుటకు శుభముహూర్తములు

1. **బంగారం, వెండి, స్టీలు, పాత్రలందు భుజించుటకు :** బుధ, గురు, శుక్రవారములందు అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందునూ, అమృత యోగమునందునూ, బంగారం, వెండి, స్టీలు పాత్రలందు భోజనం చేయుటకు మంచిది.
2. **మంచమునకు నవ్వారు, నులక వేయుటకు :** ఆదివారం–లాభము, సోమవారం – సుఖదాయకము, మంగళవారం – సంతాన సౌఖ్యం, బుధవారం – రోగభయం, గురువారం – ధనప్రాప్తి, కుటుంబ సౌఖ్యం, శుక్రవారం – లక్ష్మీప్రాప్తి, సుఖం, శనివారం – రోగపీడలు, మృత్యుభయము కలుగును.
3. **క్రొత్త చెప్పులు ధరించుటకు :** బుధ, శని, ఆదివారములందునూ, కృత్తిక, ఆరుద్ర, మృగశిర, మఖ, పుబ్బ, ఆశ్లేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, రేవతి, నక్షత్రములందునూ చెప్పుల దుకాణం ప్రారంభించుటకు, క్రొత్త చెప్పులు కొనుటకు, ధరించుటకు చర్మంతో తయారు చేసే పనులు ప్రారంభించుటకు మంచిది.
4. **కుర్చీలు, మంచము, టేబుల్స్ వాడుటకు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులందునూ, బుధ, గురువారములందునూ, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు చాలా మంచిది.
5. **కార్లు, సైకిళ్ళు, లారీలు మొదలగు క్రొత్త వాహనములు ఉపయోగించుటకు** : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుద్ధఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ, తిథులందునూ, సోమ, బుద, గురు, శుక్రవారములందునూ, అశ్వని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణ నక్షత్రములందునూ వృషభ, మిధున, కర్కాటక, కన్య తుల, మీన లగ్నములు అష్టమ శుద్ధి పగటి భాగమునందు మంచిది. రాత్రియందు కూడదు.

6. **గ్యాస్‌స్టోవ్, ఫ్రిజ్, మిక్సీ గ్రైండర్, యిత్యాది వస్తువులు వాడుటకు :** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథులందునూ మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములందునూ కుజహోరలో, వర్జ్యం, దుర్ముహూర్తము లేకుండా ఉపయోగించిన యెడల ఆ వస్తువు త్వరగా పాడవదు.

బల్లి పడుట వలన కలుగు శుభా శుభములు

పురుషులకు		స్త్రీలకు		పురుషులకు		స్త్రీలకు	
తలమీద	కలహం	తలమీద	ప్రాణభయం	వ్రేళ్ళపై	స్నేహితులరాక	గోళ్ళపై	కలహం
బ్రహ్మరంధ్రం	మృత్యువు	కొప్పుపై	రోగభయం	కుడిభుజం	కష్టం	కుడిభుజం	రతిసౌఖ్యం
ముఖము	ధనలాభం	పిక్కలు	బంధుదర్శనం	ఎడమభుజం	అగౌరము	బాహువులు	భూషణప్రాప్తి
ఎడమకన్ను	శుభం	ఎడమకన్ను	భర్తప్రేమ	తొడలపై	వస్త్రనాశనము	ఎడమభుజం	సుఖం
కుడికన్ను	అపజయం	కుడికన్ను	మనోవ్యధ	కుడిపాదం	సుఖం	తొడలయందు	వ్యభిచారం
నుదురు	బంధువిరోధం	వక్షమున	సుఖము	ఎడమపాదం	కష్టము	మొకాళ్ళలందు	కష్టము
కుడిచెంప	దుఃఖం	కుడిచెంప	పుత్రలాభం	పాదమువెనుక	ప్రయాణము	కుడికాలిపై	శత్రునాశనం
ఎడమచెవి	లాభం	కుడిచెవి	ధనలాభం	కాలివ్రేళ్ళు	రోగపీడ	కాలివ్రేళ్ళు	పుత్రలాభం
పైపెదవి	కలహం	పైపెదవి	విరోధములు				
క్రిందిపెదవి	ధనలాభం	క్రిందిపెదవి	వస్తులాభం				
రెండు పెదాలపై	మృత్యువు	రెండుపెదాలు	కష్టం				
నోటియందు	రోగప్రాప్తి	స్థనములందు	అధికదుఃఖం				
ఎడమమూపు	జయం	వీపుయందు	మరణవార్త				

తొండప్రాకినను ఇదేఫలం చూచేది. తొండ బల్లి శరీరముపై ఎచ్చట పడిననూ వెంటనే తలస్నానం చేసి, నూనె, నెయ్యి, ఆముదం, కలిపి దీపం పెట్టి ఉప్పు నైవేద్యం పెట్టి ఇష్టదైవమును ప్రార్థించాలి. బల్లితలపై నుండి క్రిందకు దిగిన మంచిదికాదు. క్రిందినుండి పైకి ప్రాకి వెంటనే దిగిన మంచిది.

ప్రయాణ విషయములు

మంచి నక్షత్రములు : అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ట, రేవతి ఇవి ఉత్తమ నక్షత్రాలు రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషం, మధ్యమ నక్షత్రాలు.

మంచి తిథులు : శుక్ల పక్షం నందును మరియు బహుళ పక్షం నందును విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి మరియు శుక్లత్రయోదశి, తిథులు, మంచివి, ఏరోజు ఏ దిక్కుకు ప్రయాణం చేయొదుమో దాని ప్రకారం నిర్ణయించవలెను.

ప్రయాణమునకు కూడని తిథి, వార, నక్షత్ర లగ్నములు

దిక్కులు	వారము	తిథి	నక్షత్రం	లగ్నం
తూర్పు	శని,సోమ	పాడ్యమి,నవమి	జ్యేష్ట,ధనిష్ట	తుల,కుంభ
ఆగ్నేయం	గురు,శని	తదియ,ఏకాదశి	--	మకర
దక్షిణం	గురు	పంచమి,త్రయోదశి	అశ్వని,శ్రవణ	వృశ్చి,మీన
నైఋతి	సోమ,శుక్ర	చవితి,ద్వాదశి	--	కర్కాటక
పడమర	ఆది,శుక్ర	షష్టి,చతుర్దశి	రోహిణి,పుష్యమి	సింహ,ధను
వాయువ్యం	ఆది,మంగ	సప్తమి,పూర్ణిమి	--	మేష
ఉత్తరం	మంగ,బుధ	విదియ,తదియ	పుబ్బ,హస్త	వృష,కన్య
ఈశాన్యం	బుధ	అష్టమి,అమావాస్య	--	మిధున

ప్రయాణమునకు దగ్ధయోగములు

శుక్లపక్షం మరియు బహుళ మందును తదియా బుధవారం, పంచమి మంగళవారం, షష్టి, గురువారం, అష్టమి శుక్రవారం, నవమి శనివారం, ఏకాదశి సోమవారం, ద్వాదశి ఆదివారం ఇవి ప్రాయణమునకే కాకుండా ఇతర కార్యములకు కూడా వర్జింపవలెను.

"తెల్లవారుఝామున ప్రయాణములకు వార,శూలదోషం లేదు."

ప్రయాణమునకు ఆనందాదియోగములు

నక్షత్రం	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగములు	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగములు
అశ్వ	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	ఆనందాదియోగం15ది॥ కార్యసిద్ధి	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	లంబ 3దిన కష్టం, నష్టం
భర	ఆరు	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	అవమానం,కాలదండ,27ది॥	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	ఉత్పాత 4 దిన ద్రవ్యనాశనం
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	దూమ్రు 8 ది॥ సొమ్ము నష్టం,	అనూ	ఉ.షా	శత	అశ్వ	మృగ	ఆశ్లే	హస్త	మృత్యు 10 రోజు సర్పదర్శనం
రోహి	పుష్య	ఉత్త	విశా	పూ.షా	ధని	రేవ	ధాత్రి 4 ది ॥ కార్యలాభం	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆరు	మఖ	చిత్త	కాల 5 రోజు అవమానం
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వ	సౌమ్య 30 దిన సర్వసౌఖ్యం	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధి 7 దిన కార్యసిద్ధి
ఆరు	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ధ్వాంక్ష 5 దిన కార్యహాని	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	శుభ 6 దిన కార్యలాభం
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	ధ్వజ 10ది॥ కార్యసిద్ధి	ఉ.షా	శత	అశ్వ	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృత 2దిన కార్యసిద్ధి
పుష్య	ఉత్త	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	శ్రీవత్స 3ది॥ లాభం	అభి	పూ.షా	భర	ఆరు	మఖ	చిత్త	జ్యేష్ఠ	ముసల 8 దిన దు:ఖం
ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వ	మృగ	వజ్ర 2 ది॥ కార్యనాశనం	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా 10దిన చెరువు గల్గును
మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆరు	ముద్గ 1 దిన కలహం	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	పూ.షా	మాతంగ 2ది॥ అశ్వలాభం
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృతి	పున	ఛత్ర 3 దిన స్త్రీలాభం	శత	అశ్వ	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	రాక్షస 9దినమిత్ర కలహం
ఉత్త	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్ర 5దిన సన్మిత్రలాభం	పూ.భా	భర	ఆరు	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభి	చర 8 దిన దుర్వార్తాశ్రవణం
హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వ	మృగ	ఆశ్లే	మానస 2 దిన కార్యలాభం	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	సిద్ధి 3దిన శుభాశుభమిశ్రమం
చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆరు	మఖ	పద్మ 1 దిన ఐశ్వర్యప్రదం	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	పూ.షా	ధని	వర్ధమా॥శవది॥10ది ఉత్తమం

నక్షత్రం	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్వని	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ	అమృ	సిద్ధ
భరణి	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ
రోహిణి	సిద్ధ	అమృ	అమృ	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ
మృగశిర	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	మృత్యు	సిద్ధ
ఆర్ద్ర	సిద్ధ	సిద్ద	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
పునర్వసు	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్యమి	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	మృత్యు
ఆశ్లేష	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ద	సిద్ధ	మృత్యు
మఘ	మృత్యు	మృత్యు	సిద్ధ	అమృ	అమృ	మృత్యు	మృత్యు
పుబ్బ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు
ఉత్తర	అమృ	సిద్ధ	అమృ	అమృ	మృత్యు	అమృ	మృత్యు
హస్త	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ	మృత్యు
చిత్త	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ
స్వాతి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	అమృ

అమృతాది యోగములు

నక్షత్రం	ఆది
విశాఖ	మృత్యు
అనూరాధ	మృత్యు
జ్యేష్ఠ	మృత్యు
మూల	అమృ
పూ.షా	సిద్ధ
ఉ.షా.	అమృ
శ్రవణం	అమృ
ధనిష్ఠ	మృత్యు
శతభిషం	సిద్ధ
పూ.భా	సిద్ధ
ఉ.భా	అమృ
రేవతి	అమృ

సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
సిద్ధ	సిద్ధ	సిద్ధ	ప్రబ	మృత్యు	సిద్ధ
సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ	సిద్ధ
ప్రబ	సిద్ధ	అమృ	సిద్ధ	ప్రబ	సిద్ధ
మృత్యు	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అమృ	సిద్ధ	ప్రబ	సిద్ధ	మృత్యు	సిద్ధ
సిద్ధ	సిద్ధ	మృత్యు	మృత్యు	సిద్ధ	అమృ
సిద్ధ	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	మృత్యు
సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ

అమృ – అమృత యోగము, సిద్ధ – సిద్ధయోగము
ప్రబ – ప్రబలారిష్టము మృత్యు – మృత్యు యోగము

వధూవరుల జాతకంలో పరిశీలించవలసిన విషయములు

కుజదోష విచారణ :

శ్లో॥ పాతళేపి ధనౌరంధ్రే జామిత్రే చాష్టమేకు జే
స్థితః కుజః పతింహతి నచేచ్ఛు భయుతేక్షితః ।
ఇందోరవుక్త గేహేషు స్థిత ः భౌమోధవాశనిः
పరితహంతాస్త్రియాశ్చైవం వరస్య యది స్త్రీ మృతి ः

జన్మలగ్నము-చంద్రలగ్నముల లగాయితు 2,4,7,8,12 రాశల యందు కుజుడు ఉన్నయెడల దానిని కుజదోషంగా పరిగణించాలి. ఈ కుజదోషం యిరువురికీ ఉన్ననూ లేదా ఇరువురికీ దోషం లేకున్ననూ వివాహం చేయవచ్చును. ఈ దోషం ఒకరికి ఉండి మరొకరికి లేని ఎడల వైవాహిక జీవితం కలహప్రదంగా ఉంటుంది. కుజుడు కలహప్రదుడు. శని ఆయుర్దాయ కారకుడు కావున పైన చెప్పిన విధానంలోనే శనిదోషం కూడా చూడవలెను. అని పరాశర మతం. **"నచేచ్ఛుభయుతేక్షితః"** అని ఉన్న కారణంగా కుజునికి శుభగ్రహముల కలయిక (లేదా) శుభగ్రహవీక్షణ ఉన్నచో దోషం ఉండదు. కేవలం ఆడవారి జాతకంలో దోషం ఉంటే మగవారికి ఇబ్బంది కేవలం మగవారి జాతకంలో దోషం ఉంటే ఆడవారికి ఇబ్బంది.

ద్వితీయే భౌమదోషస్తు యుగ్మ కన్యక యోర్వినా । ద్వాదశే భౌమ దోషస్తు వృషతాళిక యోర్వినా।చతుర్థే భౌమదోషస్తు మేష వృశ్చిక యోర్వినా । సప్తమే భౌమదోషస్తు నక్రకర్కట యోర్వినా । అష్టమే భౌమదోషస్తు ధనుర్మీనద్వయం వినా । కుంభేసింహేన దోషస్యాత్ ప్రత్యక్షం దేవ కేరళే ॥

ద్వితీయ స్థిత కుజదోషం మిధున కన్యకలకు లేదు. ద్వాదశ స్థిత కుజదోషం వృషభ తులలకు లేదు. చతుర్థస్థిత కుజదోషం మేషవృశ్చికములకు లేదు. సప్తమస్థిత కుజదోషం మకర కర్కాటకములకు లేదు. అష్టమ స్థిత కుజదోషం ధనస్సు, మీనములకు లేదు. కుంభము, సింహముల యందు జననమయినచో కుజదోషం ఉండదు. మేష, వృశ్చిక, మకర లగ్నముల విషయములోను మృగశిర ధనిష్ఠ, చిత్త నక్షత్రముల విషయంలోను కుజదోషం ఉండదు.

కుజదోషం లేని నక్షత్రములు : అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, ఉత్తర, స్వాతి, అనురాధ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి.

నక్షత్ర విచారణ : జన్మ నక్షత్రములు తీసుకున్న తర్వాత వాటి ద్వారా గ్రహమైత్రి, గణకూటమి, యోనికూటమి, రాశికూటమి, స్త్రీ దీర్ఘము, నాడీ కూటమి ముఖ్యంగా పరిశీలించాలి. ఇవి ఆరు కూటములు. మహేంద్రకూటమి, వశ్యకూటమి, దినకూటమి, వేధా కూటమి, రజ్జుకూటమి. ఇవి ఆరు కూటములు సామాన్య కూటములు. ఈ పన్నెండు కూటములను కలిపి ద్వాదశవర్గులు అంటారు. అందు ముఖ్య ఆరు వర్గులను సూక్ష్మంగా పరిశీలించగా

గ్రహమైత్రి : నక్షత్ర విశేషములు అనే పట్టికలోని ఆయా నక్షత్రములకు సంబంధించిన రాశ్యాధిపతుల వివరాలు ప్రకారం పట్టికలోని విషయం గమనించాలి. పరస్పర శత్రుగ్రహ ఆధిపత్య రాశులకు వివాహం ఉండదు.

స్త్రీ దీర్ఘము : వధూనక్షత్రం నుండి వరుని నక్షత్రం లెక్కింపగా 9 నక్షత్రముల లోపు ఉన్న యెడల ఆధమము. 9 తర్వాత 18 లోపల ఉన్న మధ్యమము, 18 తర్వాత 27 లోపల ఉన్న ఉత్తమము.

గణకూటమి : వివాహ విశేషాః పట్టికలో చూపిన ప్రకారం వధూవర నక్షత్రములు పరస్పరం దేవరాక్షస గణములు అయిన అధమము. మనుష్య రాక్షస గణముల విషయంలో గ్రహమైత్రి కుదిరిన స్వీకరింపవచ్చు. దేవ–దేవ; దేవ–మనుష్య; మనుష్య– మనుష్య ; రాక్షస–రాక్షస విశేషములు.

యోనికూటమి : పట్టికలో చూపిన నక్షత్ర జంతువులకు పరస్పర శతృత్వం ఉన్నటువంటి గో–వ్యాఘ్రములు, అశ్వ–మహిషములు, గజ–సింహములు, కుక్క–లేడి; పాము – ముంగిస; కపి–ఎనుములు, (కోతి–మేక) మార్జాల –మూషికములు పరస్పర శత్రుత్వ జంతువులు కావున అవికాక మిగిలిన నక్షత్రములు స్వీకరించాలి.

నాడీ కూటమి : వధూవర నక్షత్రములు ఇరువురివీ ఒకే నాడీ నక్షత్రములు కాకూడదు. వేరు వేరు నాడులు అయిన ఎడల విశేషము. నాడీ వివరములు పట్టికలో ఉన్నవి. పట్టికలో యిచ్చినవి త్రినాడీ స్వరూపము.

రాశికూటమి : అమ్మాయి రాశి లగాయితు అబ్బాయి రాశి రెండు, మూడు, నాలుగు, అయిదోది, ఆరు రాశులు కాకపోయినచో శుభము గ్రహమైత్రి కుదిరినప్పుడు రాశికూటము, నాడీకూటమి, స్త్రీ దీర్ఘములు కుదరకపోయిననూ దోషం ఉండదు.

త్రిజ్యేష్ఠస్వరూపం

శ్లో॥ జ్యేష్ఠే మాసి కరగ్రహో నశుభకృజ్జ్యేష్ఠాంగనా పుత్రయోః
జ్యేష్ఠేమాస్యపి జాతయోశ్చయది వా జ్యేష్ఠోడుసం భూతయోః।
దంపత్యోర్యది యేన కేన విధినా జ్యేష్ఠాత్రయం చాస్తి చే
త్త్రిజ్యేష్ఠాహ్వయదోషదో హి సతతం నాప్యాద్యగర్భ ద్వయే॥

తా ॥ అద్యగర్భప్రసూతాయాః కన్యకాయా పరస్యచ; జ్యేష్ఠమాసే నకుర్వీత కదాచిదపి మంగళమ్" ప్రధమ గర్భంలో జన్మించిన వధూవరుల విషయంలో జ్యేష్ఠమాసంలో మాత్రం వివాహం చేస్తే త్రిజ్యేష్ఠ అవుతుంది. అలాగే వధూవరులలో ఒకరు జ్యేష్ఠా నక్షత్రంలో జనించి మరొకరు జ్యేష్ఠులయితే వారికి జ్యేష్ఠమాసంలో మాత్రం వివాహం చేయకూడదు. మిగిలిన మాసములలో చేయుటకు అభ్యంతరం లేదు. ఎటువంటి త్రిజ్యేష్ఠా స్వరూపం అయినా జ్యేష్ఠ మాసంలో వివాహం నేషేధం. మిగిలిన మాసములలో దోషం లేదు. **– కాలామృతం.**

శ్లో॥ దోషాణాం నియుతం నిహంతి బలవాన్ లగ్న స్థిత శ్చేందుజః
శుక్ర స్తద్ద్విగుణం గురుర్దశ గుణం లగ్నం చ పంచేష్టికమ్,
లగ్నోపచయే స్థితో గృహపతిః క్రూరో బలీ చేద్భవే
లగ్నైకాదశగో రవిశ్చ సకలాన్ దోషాన్ని హంత్యేవ తాన్.

తా॥ బుధుడు స్థానాదిషట్బలములతో గూడి యుపనయనలగ్న ముందుండిన లక్షదోషములను, శుక్రుడు లగ్నమందుండిన రెండు లక్షల దోషములను, బృహస్పతి లగ్న ముందుండిన లగ్నము పంచేష్టిక బలముగలదైనను పది లక్షల దోషములను బోగొట్టును. పంచేష్టికము అనగా ఆకాలపధిప లగ్నాధిపతి యుపనయనలగ్నము యొక్క ఉపచయమందనగా 3,6,11,10 ఈ స్థానముల యందుండిన 2 లక్షల దోషములను హరించును. సూర్యాంగారక శనైశ్చరులలో బలయుక్తమై యేగ్రహమైన లగ్న తృతీయ షష్ఠైకాదశ స్థానము యందుండినను 2 లక్షల దోషములను, సూర్యుడు పదకొండవ స్థానమందుండినా సర్వదోషములను హరించును. **– కాలమృతం.**

జన్మ నక్షత్రములో చేయదగిన కార్యములు :

శ్లో॥ జన్మర్క్షం శుభదం నిషేకమఖయోశ్చాలాన్న భుక్తోఃు కృషౌ, మౌంజీబంధనపట్టబంధన మహీప్రాప్త్యక్షరావాప్తిషు।
ఏభ్యో-న్యేష్వశుభప్రదం చ సువనే సీమంత సంగ్రామయో, ర్గర్భాధానపితృక్రియాక్షురభిషగ్యాత్రావివాహేష్వపి॥

తా॥ జన్మనక్షత్రము నిషేక, యాగ, చౌళకర్మ, అన్నప్రాశన, వ్యవసాయ, ఉపనయన, పట్టాభిషేక, భూసంపాదన, అక్షరా భ్యాసముల యందు శుభకరము. ఈ చెప్పబడిన నిషేకాదుల కంటె నితరకర్మలయందనఁగా పుంసవనము, యుద్ధము, సీమంతము, గర్భాదానము, శ్రాద్ధము, క్షౌరకర్మ, ఔషధసేవ, ప్రయాణము, వివాహము, వీనియందశుభప్రదము. స్త్రీలకు వివాహ విషయమై జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందుఁ జెప్పియుండుటవలన ఈ వివాహనిషేధము పురుష విషయమని తెలుసుకొనవలెను.

బాలారిష్ట దోషములు : జననకాల లగ్నమునకు చంద్రుడు 8 యింటను, కుజుడు 7 యిటను, రాహువు 9 యింటను, శని 1 యింటను, గురుడు 3 యింటను, సూర్యుడు 5 యింటను, శుక్రుడు 6 యింటను, బుధుడు 4 యింటను, కేతువు 12 యింటను యున్న పక్షమున బాలారిష్ట దోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు 1-5-6-7-8-12 ఇండ్ల యందు పాప గ్రహములు కూడి యుండినను, లేక పాపగ్రహములచే చూడబడినను మరియు క్షీణచంద్రుడు 12వ రాశి యందుండగా 1-8 ఇండ్ల యందు పాపగ్రహము లుండినను బాలారిష్టదోషములు సంభవించును.

బాలారిష్ట దోష భంగం : శిశువు జన్మించిన లగ్నమునకు పై చెప్పిన స్థానముల యందు ఆయా గ్రహములుండిననూ, - ఆయా రాశులను బలవంతులగు శుభగ్రహములు చూచినను; కేంద్రస్థానముల యందు అనగా 1-4-7-10 రాశుల యందు కనీసం ఒక శుభగ్రహముండినను బాలారిష్టదోషము తొలగి దీర్ఘాయుష్యము కలుగును.

త్రిక ప్రసవము : శ్లో॥ త్రిసుతావా సుతాస్త్రిస్రఃు జాతాయది నృణాం తథా । మాతాపిత్రోఃు కులస్యాపి తదనిష్టం మహద్భయమ్ ॥

ముగ్గురు పుత్రులపై కన్యక పుట్టినను, ముగ్గురు కన్యలపై పుత్రుడు పుట్టినను, తల్లిదండ్రులకు, కులమునకు, గొప్ప అరిష్టము. జ్యేష్ఠునికి నాశము, ధనహాని, బహుదుఃఖము సంభవించును. గాన యధోక్త విధిగా శాంతి చేయవలెను. పుత్రికయైన "మమసుతత్రయ జన్మాంతర కన్యాజనన దోష పరిహారద్వారా" అనియు, పుత్రుడైన "కన్యాత్రయ జననాంతర పుత్రజననదోష పరిహారద్వారా" అనియు సంకల్పము చెప్పి జప, తర్పణ, హోమ, సమారాధన చేయవలెను.

వరునినక్షత్రం ⟶ **వధూవర గుణమేళన చక్రము** **18 గుణములకు పైన వచ్చిన వివాహమునకు మంచిది.**

వధూ↓ నక్షత్రం	అశ్వి భ కృ 1	కృ రో మృ 3 2	మృ ఆ పు. 2 3	పు. పుష్య ఆ. 1	మ పుబ్బ ఉ. 1	ఉ. హ చి 3 2	చి స్వా వి 2 3	వి అనూ జ్యే 1	మూ పూ. ఉషా 1	ఉ.షా శ్ర ధ 3 2	ధ శ పూభా 2 3	పూభాఉభా రే 1
అశ్విని	28 33 28	18 21 22	26 17 18	22 31 27	21 26 17	11 9 13	22 26 22	19 26 15	13 27 24	26 24 21	21 15 16	14 24 26
భరణి	34 28 29	19 22 15	18 26 26	30 23 24	21 19 28	21 19 6	14 29 22	19 17 19	20 20 27	28 26 10	10 20 24	22 16 28
కృత్తిక1	27 27 28	17 9 15	19 20 21	25 26 23	17 21 22	15 15 18	27 15 19	16 20 26	24 19 14	15 10 25	25 27 19	17 19 11
కృత్తిక3	18 18 19	28 19 25	16 17 18	22 23 20	19 23 24	21 21 23	22 10 14	21 25 31	20 13 9	14 10 23	29 31 23	20 22 14
రోహిణి	23 23 10	19 28 36	27 23 23	27 26 13	12 26 28	25 26 20	19 15 9	16 30 24	14 20 11	17 18 20	26 24 30	27 26 19
మృగ2	22 13 15	27 34 28	20 25 23	26 19 22	21 17 25	23 27 13	10 25 17	23 22 25	15 11 18	21 24 13	19 27 29	26 17 27
మృగ2	27 18 21	18 25 20	28 33 31	19 10 15	24 20 28	30 34 21	14 27 19	14 11 13	23 18 24	20 25 12	13 21 23	27 17 27
ఆరుద్ర	19 27 21	18 24 26	34 28 25	13 20 13	23 29 22	24 24 27	20 27 20	13 17 4	16 27 27	22 22 17	18 11 13	19 27 27
పున3	19 26 22	19 23 24	32 24 28	16 23 16	22 27 21	23 24 25	18 27 21	13 20 5	13 26 27	27 23 17	18 11 17	19 27 28
పున1	21 28 23	20 24 25	19 10 14	28 35 28	15 20 14	18 18 20	20 27 20	19 26 10	8 20 21	28 27 21	12 7 11	17 25 25
పుష్యమి	30 21 26	23 24 17	10 18 21	35 28 30	18 14 23	26 27 12	11 26 21	20 19 22	17 11 22	26 25 13	4 14 18	24 18 17
ఆశ్లేష	25 23 22	19 12 21	13 1215	28 28 28	15 15 17	20 20 26	25 11 16	15 20 26	22 16 8	12 13 27	18 18 12	18 20 12
మఖ	21 21 17	18 11 19	22 22 21	16 18 16	28 30 26	16 16 22	25 11 17	24 26 34	24 21 11	5 4 18	24 25 18	17 18 12
పుబ్బ	27 19 21	22 25 17	20 28 27	22 16 16	30 28 34	24 22 8	11 25 19	26 24 24	19 19 27	21 18 4	11 19 24	23 16 24
ఉత్తర1	18 27 22	23 27 25	28 21 21	16 25 18	26 34 28	18 16 14	17 26 17	24 3219	10 27 28	22 20 11	18 12 16	15 26 24
ఉత్తర3	13 21 16	21 25 23	30 23 23	19 28 21	17 25 19	28 25 24	16 25 16	18 27 13	15 28 29	26 25 16	16 10 14	18 29 27
హస్త	11 20 16	21 26 26	33 23 23	19 28 21	17 22 17	26 28 27	19 26 17	19 26 12	14 26 27	23 24 19	19 7 14	19 27 27
చిత్త2	13 6 19	25 20 12	19 26 24	20 12 26	23 9 15	24 27 28	20 19 26	28 11 25	28 13 21	17 19 18	18 24 18	22 11 21

వధూ ↓ నక్షత్రం	అశ్వి భ కృ 1	కృ రో మృ 3 2	మృ ఆ పు. 2 3	పు. పుష్య ఆ. 1	మ పుబ్బ ఉ. 1	ఉ. హ చి 3 2	చి స్వా వి 2 3	వి అనూ జ్యే 1	మూ పూ. ఉషా 1	ఉషాశ్ర ధ 3 2	ధ శ పూభ 2 3	పూభఉభ రే 1
చిత్త2	22 15 28	23 20 12	13 20 18	20 12 26	25 10 17	17 20 21	28 27 34	24 7 21	28 13 2	25 27 26	20 26 20	15 4 13
స్వాతి	27 29 17	12 16 27	27 26 26	28 28 15	13 25 25	25 27 21	28 28 20	10 23 18	23 26 18	22 23 27	21 20 25	19 20 13
విశా3	22 22 20	15 10 8	19 21 21	22 21 19	17 19 18	17 18 27	34 18 28	18 17 21	28 21 13	17 17 32	26 26 22	16 13 5
విశా1	16 16 14	19 14 22	13 14 14	19 18 15	21 23 21	18 19 28	23 8 17	28 27 31	23 17 9	12 12 27	27 26 22	21 18 9
అనూ	24 14 19	24 27 20	11 16 21	26 18 21	24 20 29	26 27 12	7 22 17	28 28 31	16 14 22	25 26 12	12 22 24	24 18 27
జ్యేష్ఠ	12 18 24	29 22 22	13 3 6	10 20 26	31 23 16	13 12 25	20 17 20	31 30 28	15 17 17	20 20 25	25 18 11	9 21 21
మూల	12 20 24	19 13 14	21 15 12	8 17 24	25 19 9	13 13 27	27 21 27	24 26 16	28 27 25	15 15 21	25 21 11	17 25 27
పూ.షా	27 20 19	13 20 12	18 26 26	23 13 17	21 19 27	27 26 11	11 26 19	18 18 19	27 28 34	24 23 8	15 22 29	32 23 32
ఉ.షా.1	25 27 14	8 11 18	24 26 26	23 24 9	11 27 28	28 27 20	20 19 12	11 25 19	25 34 28	18 15 15	22 22 28	31 32 33
ఉ.షా.3	28 29 16	14 17 22	20 22 22	27 28 13	6 22 23	26 25 17	24 23 16	14 28 22	16 25 19	28 25 25	17 17 23	30 32 23
శ్రవ.	27 26 13	10 17 26	23 21 23	28 26 15	17 18 20	23 25 18	25 23 16	14 28 23	17 25 15	24 28 30	20 18 23	32 31 24
ధని.2	20 10 26	23 20 12	8 17 17	22 13 28	18 5 12	16 18 16	24 26 30	28 14 28	21 9 16	25 21 28	18 23 21	26 15 22
ధని.2	20 11 26	30 27 19	10 19 19	14 5 20	25 11 19	17 21 18	19 22 25	28 12 26	29 16 13	18 21 20	28 33 28	18 7 14
శత.	15 21 28	32 25 25	18 10 10	7 15 20	26 20 13	11 8 26	26 19 26	26 21 19	22 23 23	18 18 25	33 28 19	9 17 16
పూభా3	18 25 20	24 31 31	24 17 17	13 20 14	19 25 17	15 17 18	19 28 21	21 27 12	15 30 29	24 25 20	27 19 28	18 23 20
పూభా1	14 21 16	19 26 26	25 18 18	18 25 18	16 22 14	16 18 19	12 20 14	21 27 11	15 31 30	28 30 25	17 7 16	28 33 30
ఉభా.	24 15 18	21 25 17	16 25 27	26 19 20	17 15 25	27 26 9	3 19 12	19 20 22	24 22 31	29 29 14	6 16 21	33 28 34
రేవతి	25 24 11	14 17 26	25 24 25	24 27 13	12 22 22	24 26 20	13 11 5	12 27 22	27 30 21	19 22 22	14 16 18	28 33 28

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గుణకూటమును, వైశ్యులకు రాశికూటము లేక స్త్రీ దీర్ఘ కూటము, శూద్రులకు యోని పొంతనము శుభముగా నుండి **18** గుణములైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం.ఏకగణంశుభం. దేవ మనుష్య గణములు మధ్యమం – దేవ రాక్షస గణములు వైరం – రాక్షస మనుష్యగణములు మరణము " మనుష్యరాక్షసయోः వివాహः నకార్యः".

శుభముహూర్తములకు యోగ్యమగు తిథివార నక్షత్రములను తెలుపు చక్రము

ముహూర్తములకు ఏకవింశతి మహదోషములు లేక ఉండవలెను. పాపగ్రహాక్రాన్త, వేధ, రాహిత్యము గూడా యుండవలెను.

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
నిషేకము	2-3-5-7-10	సో-బు-గు-శు	అశ్వి,రోహి,ఉ.ఫ.హస్త,స్వాతి,అనూ ఉ.షా,శ్రవ,శత,ఉ.భా.	వృ-మి-కట-కన్య-తు-ధ-మీ	లగ్నశుద్ధి మాఘాది పంచకము శుభము
గర్భాధానము	2-3-5-7-10-13	సో-బు-గు-శు	రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త,చిత్త స్వాతి,అనూ,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉ.భా.	వృష-కట-కన్య-తు ధ-మీ	1-8శుద్ధి పంచపర్వ ములు కూడవు.
పుంసవనము సీమంతము	2-3-5-7 7-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ హస్త,చిత్త,స్వాతి,అనూ,మూల,ఉ.భా శ్రవ,ధని,శత,ఉ.భా.రేవ	మే-వృశ్చి-సిం.లగ్న ములు కాక ఇతర లగ్నములు శుభం	4-8 మాసములు
జాతకర్మనామ కరణం	2-3-5-7 10-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త-స్వాతి,అనూ,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉ.భా.	వృ-మి-కటక-కన్య తుల-ధ-మీ	అష్టమశుద్ధి పక్షచ్ఛిద్ర ములు కూడదు
డోలారోహణం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ హస్త,చిత్త,అనూ,ఉ.షా,ఉ.భా,రేవ	వృ-మి-కట-కన్య-తు-ధ-మీ	1-3-5మాసములు అష్టమశుద్ధి
అన్నప్రాశనం	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ హస్త,చిత్త,అనూ,ఉ.షా,శ్రవ,ధని	వృ-మిధు-కన్య-కట ధను-మీనం	10 శుద్ధి పురుషులకు సరి.స్త్రీలకు బేసిమాసాలు
కర్ణవేధ	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త చిత్త,అనూ,ఉ.షా,శ్రవ,ధని,ఉ.భా,రేవ	వృ-మి-కట-కన్య ధ-మీనం	అష్టమశుద్ధి 6-7-8 మాసములు
కేశఖండనము	2-3-5-7-10-13	సో-బు-గు-శు	అశ్వి,మృగ,పున,పుష్య,హస్త,చిత్త స్వాతి,శ్రవ,ధని,శత,రేవ	వృ-మి-క-కన్య తు-ధ-మీనం	ఉత్తరాయణం పూర్వ యామం
అక్షరాభ్యాసం	2-3-5-7-10	సో-బు-గు-శు	అశ్వి,పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి అనూ,శ్రవ,రే,	మే-కట-తు-మకర	అష్టమశుద్ధి ఉత్తరా రాయణం 5వ సం॥

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
విద్యాభ్యాసం	2-3-5-7-10	ఆ-సో-బు-గు	అశ్వి,మృగ,పున,పుష్య,ఆర్ద,ఆశ్రే హస్త,చిత్త,స్వాతి,అనూ,మూల,శ్రవ	కట-తుల-మక-మీన-మేషం	అష్టమ శుద్ధి అనధ్యాయ రహితం
ఉపనయనం	2-3-5-7-10	బు-గు-శు	అశ్విరోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త,చిత్త స్వాతి,అనూ,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉ.భా,రేవ	వృష-మిథు-కటక-కన్య-ధను-మీనం	అష్టమశుద్ధి అనధ్యయనకూడదు .కేంద్రమున పాపులుండ కూడదు
వివాహం	2-3-5-7 10-13	బు-గు-శు	రోహి,మృగ,మఘ,ఉ.ఫ,హస్త,స్వాతి అనూ,మూల,ఉ.షా,ఉ.భా,రేవ	వృ-మి-కట-తు-కన్య-ధ-మీ	సప్తమ శుద్ధి
నూతన వస్త్ర ధారణం	2-3-5-7 10-13	బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,ఉ.ఫ,హస్త,చిత్త,స్వా అనూ,మూల,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉ.భా,రేవ	వృష-మిథు-కట-కన్య-తుల-ధను-మీనం	తృతీయ శుద్ధి
శంకుస్థాపనం	2-3-5-7 10-13	బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త,చిత్త, స్వాతి,అనూ,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉ.భా,రేవ	వృ-మిథు-కన్య-ధ-మీ	చతుర్థ శుద్ధి, అష్టమ శుద్ధి
గృహప్రవేశం	2-3-5-7 10-13	బు-గు-శు	రోహి,మృగ,ఉ.ఫ,చిత్త,అనూ,ఉ.షా,ధని శత,ఉ.భా,రేవ	వృష-మిథు-కన్య-ధ-మీనం	వ్యయ,అష్టమశుద్ధి, వృషభ కలశ చక్రశుద్ధి,స్థిరలగ్నము
కూపారంభం	2-3-5-7 10-13	సో-గు-శు	రోహి,పున,మృగ,ఉ.ఫ,హస్త,అనూ ఉ.షా,శ్రవ, ఉ.భా	కట-మక-మీనం	లగ్నమున చంద్రశుక్రులు ఉత్తరం,తూర్పు ఈశాన్యంశుభం.
ప్రయాణం	2-3-5-7 10-13-	సో-బు-గు-శు	అశ్వి,మృగ,పున,పుష్య,హస్త,అనూ,శ్రవ ధని,రేవ,మూల	మే-వృ-కట-కన్య-తు-ధ-మీ	వారశూలలు కూడదు పంచమ శుద్ధి.
బీజావాపనం	2-3-5-7 10-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పున,ఉ.ఫ,హస్త,స్వాతి, అనూ,ఉ.షా,శ్రవ,ఉ.భా,రేవతి	వృష-మిథు-కట-కన్య ధను-మీనం	విత్తనముల రంగు ననుస రించినవారములు మంచివి.
క్షౌరం	2-3-5 7-10	సో-గు-శు	అశ్వి,మృగ,పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి శ్రవ,ధని,శత	వృష-మిథు-కట-తు ధను-మీనం	భోజనానన్తరం కూడదు.భార్య ర్తమాసగర్భవతి గాఉండకూడదు.
వాణిజ్యం	2-3-5-7 10-13	సో-బు-గు-శు	అశ్వి,రోహి,మృగ,పుష్య,హస్త,చిత్త,అనూ రేవ,ఉ.ఫ,ఉ.షా,ఉ.భా,	వృ-మిథు-కట-కన్య తు-ధ-మీనం	లాభస్థానమున శుభగ్రహం గాని, దృష్టిగాని శుభము.

శాంతి నక్షత్రములు

అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, ఆరుద్ర, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, రేవతీ ఈ 18 శాంతి నక్షత్రములు.వీటిలో జ్యేష్ఠ మిక్కిలి దోషం. జ్యేష్ఠ చివరి 4ఘడియలు మూల ప్రారంభమందలి 4 ఘడియలు అత్యంత దోషం.

పుష్యమి2 పాదం, కర్కాటక లగ్నం, పూర్వాషాఢ 3వ పాదం ధనుర్లగ్నం, చిత్త, 2వపాదం కన్యాలగ్నం, ఉత్తర 1వ పాదం సింహలగ్నమునందు పగలు పుత్రజననం తండ్రికి, రాత్రి పుత్రికజననం తల్లికి గండం. మరియు బహుళచతుర్దశి, అమావాస్య, సంధ్యాకాలం, గ్రహణ సమయం, వర్జ్యదుర్ముహూర్తములందు, తల్లి, తండ్రి, సోదరుడు, వీరినక్షత్రము లందు జనమైన మిక్కిలిదోషం, తప్పక శాంతిజరపాలి.

లగ్నసంధి : సాధారణముగా ఏలగ్నమునందయినను 30 విఘడియలు (12ని॥) ఆదియందునూ అంత్యమందునూ జన్మించిన "లగ్నసంధి" అందురు. ఈలగ్నసంధియందు జన్మించిన 6నెలల లోపున ఆరోగ్య భంగములు కలిగి తండ్రిక అధిక ధనవ్యయం తప్పక కలుగును. మరియు మీన -మేషములకు కర్కాటక సింహములకు వృశ్చిక, ధనుస్సులకు గల సంధి 1 ఘడియ (24ని॥) లగ్నసంధికాలము అని అందురు.

27 నక్షత్రములకు చేయవలసిన నక్షత్రశాంతి వివరము

నక్షత్రం	శాంతి	నక్షత్రం	శాంతి	నక్షత్రం	శాంతి
అశ్వ	బంగారందానం	మఖ	వెండిగుఱ్ఱం	మూల	ఎనుబోతు
భర	దానంలేదు	పుబ్బ	లేదు	పూ.షా	లేదు
కృత్తి	అన్నదానం	ఉత్త	నువ్వులపాత్ర	ఉ.షా	లేదు
రోహి	నవగ్రహహోమం నువ్వులదానం	హస్త	లేదు	శ్రవ	లేదు
మృగ	లేదు	చిత్త	వస్త్రదానం	ధని	లేదు
ఆరు	లేదు	స్వాతి	లేదు	శత	లేదు
పున	లేదు	విశా	అన్నదానం	పూ.భా	లేదు
పుష్య	గంధపుచెక్క	అనూ	లేదు	ఉ.భా	లేదు
ఆశ్లే	అన్నదానం	జ్యేష్ఠ	గోదానం	రేవ	బంగారందానం

నవ విధ శాంతులు

శాంతి నక్షత్రమందు శిశుజననం అయినప్పుడు, దోషనక్షత్రము లందు స్త్రీలు రజస్వల అయినప్పుడు ఈ క్రింది శాంతులు చేయవలెను.

1. ఆజ్యావలోకనం (నూనెలో ముఖము చూచుట)
2. రుద్రాభిషేకం
3. సూర్యనమస్కారములు
4. మహామృత్యుంజయ జపం
5. నక్షత్ర జపము - దానం
6. నవగ్రహజపం - దానములు
7. హోమము (పూర్ణాహుతి)
8. సువాసినీ పూజ(ముత్తైదువ పూజ)
9. అన్న సమారాధన

రజస్వల విషయములు

స్త్రీలు అశ్వని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందు ప్రధమరజస్వల అయిన చాలా మంచిది. సంతాన సౌఖ్యములు, మంచిభర్తను పొందుదురు.

భరణి, కృత్తిక, ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష, మఖ, పుబ్బ, జ్యేష్ట, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఈ నక్షత్రములందు ప్రధమ రజస్వల అయిన దోషము, మంచిదికాదు. వివాహములందు కొన్ని ఇబ్బందులు తప్పక కలుగును.

ఉదయమునందు గాని, మధ్యాహ్నము నందుగాని తెల్లదైన, గట్టిదైన వస్త్రము ధరించియుండగా ప్రధమరజస్వల అయిన కన్యకు సుఖము, సౌఖ్యము, పుత్రసంతానము, సంతనాభివృద్ధి, అన్ని విధముల అభివృద్ధి తప్పకకలుగును.ముందు పుత్రసంతానం, సుమంగళీయోగప్రాప్తి.

మాసములు : చైత్రం,జ్యేష్టం, ఆషాధం, భాద్రపదం, కార్తీకం, పుష్యమాసము లందుగాక మిగిలిన మాసములలో స్త్రీలు రజస్వల అయిన మంచిది.

తిధులు : పాడ్యమి, చవితి, షష్టి, అష్టమి, నవమి, ద్వాదశి, చతర్ధశి, పూర్ణిమ,అమావాస్య ఈ తిధులందుగాక మిగిలిన తిధులందు రజస్వల అయిన మంచిది.

వారములు : ఆది, మంగళ, శనివారం కాక మిగిలిన వారములందు రజస్వల అయిన మంచిది. సుఖసౌఖ్యములు, మంచిభర్త లభించును.

లగ్నములు : మేషము, సింహము, వృశ్చికము, మకరం, కుంభలగ్నములు గాక మిగిలినలగ్నములందు రజస్వల అయిన మంచిది.

వస్త్రము :నల్లని వస్త్రమును కట్టుకొనిన మృత్యుకరము. చిరుగులేని గట్టి వస్త్రం అయిన శుభప్రదము. అనేక రంగులు గల వస్త్రము అయిన దారిద్ర్యము, ఎర్రని వస్త్రము అయిన రోగ ప్రదము, తెల్లని వస్త్రము అయిన పుత్రులు గలుగుదురు.

రజస్వలకు దిన నిర్ణయము : రాత్రివేళ రజస్వల అయినచో రాత్రి భాగమును మూడు భాగాలు చేయగా ఒకటి,రెండు భాగములలో రజస్వలయయిన పూర్వదినమనియు, మూడవ భాగమున రజస్వల అయిన పరదినమని లెక్కించవలయును.

శాంతి నక్షత్ర, తిధి,వార, లగ్నముల యందు రజస్వల అయినచో నవవిధ శాంతులు ఆచరించవలెను.

స్వప్నములు (కలలు)

సుస్వప్నములు :

ఫలవృక్షములు, రథములు, గుఱ్ఱములు, ఏనుగులు, మేడ, పర్వతములు, వీటిని ఎక్కుట, రాజు, రాజలాంఛనములు,బంగారం, ఎద్దు, ఆవు, పండ్లు,పూలు, గోక్షీరము, గోఘృతము, కన్యక, వేశ్య, రత్నములు, ముత్యాలు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్యస్థలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములు తినుట, పీతాంబరములు, ఆభరణములు ధరించుట, జయము పొందుట, దేవతాదర్శనం, సువాసినీలు, విమానయానము, ఉన్నతపదవి నొందుట, సన్మాన సత్కారములు, పల్లకి, ఆకాశయానము, గాలిలో తేలిపోవుట, సూర్యచంద్రులు, సాధుపురుషులు, గురువులు, స్త్రీ సంగమము, తల్లి, చెల్లి, భార్య, వదిన, అత్త, సంగీత సాధనములు,నాట్యము, కల్లు, అగ్ని (మంటలు), నక్షత్రములు, ప్రవహించునదులు, ఉద్యాన వనములు, స్వప్నమందు కనుపించుట మంచిది.

దుస్వప్నములు :

సముద్రమున పడుట, బురదలో కూరుకుపోవుట, ప్రవాహమున కొట్టుకు పోవుట, వాహనంనుండి పడుట, చెరసాలలో నుండుట, ఏడ్చుట, అరచుట, మృతివార్త వినుట, క్షౌరంచేయించుకొనుట, ముండ్ల పొదలో చిక్కుట, పర్వతం నుండి జారుట, తనగొంతుకు ఉరి తగిలినట్టు, తనను ఇతరులు కొట్టినట్లు, సర్పం, దున్నపోతు, గాడిద, కాకి, పిల్లి, నక్క, ఆముదము, తిలభాండము, నువ్వులు, నల్లని ద్రవ్యములు, ఊక, బూడిద, బగ్గులు, ఎముకలు, ఆయుధాలు, యముడు, యమదూతలు, భూత ప్రేతపిశాచాలు, క్షుద్రవ్యక్తులు, మంత్రగాళ్ళు, వైద్యుడు, రక్షకభటులు, సంకెళ్ళు, ఇతర ఇనుప గొలుసులు, మంత్రసాని, బిచ్చగత్తె, చాకలిస్త్రీ, రోగగ్రస్తులు, రైలుబండి, ఓడ, పడవ, అరణ్యము, క్రూరజంతువులు, వేట, శవములు, స్మశానం, సన్యాసి, రక్తం, పొగ, మలినవస్త్రములు ధరించినట్లు, ఆకాశం నుండి క్రిందపడుచున్నట్లు, దున్న, గాడిదలను ఎక్కినట్లు, తనకు శిక్ష పడినట్లు, విధవాస్త్రీ, పసిపిల్లలు, చీకటి గుహలు, శత్రువు మొ॥నవి దుష్టస్వప్నములు చెడు సూచించును.

దుస్వప్నములు కలిగిన యెడల దైవ నామస్మరణ, దైవ సందర్శనము, అభిషేకములు చేయించిన శుభములు కలుగును.

ప్రశ్నప్రకరణము

ప్రశ్న విషయము : ప్రశ్నించిన వేళకు లగ్నము మేషమైనచో పశువిషయము, మిథునమైన ధనపరము, కటకమైన వ్యవహారము, సింహమైన రాజకీయము, కన్యయైన వధూప్రసక్తి, తులయైన లోహ విషయం, వృశ్చికమైన వ్యాధి, ధనస్సయిన ధనపరము, మకరము మనోచింత, కుంభం గృహ విషయము, మీనమైన ప్రయాణ విషయము అని తెలుపవలెను.

రోగప్రశ్న : ప్రశ్నకాల తిథి, వార నక్షత్ర, లగ్న, ధూము, రోగి నామాక్షరములు, ప్రశ్న చేయవచ్చిన వానిదిక్కు వీటి సంఖ్య మొత్తమును 9చే భాగింపగా 3, 7 మిగిలిన దైవ సంబంధ బాధలనియు, 2,8 ఇంటి దేవరల, పితృదేవతా సంబంధమయిన భాధలనియు, 4,5 పిశాచ బాధలనియు, 1,6, శారీరక సంబంధ బాధలనియు గుర్తించవలయును.

ఉద్యోగ ప్రశ్న : ప్రశ్న లగ్నమునకు 7,10 స్థానముల 6 శుభ గ్రహములున్నను లేదా శుభగ్రహ వీక్షణమున్నను త్వరలో ఉద్యోగము లభించునని చెప్పవలెను. రాహువు 7,10 స్థానాలలో ఉన్న ఉద్యోగ భంగముండవచ్చునని చెప్పవలెను.

పెండ్లి ఎప్పుడు జరుగును : ప్రశ్న లగ్నము మేషము లగాయితు సమరాశులందుండి, శుక్రుడు సమరాశులలో యున్నచో త్వరలోనే పెండ్లి జరుగునని చెప్పవలెను. గురు వీక్షణమున్న, గురుడు కేంద్రమందున్న త్వరలో సూచించును.

నష్టద్రవ్యప్రశ్న : కేంద్ర, త్రికోణ, అష్టమ, ధన (4,7,10,11, 9,8,2) స్థానములందు శుభ గ్రహసంబంధము లేనివీ, పాపగ్రహ సబంధముతో యున్న పాపులున్న యెడల పోయిన సొమ్ము దొరకదనియు, ఆ ప్రయత్నమందు మరికొంత ద్రవ్యము ఖర్చు అగునేగాని ప్రయోజన ముండదని తెలుపవలెను. మరియు 1,5,9, 2,3,10,11 స్థానములలో శుభ గ్రహములు బలవంతులై యుండగా 1,5,9,4,7,10,8,11 స్థానములలో పాప గ్రహములు లేనియెడల పోయిన సొమ్ము తిరిగి దొరకునని చెప్పవలెను.

దేవాలయ, గృహవాస్తు, జ్యోతిష, ముహూర్త, ధర్మశాస్త్ర విషయములకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 94404 40312

పితృతిథి నిర్ణయము

సూర్యోదయము మొదలు సూర్యాస్తమయము వరకు ఏ తిథి ఉండునో ఆ తిథిని గ్రహించవలయును. అలాలేనియెడల పితృతిథి అపరాహ్ణకాలమునకు ఉండవలెను. దీనినే అపరాహ్ణ వ్యాప్తి యందురు. తిథి అపరాహ్ణ ప్రారంభము నుండి అంతము వరకు ఉండుట మొదటి పక్షము లేక, అపరాహ్ణ ప్రారంభమునకైనను యుండుట రెండవ పక్షము.

అపరాహ్ణకాలమును తెలుసుకొనుట : మనకు తిథి కావలసిన రోజు సూర్యోదయ, సూర్యాస్తమయ కాలముల ద్వారా ఆరోజు దిన ప్రమాణమును తెలుసుకొనవలెను. ఆ దిన ప్రమాణమును 5 భాగములు చేసినా అందు 1 ప్రాత్న కాలమనియు 2 సంగమ కాలమనియు, 3 మధ్యాహ్నకాలమనియు, 4 అపరాహ్ణకాల మనియు 5 సాయంకాలమనియు గ్రహించవలెను.

అపరాహ్ణ కాలమును నిర్ణయించి తిథి నిర్వహించుట

1) ముందు రోజు అపరాహ్ణకాలముననే తిథి ఉండి మరుసటి రోజు అపరాహ్ణకాలమున తిథిలేనియెడల అపరాహ్ణకాలములో నున్న ముందు రోజుననే ఆబ్ధికము పెట్టవలయును.
2) ముందు రోజు అపరాహ్ణకాలములో తిథి లేక మరుసటి అపరాహ్ణకాలములోనే తిథియున్నచో మరుసటి రోజు అపరాహ్ణమున ఆబ్ధికము పెట్టవలెను.
3) ముందురోజు అపరాహ్ణములోను మరుసటి రోజు అపరాహ్ణములోను తిథి పూర్తిగ నున్నచో మరుసటి దినమందే ఆబ్ధికము పెట్టవలయును.
4) ముందురోజు అపరాహ్ణములో మరుసటి రోజు అపరాహ్ణ కాలములోను తిథి సమానముగనున్నచో మరుసటి రోజుననే ఆబ్ధికము పెట్టవలయును.
5) ముందురోజు, మరుసటి రోజు అపరాహ్ణములలో తిథి ఎక్కువ, తక్కువలుగా నున్నప్పుడు ఏరోజు ఆతిథి ఎక్కువ యున్నదో ఆరోజుననే ఆబ్ధికము పెట్టవలయును.

తప్పనిసరిగా తెలుసుకొనవలసిన విషయములు

I. మూఢమి లేక మౌఢ్యమి : రవితో గురుడు లేక శుక్రుడు కలిసియుండు కాలమును మూఢమి లేక మౌఢ్యమి అందురు. ఈ కాలములో గురు – శుక్రులు శుభ ఫలముల నీయరు. కనుక వివాహం, ఉపనయనం, గృహారంభం, గృహప్రవేశం మొదలగు శుభకార్యములు జరిగించకూడదు.

2. కర్తరి : భరణి 3,4 పాదములందు, కృత్తిక 4 పాదముల యందు, రోహిణి మొదటి పాదమందు రవి సంచరించు కాలమును కర్తరి యందురు. భరణి 3,4 పాదములందు సంచరించు కాలమును దొల్లు కర్తరి లేక చిన్న కర్తరి అందురు. ఇది అంత దోషము కాదు. రవి కృత్తికా నక్షత్రమందు ప్రవేశించినప్పుడు అగ్ని కర్తరి ప్రారంభ మగును. కర్తరీ కాలములో గృహ నిర్మాణములు, నూతులు, చెరువులు, త్రవ్వుట, కొత్త వాహనములు వాడకము ప్రారంభించుట చేయరాదు.

3. అధికమానము : సూర్యుడు ప్రతినెల ఒక రాశి నుండి మరియొక రాశికి సంచరించుచుండును. సూర్యరాశి ప్రవేశమును సంక్రమణము అందురు. సూర్య సంక్రమణం యుండని (శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు గల మాసము) మాసమునే అధికమాసమని అందురు.

4. శూన్యమానము : సూర్యుడు మీనరాశిలో ఉన్న చైత్రమాసము, మిథునరాశిలో యున్న ఆషాఢమాసము, కన్యారాశిలో యున్న భాద్రపదమాసమ, ధనురాశిలో యున్న పుష్యమాసమును శూన్యమాసములందురు.

5. క్షయమానము : చాంద్రమాసములో ఏ మాసమున సూర్యుడు రెండు రాసులలో ప్రవేశించునో ఆ మాసమును క్షయ మాస మందురు.

6. తిస్రోష్టకం : మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసములలో బహుళ పక్షమున వచ్చు 7,8,9 తిథులతో కూడిన దినములను తిస్రోష్టకములందురు. ఇవి అనాధ్యాయములు. (వేదాధ్యయనములు చేయకూడని దినములు)

7. వక్షఛిద్ర తిథులు : 4-6-8-9-12-14 తిథులు. (ఆరుతిథులు)

8. తిథి సంధి : అమావాస్య – పాడ్యమి మధ్య, పంచమి – షష్ఠి మధ్య, దశమి, – ఏకాదశి మధ్యగల సంధిని తిథి సంధి అందురు. ఇది సుమారు 1-30 ని॥లు ఉండును.

9. లగ్నసంధి : మీన – మేషములకు, కర్కాటక – సింహములకు, వృశ్చిక – ధనస్సులకు గల సంధిని లగ్నసంధి అందురు. ఇది సుమారు 30 ని॥లు ఉండును.

10. నక్షత్రసంధి : రేవతి – అశ్వని మధ్య, ఆశ్లేష – మఖ మధ్య, జ్యేష్ట – మూల నక్షత్రముల మధ్య కాలమును నక్షత్ర సంధి అందురు. ఈ సంధి సుమారు 1-30 ని॥లు యుండును.

11. త్రివిధ నవమి : ప్రయాణము చేసిన నాటినుండి 9వ నక్షత్ర మందుగాని, 9 వ రోజునగాని,9వ తిథియందుగాని తిరిగి బయలుదేరకూడదు. ఇల్లు విడిచి బయలుదేరిన రోజు నుండి 9వ నక్షత్రమందుగాని, 9వ రోజుయందుగాని, 9వ తిథి యందు గాని ఇంటియందు ప్రవేశించకూడదు. వీటినే ప్రయాణ నవమి, ప్రవేశ నవమి, ప్రత్యక్ష నవమి అందురు. వీని వలన ఎల్లప్పుడూ కష్టనష్టములు, చిక్కులు కలుగును.

12. చుక్కఎదురు దోషము : శుక్రునకుఎదురుగాప్రయాణము చేయుటనే చుక్కెదురు దోషమందురు. కొత్తగా పెండ్లియైన స్త్రీ, గర్భిణీ స్త్రీ, చంటిబిడ్డతో బాలింతరాలు, వీరు ముగ్గురూ శుక్రాభి ముఖముగా ప్రయాణము చెయ్యరాదు. శుక్రుడు తూర్పు దిశయందున్నచో పశ్చిమ దిశనుండి వాయువ్య,ఉత్తర,ఈశాన్య, తూర్పు దిశలకు ప్రయాణము చేయరాదు. పశ్చిమ దిశయందు శుక్రుడున్నప్పుడు ఆగ్నేయ, దక్షిణ, నైఋతి, పశ్చిమములకు ప్రయాణము చేయరాదు. ఏకగ్రామమందును, యోగులకు, జ్ఞానులకు, రోగార్తులకు, రాజభయ పీడితులకు, వివాహ, తీర్థయాత్రలందు ఈ దోషము వర్తింపదు.

13. అభిజిత్ ముహూర్తము : సూర్యోదయ లగ్నమునుండి 4వ లగ్నము సుమారు 12 గంటలు వేళ అభిజిన్ముహూర్తమందురు. ఈ ముహూర్త కాలము అన్ని విధములా శుభప్రదమైనది.

14. గోధూళిక ముహూర్తము : సూర్యోదయ లగ్నమునుండి 7వ లగ్నము గోధూళికా లగ్నము అందురు. సూర్యాస్తమయమునకు అరగంట ముందుగల కాలము. ఈసమయము అన్ని ప్రయాణములకు మంచిది.

15. శన్యుషః కాలము : శనివారము ఉదయము సూర్యోదయమునకు ముందు (సుమారు 30 నిమిషములు) గల సమయమును శన్యుషః కాలమందురు. ఈ సమయంలో ఏ పని ప్రారంభించినా దోషము ఉండదు.

16. పరామర్శకు : ఆది, మంగళ, శుక్ర వారములు, ధనిష్టా పంచకములు (ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు) ద్విపాద, త్రిపాద నక్షత్రములు పనికిరావు.మరణించిన రోజునుండి ఒక సం॥రములోగా ఏదో ఒక బేసి నెలయందు పరామర్శ చేయవలెను.

17. అక్షయ తిథులు : 1) అమావాస్య సోమవారము 2) సప్తమీ ఆదివారం 3) చతుర్దశీ మంగళవారం కలిసిన తిథులు అక్షయ తిథులు.

18. అర్ధోదయ వ్రతము : మాఘ బహుళ అమావాస్య యందు త్రిమూర్తులను పూజించు వ్రతమును అర్ధోదయ వ్రతమందురు.

19. ఆవమతిథి : ఒకే రోజున 3 తిథులు వచ్చిన ఆవమ తిథి అందురు.

20. వక్రం : గ్రహములు ఒక్కొక్కప్పుడు తాము సంచరించే రాశి నుండి వెనుక రాశికి వెళ్ళుటను, తాము సంచరించే పాదమునకు వెనుక పాదములనకు మరలుటను గ్రహ వక్రము అందురు.

అశౌచము

ఆశౌచము రెండు రకములు.జాతాశౌచము, మృతాశౌచము, జాతాశౌచ (పురుడు), మృతాశౌచ (మైల) ములు ఏడుతరముల వరకు పదిరోజులు పట్టవలెను.ఎనిమిదినుంచి పధ్నాలుగు తరములవరకు మూడురోజులు పట్టవలెను. పైపది, మూడు రోజులలో ఎప్పుడు తెలిసినా మిగిలిన రోజులు ఆశౌచము పట్టిన చాలును. ప్రసవించిన స్త్రీకి మగ సంతానమైన 30 రోజులు, స్త్రీ సంతానమైన 40 రోజులు వరకు పూజాదికములకు,శుభకార్యములకు పనికిరాదు ఈ కాలమును నెలపురుడు అని వ్యవహరింతురు. దౌహిత్రుడు (కూతురు కొడుకు) పుట్టిన తాత, అమ్మమ్మలు మూడు రోజుల పురుడు పట్టవలెను. దౌహిత్రి (ఆడపిల్ల) అయిన అక్కరలేదు. జాతాశౌచము, మృతాశౌచము బ్రాహ్మణులకు పది రోజులు, క్షత్రియులకు పన్నెండు రోజులు, వైశ్యులకు పదిహేను రోజులు ఇతర వర్ణముల వారికి 30 రోజులు అని చెప్పబడినది.

జాతాశౌచము : ఈ జాతాశౌచము మూడు రకములు. 1.గర్భస్రావము 2. గర్భపాతము 3.ప్రసవము.

1. గర్భస్రావము : గర్భస్రావమనగా నాలుగవ మాసము లోపు గర్భము నష్టమైన గర్భస్రావమందురు. భర్తకు గాని, జ్ఞాతులకు గాని ఆశౌచము లేదు.ఆ స్త్రీకి మాత్రమే మూడు రోజులు ఆశౌచము.

2. గర్భపాతము: గర్భిణీ స్త్రీకి అయిదు, ఆరు మాసములలో పిండము బయటకు వచ్చిన గర్భపాతమందురు.ఎన్నవనెలలో గర్భ పాతము జరిగినదో అన్నిరోజులు తల్లికి ఆశౌచము. తండ్రికి, జ్ఞాతులకు మూడు రోజులు పురుడు. పాతాశౌచము స్నానముతో శుద్ధి.

3. ప్రసవము : ఏడవ మాసమునుంచి ఎప్పుడైననూ శిశువు జీవించికాని, మరణించి కాని బయటకు వచ్చిన ప్రసవమందురు.శిశువు గర్భమందే మరణించి పుట్టిన తల్లిదండ్రులకు, జ్ఞాతులకు పదిరోజులు పురుడు. మృతాశౌచము లేదు. శిశువు ప్రాణముతో పుట్టి బడ్డ కోయకుండా మృతి చెందిన తల్లికి మాత్రమే పది రోజులు పురుడు. తండ్రికి, జ్ఞాతులకు మూడు రోజులు పురుడు. మృతాశౌచము స్నానముతో శుద్ధి. శిశువు ప్రాణముతో పుట్టి బడ్డ కోసిన తరువాత చనిపోయిన జ్ఞాతులకు, తలిదండ్రులకు పది రోజులు పురుడు. మృతాశౌచము స్నానముతో శుద్ధి.

మృతాశౌచము : (మగశిశువునకు) : పది రోజుల తరువాత దంతములు వచ్చే లోపున శిశువు చనిపోయిన జ్ఞాతులకు స్నానముతో శుద్ధి. తల్లిదండ్రులు మూడు రాత్రులు ఆశౌచము పట్టవలెను. దంతములు వచ్చినది లగాయతు మూడు సంవత్సరములలోపు చనిపోతే జ్ఞాతులకు ఒక రోజు, తల్లిదండ్రులకు మూడు రాత్రులుఆశౌచము. 4వ ఏడు మొదలు ఉపనయన వయస్సు 8వ ఏడులోపు మరణించిన తల్లిదండ్రులకు జ్ఞాతులకు 3 రాత్రులు ఆశౌచము. ఉపనయన వయస్సు దాటిన తరువాత ఉపనయనము అయినను, కాకున్నను జ్ఞాతులకు, తల్లిదండ్రులకు పూర్తి 10 రోజులు మైల. కొందరు ఉపనయనము కాకపోతే మూడు రోజులు ఆశౌచమని అందురు.

మృతాశౌచము (ఆడశిశువునకు) : కన్యక విషయమై పుట్టిన 10 రోజుల వరకు పై విధముగానే అనగా మగ శిశువునకు వ్రాసినట్లే ఆచరించవలెను. కన్యక పుట్టిన 10 రోజుల తరువాత, 3 సం॥లు వెళ్ళకుండా చనిపోయిన తల్లిదండ్రులకు 3 రోజులు ఆశౌచము.జ్ఞాతులకు స్నానముతో శుద్ధి. ఆడపిల్ల 4వ సంవత్సరము మొదలు పెళ్ళి అయ్యేలోపు మరణించిన తల్లిదండ్రులకు 3 రోజులు, జ్ఞాతులకు ఒక రాత్రింబగలు ఆశౌచము.

పక్షిణ్యాశౌచము : పక్షిణి అనగా సపిండులు, సమానోదకులు, సగోత్రులు కాని ఇతర బంధువులు పట్టే ఆశౌచమును పక్షిణీ అని అంటారు. ఇదిరెండు రకములు 1.ద్విగుణపక్షిణి (3 రోజులు దీనినే త్రిరాత్రాశౌచము అందురు) 2. పక్షిణి (90 గడియలు)

పక్షిణీ : మృత దినములగాయతు 3 రోజులలో ఎపుడు విన్నను పక్షిణీ దారులకు 4వ రోజు ఉదయంతో శుద్ధి అగును. మూడు దినములు దాటి 10 రోజులలోపు వింటే విన్నరోజు లగాయతు 90 ఘడియలు పక్షిణి పట్టవలెను. అనగా పగలు వినినచో పగలు 30 ఘడియలు, రాత్రి 30 ఘడియలు మరుసటి రోజు పగలు 30 ఘడియలు గడచిన తరువాత రాత్రి స్నానముచేసిన శుద్ధి. కాని శుద్ధి రోజున పగలు ఉపవాసము చేయవలయును. అట్లు ఉపవాసము చేయనిచో మూడవ రోజు ఉదయం మాత్రమే శుద్ధి. మరణవార్త రాత్రి విన్నచో ఆ రాత్రి 30 ఘడియలు, మరుసటిరోజు పగలు 30 ఘడియలు, రాత్రి 30 ఘడియలు మొత్తం 90 ఘడియలు. ఆ మరుసటిరోజు తెల్లవారాక శుద్ధి. దీనిలో ఉపవాస ప్రసక్తిలేదు. మృత దినమునుండి 10వ రోజున కబురు తెలిసిన యెడల 90 ఘడియల ప్రసక్తిలేకుండా 11వ రోజు ఉదయమునే శుద్ధి అగును.

త్రిరాత్రాశౌచము :

ద్విగుణీ పక్షిణీ పట్టవలసినవారు : ఉపనయనమైన పురుషుని విషయంలో 1) మాతామహుడు 2) మాతామహి 3) దౌహిత్రుడు 4) దౌహిత్రి 5) వివాహిత కుమార్తె 6) వివాహిత సోదరి 7) అత్తగారు 8) మామగారు (అవివాహిత కుమార్తె, అవివాహిత సోదరి పూర్ణాశౌచం కిందికి వస్తారని గమనించండి) 9) మేనమామ 10) మేనమామ భార్య 11) మేనత్త 12) పినతల్లి, పెదతల్లి 13) మేనల్లుడు 14) అల్లుడు 15) ఆచార్యుడు 16) ఆచార్యుని భార్య 17) శిష్యుడు ఈ బంధుత్వాలలో పరస్పరం ద్విగుణ పక్షిణి ఉంటుంది. ఉపనయనం కాని బాలుడు గాని, కన్యగాని మరణిస్తే ఈ ద్విగుణపక్షిణీదార్లకు స్నానంతో సరి **(షడశీతి, మార్కండేయః)** అన్యగోత్రంలోకి దత్తత వెళ్ళిన వ్యక్తి తన జనక తల్లిదండ్రులకు ద్విగుణపక్షిణి పట్టాలి. ఉపవీతుడైతే అతనికి వాళ్లు పట్టాలి. సపిండులు కాని ఎవరికైనా దహనసంస్కారం చేస్తే, చేసినవానికి 3 రోజులు ఆశౌచం **(మనుః)** ఈ 3 రోజుల ఆశౌచం అనాధ ప్రేత సంస్కారం విషయంలో వర్తించదుఅట్టిదాహకునికి స్నానంతోశుద్ధి. ఈదాహకుడు సంచయనం చేసిన అనంతరం అసలు కర్త వస్తే, ఇతనికి పూర్ణాశౌచంఉంటుంది.

పక్షిణీ వట్టవలసిన వారు : పురుషునికి పక్షిణీదార్లు 1) మేనమామ, అతని భార్య వారిసంతానము 2) పినతల్లి పెదతల్లులు, వారిసంతానము 3) మేనత్త ఆమె సంతానము 4) భార్యయొక్క సోదరులు 5)వివాహిత సవతి సోదరి 6)అన్నదమ్ముల వివాహిత కుమార్తెలు7) వివాహిత పౌత్రి (కొడుకు కూతురు) 8) మేనకోడలు 9) సోదరి భర్త 10) సోదరుని వివాహితకుమార్తె ఈ షక్షిణీలన్నీ పరస్పరం పాటించాలి. (చనిపోయినవ్యక్తి అనుపనీతుడో, అవివాహిత బాలికోఅయితే స్నానంతో శుద్ధి షక్షిణీ గాని, ద్విగుణషక్షిణీగాని11వ రోజు ఉదయం దాటిన తరువాత పట్టవలసిన పనిలేదు. **(షడశీతి, మార్కండేయ)**

దత్తపుత్రుని విషయమై : పురుష సంతానము లేనివారు జ్ఞాతులలో ఎవరినైనా కాని, ఇతరగోత్రీకులలో ఎవరినైనా కాని దత్తత తీసుకొను ఆచారముకలదు. ఇతర గోత్రీకుని దత్తత తీసుకున్నచో ఆదత్తునకు జన్మనిచ్చిన తలిదండ్రులు (జనక తలిదండ్రులు) మరణించిన దత్తుడు పక్షిణీ పట్టవలెను. దత్తుడు వాని పెంపుడు తండ్రి అక్క చెల్లళ్ళకు, వారి సంతానమునకు ఒకరికి నొకరు పక్షిణీ పట్టవలెను. అదేవిధంగా దత్తునికి పెంపుడు తల్లియొక్క తలిదండ్రులు వారి స్త్రీ పురుష సంతానము (మేనమామ,పినతల్లి,పెదతల్లులు) వారి సంతానము ఒకరినొకరు పక్షిణీ పట్టవలెను.

గమనిక : పుత్రులు లేక దత్తత చేసుకుంటే ఆ దత్తుడు వానిపుత్రులుంటే పట్టవలసిన ఆశౌచాలన్నీ పట్టాలి.

వివాహమైన స్త్రీ చనిపోయిన – ఆమె తల్లిదండ్రులు – వారి సంతానము, అన్నదమ్ముల అక్క చెల్లెళ్ళ సంతానం, తాత, మామ్మ, పినతల్లులు, పెదతల్లులు – వారి సంతానము, మేనత్త – ఆమె సంతానము, పినతండ్రి, పెదతండ్రి, వారిసంతానము, భర్త మేనల్లుడు (ఉపనీతుడైతే)భర్త యొక్క వివాహిత మేనకోడలు.

వివాహమైన స్త్రీలు పక్షిణీ వట్టనక్కరలేని వారు 1)పినతండ్రి, పెదతండ్రుల భార్యలు 2) పినతల్లి, పెదతల్లుల భర్తలు 3) మేనత్త భర్త 4)సవతితల్లి పిల్లలు 5)సవతి తల్లి కుమారుని సంతానము 6)సవతితల్లిసోదరులు 7)పెనిమిటి సోదరుని వివాహిత కుమార్తె 8)తన సోదరుని భార్య 9)తనసోదరి భర్త వీరందరి విషయంలో స్నానంతో శుద్ధి.

ఒక రోజు ఆశౌచం వట్టేనందర్భాలు : – 1) దత్తత వెళ్లినవ్యక్తి తన (సహజ) అన్నదమ్ముల తాలూకు (భార్యవైపుకాని) పక్షిణీదార్లు చనిపోతే 1రోజు ఆశౌచం పట్టాలి.
2) వివాహిత స్త్రీ తన సవతితల్లివిషయంలో **(వరస్పరం)**
3) ద్విగుణపక్షిణీదార్లు, పక్షిణీదార్లు దేశాంతర మరణం చెందుతే 1 రోజు ఆశౌచం **(విష్ణుః)**
4) అత్తమామలలో ఒకరు చనిపోయే సమయానికి వారి కుమార్తె అయిన తన భార్యగాని, ఆమె సంతానంగాని జీవించి లేకపోతేఆ అల్లుడికి 1రోజు ఆశౌచం **(విష్ణుః)**
5) సవతితల్లి యొక్క అక్క చెల్లెళ్లు, ఆమె అన్నదమ్ములు వారి సంతానము సన్నిధాన మరణం అయితే 1రోజు (వేరే ఊళ్లో అయితే స్నానం) **(అత్రి)**

6) తన యింట్లో మగవాడెవరైనా చనిపోతే 1 రోజు ఉపసంపన్నాశౌచం చనిపోయిన వ్యక్తి శ్రోత్రియుడైతే 3 రోజులు **(మనుః)**

7) శవవాహకులకు 1 పూట (పగలైతే నక్షత్ర దర్శనం వరకు, రాత్రి అయితే తెల్లవారేవరకు) ఆశౌచం, తరువాత స్నానం చేసి యజ్ఞోపవీతం మార్చుకునే వరకు భోజనం చేయకూడదు. బంధుత్వరీత్యా ఆశౌచం పట్టేవారు శవవాహకులైతే వాహకాశౌచం పూర్తి అయ్యేదాకా భోజనం చెయ్యటం యుక్తం కాదని తోస్తుంది. అయితే శిశువు శవాన్ని తీసుకెళ్లినవారు వెంటనే స్నానం చేస్తే శుద్ధులు అవుతారు. యజ్ఞోపవీతం మార్చుకోవాలి.

ఆశౌచములు కలియుట : అనేక ఆశౌచములు కలియుటలో ఏక జాతీయములగు ఆశౌచములు కలసినచో ముందుగా వినిన ఆశౌచములో దరిమిలావిన్న ఆశౌచము కలిసిపోవును. మొదట విన్నదానితో శుద్ధి. త్రిరాత్ర మృతాశౌచములో దశరాత్ర మృతాశౌచము కలిసినను దశరాత్ర మృతశౌచముతోనే శుద్ధి.వివరములు :

1. పది రోజుల పురుడు పట్టుచుండగా పది రోజుల పురుడు గాని మూడు రోజుల పురుడుగాని విన్న మొదటి దానితో శుద్ధి.
2. మూడు రోజుల పురుడు పట్టుచుండగా పది రోజుల పురుడు విన్న రెండవ దానితో శుద్ధి.
3. పది రోజుల పురుడు పట్టుచుండగా పది రోజులు మృతాశౌచము విన్న రెండవ దానితో శుద్ధి.
4. పది రోజుల మృతాశౌచము పట్టుచుండగా పది రోజుల పురుడు విన్న మొదటి దానితో శుద్ధి.
5. మూడు రోజుల మృతాశౌచము పట్టుచుండగా పది రోజుల పురుడు విన్న రెండవ దానితో శుద్ధి.
6. పది రోజుల పురుడు పట్టుచుండగా మూడు రోజుల మృతాశౌచము విన్న మొదటి దానితో శుద్ధి.
7. పది రోజుల పురుడు పట్టుచుండగా మూడు రోజుల మృతాశౌచము మధ్యన వచ్చి మధ్యనపోతే మృతాశౌచము శుద్ధి రోజున స్నానము చేసి మిగిలిన పురుడు పట్టవలెను.
8. పది రోజుల పురుడు పట్టుచుండగా తొమ్మిదవరోజున మూడురోజుల మృతాశౌచము విన్న పురిటి శుద్ధి రోజున స్నానముచేసి పిమ్మట మూడురోజుల ఆశౌచము పట్టవలెను.
9. పది రోజుల పురుడు పట్టుచుండగా మధ్య పది రోజుల మృతాశౌచము తెలిసి పురిటిశుద్ధి కన్నా ముందు మృతాశౌచము శుద్ధి అయినచో, ఆ స్నానముచేసి అనంతరము మిగిలిన పురుడు పూర్తిగా పట్టవలెను.
10. పది రోజుల మృతా శౌచములో పది రోజుల మృతాశౌచము విన్న మొదటి దానితో శుద్ధి. పదవ రోజు రాత్రి వింటే రెండవ దానితో శుద్ధి.

11. పది రోజుల మృతాశౌచములో 3 రోజుల ఆశౌచము పదవ రోజున విన్నను మొదటి దానితో శుద్ధి.
12. పది రోజుల పురిటిలో పదవరోజు రాత్రి మరొక పదిరోజుల పురుడు విన్న మొదటిదాని శుద్ధి తరువాత రెండు రోజులు పట్టవలెను.రాత్రి మూడు ఝాములు దాటి వింటే మూడు రోజులు పట్టవలెను.
13. పది రోజుల పురుడు పట్టుచుండగా పది రోజుల మృతాశౌచము విన్న మృతాశౌచము పూర్తిగా పట్టవలెను.
14. జ్ఞాతుల ఆశౌచములో పుత్రజన్మ కలిగిన తలిదండ్రులకు పది రోజులు పురుడు.

ఆశౌచముల విషయమై ధర్మసందేహములు:

1. కర్మచేయువాడు పది రోజుల తరువాత మరణవార్త విని కర్మ ప్రారంభించిననూ, జ్ఞాతులు మరణించిన పది రోజులలోపుగా మృతి వార్తవినినచో మృతాశౌచము పట్టవలెను. అట్లుకాక జ్ఞాతులుగూడా పది రోజుల తరువాత కర్మచేయుచున్నపుడు కొత్తగా విన్నచో మూడు రోజులు మాత్రమే ఆశౌచము పట్టవలెను.
2. తలిదండ్రులు దూరమందుండి మృతిచెందిన కుమారుడు ఎప్పుడు విన్ననూ విన్నది లగాయతు పది రోజులు ఆశౌచము పట్టి కర్మచేయవలెను.
3. తండ్రి విదేశములలో యుండి 15 సంవత్సరముల వరకు ఏ వర్తమానము లేని యడల మృతునిగా ఎంచి 15వ సంవత్సరపు ఆరంభములో పుత్రుడు పది రోజులు కర్మచేయవలెను. తన పితామహునికి యే తిధి ఆబ్దికమో ఆ తిధినే గ్రహించి కర్మ చేయవలెను.అపుడు జ్ఞాతులు పది రోజులు ఆశౌచము పట్టవలెను.
4. తండ్రిపోయి కర్మలో యుండగా తల్లిపోతే తండ్రి ఆశౌచముతో నివృత్తి, కాని తల్లిపోయి కర్మచేయుచుండగా తండ్రి పోయిన తండ్రి ఆశౌచముతో నివృత్తి.
5. ఆధానము, యజ్ఞము, చైనము మొదలైన క్రతువులు చేసినవారు మృతి చెందిన దహనము చేసిన రోజున నుంచి పది రోజులు జ్ఞాతులు ఆశౌచము పట్టవలెను.
6. సన్యాసులు నాలుగు విధములు. 1. కుటీచకులు, 2. బహూదకులు, 3. హంస, 4. పరమహంస. మొదటి మూడు కలియుగమున నిషేధించబడినవి. పరమహంస సన్యాసి సిద్ధి పొందిన యడల పుత్రులు మొదలగు వారు ఎట్టి ఆశౌచము పట్టనక్కరలేదు. ఆశౌచ బుద్ధితో స్నానము చేయకూడదు. శవమును మోసినవారైననూ స్నానం అందుకు ఉద్దేశించి చేయకూడదు.
7. తల్లియొక్క లేదా తండ్రి యొక్క మృతాశౌచము మధ్య భార్య ప్రసవించిన తనకు జాతాశౌచము కూడా ఆ మృతాశౌచముతోనే శుద్ధి. ప్రసవమైన భార్య మాత్రము పురుడు పూర్తిగా పట్టవలెను.

8. రజస్వల అయిన స్త్రీ లేదా ఆశౌచముతో ఉన్న స్త్రీ శుద్ధి రోజున జ్వరముతో బాధపడుచూ స్నానము చేయుటకు వీలులేకపోయిన యెడల ప్రత్యామ్నాయము ఈ విధముగా యున్నది. ఆ స్త్రీని మరియొక ఆశౌచము లేని స్త్రీ ముట్టుకొని స్నానముచేసి తిరిగి ఆశౌచము గల స్త్రీని ముట్టుకొని మరల స్నానముచేసి అదే విధముగా పది లేక పన్నెండు సార్లు చేయవలెను. ఆఖరుసారి స్నానముచేసిన తరువాత రోగగ్రస్త స్త్రీని ముట్టుకొని బట్టలు మార్చి, ఆబట్టలను తడిపి తను స్నానము చేసి ఆ వస్త్రమును విడిచి మరొక వస్త్రమును ఆమెకు కట్టవలెను. ఆవిధముగా చేసిన రోగగ్రస్త స్త్రీకి శుద్ధి అగును.
9. పురుషుడు రోగపీడితుడై ఆశౌచములో యుండగా మరియొకడు రోగిని ముట్టుకుని పైప్రకారము స్నానములు చేసిన శుద్ధుడగును.
10. శవమును మోసినవాడు పగలు అయిన యెడల సూర్యాస్తమయము వరకును, రాత్రి అయిన మరల సూర్యోదయము వరకు అశుచి కలవాడు. శుచి పొందే వరకు యింటికి రాకూడదు. శవము కపాలమోక్షమయిన తరువాత స్నానముచేసి కర్త యింటికి వచ్చి దీపమునకు నమస్కరించి ఇంటికి వెళ్ళి జంధ్యము మార్చుకొనుట అనాదిగా వస్తున్న ఆచారము.
11. యజ్ఞము చేయుచున్నప్పుడు యజమానికి, ఋత్విక్కునకు ఆశౌచము వచ్చినను అంటదు.
12. ఆబ్ధికమందు అన్నము యితర పదార్థములపై గాయత్రిచే ప్రోక్షించిన తరువాత ఆశౌచము తెలిసిన ఆశౌచము అంటదు. అది వరకు వడ్డించిన సగోత్రీకులను తప్పించి యితరులచే వడ్డింపచేయవలెను.

ఇతర సూతక విషయములు : తల్లితండ్రులు మరణించినప్పుడు కుమారులకు, కోడండ్రకు సంవత్సరీకములు అయ్యే వరకు ఏటి సూతకము అందురు. అంత వరకు ఏవిధమైన శుభకార్యములు చేయరాదు. కాని, నిత్యపూజలు మొదలైనవి చేయవచ్చును. తీర్థయాత్రలకు దేవాలయాలకు ప్రవేశము పనికిరాదు. పురుష వివాహం పనికిరాదు. కాని స్త్రీకి వివాహం చేయవచ్చును. సవతి తల్లి మరణించిన 6 మాసములు సూతకం. భార్యకు కర్మచేసిన వానికి 3 నెలలు సూతకం. సోదరులు మరణించిన కర్మ చేసినవారికి 45 రోజులు సూతకం. తండ్రి యొక్క తల్లిదండ్రులకు మనుమడు కర్మచేసిన ఆ మనుమడికి ఒక సంవత్సరము సూతకము. అదే విధముగా తల్లి యొక్క తల్లిదండ్రులకు మనుమడు (దౌహిత్రుడు) కర్మచేసిన ఒక సంవత్సరము సూతకము. ఇతరులకి (రక్త సంబంధం లేనివారికి) కర్మచేసిన వానికి సూతకము లేదు. భర్త చనిపోయినపుడు ఆ స్త్రీకి పుట్టింటివారు 3 నెలల లోపుగా బట్టలు పెట్టవలెను. అంత వరకు ఎక్కడికి వెళ్ళరాదు.

తల్లిదండ్రులు చనిపోయిన అల్లుని, అత్తవారు తీసుకువెళ్లి 3 నెలలలోపు బట్టలు పెట్టవలెను. అంతవరకు ఆ అల్లుడు ఇతర బంధువుల యింటికి వెళ్ళరాదు.

తల్లిదండ్రులు చనిపోతే కర్మచేసిన వ్యక్తి ముందుగా అత్తింటి వారు పెట్టిన బట్టలు కట్టుకొని తరువాత తోబుట్టువులకు 3 నెలలోపుగా బట్టలు పెట్టవలెను.

ఆబ్దిక విషయమై ధర్మ సందేహములు

1. ఆశౌచాంతరిత ప్రత్యాబ్దికమునకు కాలము : ప్రత్యాబ్దికాదులకు జాతాశౌచముగాని, మృతాశౌచముగాని అడ్డువచ్చినచో స్నానదినమున జరిపించవలెను. ఆ స్నానదినమున శూన్యతిథి యగునెడల నాడు మానివేసి మరునాడు ప్రత్యాబ్దికాదుల జరిపించవలెను. అట్లే సంవత్సర విమోకమునకు, ప్రథమాబ్దికమునకును గూడ జాతాశౌచమృతాశౌచములు అడ్డువచ్చు నెడల స్నానదినమున ముందుగా సంవత్సర విమోకమును, తరువాత ప్రథమాబ్దికమును జరిపించవలెను. స్నానదినమున శూన్యతిథియైన యెడల నాడు సంవత్సర విమోకము జరిగించి, పరదినమున ప్రథమాబ్దికము జరిపించవలెను. సంవత్సర విమోకమునకు శూన్యతిథి దోషములేదు. ఆశౌచాంతరితము కానపుడు మృత తిథినాడు తిథిద్వయం సంభవించునెడల ముందురోజు సంవత్సరవిమోకం జరిగించి, మృత తిథినాడు ప్రథమ సాంవత్సరీకము జరిపించవలెను. సంవత్సర విమోకమునకు తిథి ప్రధానం గాదు.

2.పితామహ శ్రాద్ధం : పౌత్రుడు పితామహి, పితామహుల (తండ్రితల్లి, తండ్రి తండ్రి) కు కర్మచేయవలసి వచ్చినపుడు దహనాది సంపిడీకరణాంతము (మరణించిన 12 వ రోజున చేసెడి క్రియ), ద్వాదశ మాసికములను, సంవత్సర విమోకమును, ప్రథమాబ్దికమును మాత్రం చేయవలెను. ద్వితీయాబ్దికము మొదలు ఆబ్దికములు పెట్టనక్కరలేదు.

3. కర్తృనష్ట శ్రాద్ధం : అపుత్రకులగు పినతండ్రి, పెదతండ్రులకును, అన్నదమ్ములకును, వీరి భార్యలకును తానాబ్దికాదులు జరిపించవలెను. తన తరువాత తన కుమారులు అన్నదమ్ములకు, వారి భార్యలకు మాత్రమే ఆబ్దీకము పెట్టవలెను. పినతండ్రి, పెదతండ్రులకు అక్కరలేదు.

4. అధికమాస మృతునకాద్య శ్రాద్ధ నిర్ణయము : అధికమాస మృతునకు అధిక మాసమందే దహనాది దశాహాంతముపరకు జరిపించి ఏకాదశాహస్సునందు ఆద్యశ్రాద్ధమును షోడశ (16వ) శ్రాద్ధమును ప్రకృతిగా జరిపించి ద్వాదశాహస్సునందు సాపిండ్యము జరిపించవలెను. నిజమాస మృతతిథియందు అన్వాద్య మాసికమును పార్వణవిధిగా జరిపించి ఆ నిజమాసమునందే "మాస్యూనేచోనమాసి కమితి" శాస్త్ర విహిత కాలములయందు ఊనమాసికమును జరిగించవలెను. ద్వితీయ మాసికమును నిజమాసము నకు రెండవ మాసమందు జరిపించవలెను. ఏకాదశాహస్సునందు, షోడశ సంకల్పమునందు, "ద్వితీయాను మాసిక ఆధ్యాన్వాధ్వాభ్యాం సహయుగపదద్య కరిష్యే" యని సంకల్పమును చెప్పవలెను. శేషము ప్రకృతిగ చేయవలెను.

5. అధికమానమున త్రైపక్షికాది నిర్ణయము : మృత మాసమునకు ద్వితీయ మాసము అధికమాసమయితే అధిక మాసములో త్రైపక్షికమును జరిపించవలెను. ఆరవ మాస మధికమాసమయితే అధికమాసమునందే ఊనషాణ్మాసికమును జరిగించవలెను.

6. ఉపనయన, వివాహానంతరము నెలలోపుగా ఆబ్దీకము పెట్టవలసి వచ్చిన : కన్యాదాత కాని, వరుని తండ్రికాని తన సంతానమునకు వివాహము చేసిన ఒక నెలలోపుగా ఆబ్దీకము పెట్టవలసి వచ్చిన సాధ్యమైనంతవరకు ఆ ముహూర్తమును మార్చుకొన వలసియుండును. అట్లు కుదరనిచో వివాహము చేసిన 16 రోజుల తరువాత – నెలలోపుగా ఆబ్దికము తిలలు ఉపయోగించకుండగ సంకల్ప విధానమున పెట్టవచ్చుననిపెద్దలు చెప్పుచున్నారు. 16 రోజులలోపుగా ఆబ్దీకము పెట్టవలసి వచ్చినచో ప్రత్యామ్నాయముగా బ్రాహ్మణులకు ఆమద్రవ్యములు (బియ్యము, కూరగాయలువగైరా – దక్షిణతో సహా) దానము ఇచ్చుట కూడ ఆపద్ధర్మమై యున్నది. ఒక నెల తరువాత సాధారణవిధిన ఆబ్దీకము జరిపించవచ్చును. ఇవే నియమములు ఉపనయన కర్తకు కూడ వర్తించును.

7. ఆమశ్రాద్ధ విషయము : ఆమము అనగా వండనిది. ఆమద్రవ్యములు అనగా బియ్యము, పిండి, కూరగాయలు, వగైరాలు – వీనితో చేయు శ్రాద్ధము ఆమ శ్రాద్ధము. ఇందు బ్రాహ్మణులకు భోజనములకు బదులుగా ఆమద్రవ్యములు, దక్షిణ ఇచ్చెదరు. పిండ ప్రధానము అన్నముతో కాకుండగా బియ్యపు పిండితో చేసిన పిండములతో చేసెదరు. ఇందు అగ్నౌకరణము ఉండదు. తీర్థయాత్రలలోను, ఇతర దేశములకు వెళ్ళినపుడు, ఆపద్ధర్మము గాను ఆమ శ్రాద్ధమే కర్తవ్యము.

ఇతర విషయములు : కర్మచేయునపుడు పదునొకండవ దినమున కర్తభార్యగాని, చనిపోయినవాని భార్యగాని బహిష్టు అయినయెడల ఆద్యశ్రాద్ధము, వృషోత్సర్జనము, రుద్రగణాఖ్యశ్రాద్ధము, ఆద్యమాసికము వీనిని మాత్రము జరిపించవలెను. ఊనాదిపంచదశైకోద్దిష్ట శ్రాద్ధములు శుద్ధి దినమున (స్నానదినమున) జరిపించవలెను. సపిండీకరణము స్నానదినమునగాని, మరునాడుగాని చేయవలెను. పండ్రెండవ దినమున స్నానమయిన యెడల నాటి మధ్యాహ్నమున రెండవమారు స్నానము చేయించి ఆద్యమాసికాదులను షోడశ శ్రాద్ధములను సపిండీకరణమును చేయవలెను. పదమూడవ రోజు స్నానమయితే పండ్రెండవ దినమందే ఆద్యమాసికాదులు జరిపించవలెను.

ఆశౌచానంతరము క్షురకర్మ (క్షౌరము) : జాతాశౌచ, మృతాశౌచములో క్షవరము చేసుకొనరాదు. 10 రోజుల మృతాశౌచములో 11వ రోజున శుద్ధి అయినను 13వ రోజునకాని క్షౌరము చేసుకోరాదు. పక్షిణీ శుద్ధి తర్వాత రోజు చేసుకోవచ్చును. జాతాశౌచములో 11వ రోజు శుద్ధి అయినను మరునాడు కాని క్షవరము చేసుకోరాదు. స్నానమయితే కాని శుద్ధి కాదు. అందుచే ఆ రోజు పనికిరాదు. స్నానాంతరము క్షౌరము పనికిరాదు.

స్మృతిముక్తాఫలే : – జ్ఞాతయస్సప్తమా దర్వాక్కనిష్పాదశమే– హని । వాపయే యుశ్చతేసర్వే కర్తాతు సహ సర్వదా ॥

ఇతి సప్తమాదర్వాక్ ఇత్యుక్తత్వాత్తదూర్ధ్వ భావినాం సమానోదకానాం వపనా భావో–ర్ధ సిద్ధ । సమానోదకానాం సంస్కృత్వేతు వపన మస్తి ఏవ ।

దేవల :- దశమే హని సంప్రాప్తే స్నానం గ్రామాద్బ హిర్భవేత్ । తత్ర త్యాజ్యాని వాసాంసి కేశ శ్మశ్రు నఖానిచ ॥

చంద్రికాయాం :- జననే మరణేచైవ వపనం దశమే -హని । జననే దశమదినే వపనం పితురేవ న అన్యే షాం ॥

న్యత్యంతరే :- కేశానా శ్రిత్య తిష్ఠంతి మృతౌ సూతౌచ కిల్బిష్టా । తస్మాత్సర్వ ప్రయత్నేన దశాహే వపనం స్మృతం ॥
సూతకే మృతకే చైవ వపనం దశమే-హని । యోనకారయేత్ మోహాదనర్హ సర్వ కర్మసు ॥

